ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కడప
fb.com/vaartha
Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
2-3-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 29 పేజీలు: 10+4 వెల: 8.00



భారత్ ధనిక దేశంగా మారాలంటే.. 5లో
ఉత్తరాఖండ్ మంచు చరియల్లో మరో నలుగురు మృతి


# పేదరికంలేని సమాజమే లక్ష్యం

## బడ్జెట్‌లో బడుగు, బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యం

### ఉగాది నుంచి పి-4, మే నుంచి తల్లికి వందనం

### జూన్ నాటికి డిఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులు భర్తీ

### చిత్తూరు జిల్లాలో సిఎం చంద్రబాబు



శనివారం చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరు ప్రజావేదిక కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబునాయుడు

**చిత్తూరు, మార్చి 1 ప్రభాతవార్త:** పేదరికం లేని సమాజం ఆవిష్కరించడానికి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరు మండలం గంగాధరనెల్లూరు దళితవాడలో శనివారం ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ భరోసాసామాజిక పెన్షన్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చామని, రాష్ట్ర ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా ఏ ఒక్కరి ముఖంలో చిరునవ్వు లేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలందరు సంతోషంగా వున్నారన్నారు. గత పాలకులు రాష్ట్రంను అడవి పందుల్లా దోచుకుతిన్నారని, రాష్ట్రంను 10 లక్షల కోట్ల రూపాయల మేరకు అప్పుల భారంను ప్రజలపై మోపి వెళ్ళడంతో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయడానికి చిత్తశుద్ధితో ప్రతి నిముషం పని చేయడంతో పాటు నాయకులు, అధికార యంత్రాంగంను అభివృద్ధిలో భాగస్వాములు చేస్తున్నామన్నారు. కేవలం ఈ 9 నెలల కాలంలోనే రాష్ట్రానికి 6.50 లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకురావడం జరిగిందని, ఫలితంగా నిరుద్యోగ యువతకు 5 లక్షల ఉద్యోగాలు రానున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశంలో ఒక్క ఆంధ్ర ప్రదేశ్‌లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 64 లక్షల మంది పెన్షన్ లబ్దిదారులకు ఏడాదికి 33 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. గతంలో అధికారంలో వున్న వైకాపా ప్రభుత్వం ముక్కుతూ మూలుగుతూ పెన్షన్ల పంపిణీ చేసిందన్నారు. రాష్ట్రంలో 200 రూపాయలు వున్న పెన్షన్‌ను రూ.2వేలు చేసింది తానేనన్నారు.అలాగే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన >>2

# మార్చిలోనే ఎండ మంటలు



## పెరుగుతున్న ఉష్ణోగ్రతలు చూసి జనం బెంబేలు

### నంద్యాల జిల్లా ఆత్మకూరులో 38.6°

### ఏప్రిల్‌లో వేడి మరింత పెరిగే అవకాశం


**విజయవాడ,మార్చి 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎండలు ముదురుతున్నాయి. ఫిబ్రవరి నెలలోనే వేసవి కాలం ఎంట్రీ ఇచ్చిందా అన్నంతగా గత వారం 24న (ఫిబ్రవరి) నంద్యాల జిల్లా బండి ఆత్మకూరులో 38.6° అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ వేసవిలో సూర్యుడు మార్చి నెల నుంచే సుర్రుమనిపించనున్నాడు. ఏప్రిల్, మే లో సూర్యుడు మరింత మండనున్నాడు. భానుడు భగభగా మండిపోతున్నాడు. మధ్యాహ్నం సమయంలో బయటికెళ్తే చెమటలు కక్కిస్తున్నాడు. బయట అడుగు పెట్టేందుకు జనం భయపడుతున్నారు. ఎండల నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కొన్ని జాగ్రత్తలు చెబుతుంది.

**మార్చి, ఏప్రిల్, మేలో తీవ్రతరం:** ఈ ఏడాది ఏప్రిల్, మే నెలలతోపాటు మార్చి నుంచే ఎండల తీవ్రత క్రమేపీ పెరగనుందని, >>2

# 'ఆశా'లకు సర్కార్ ఆసరా

**విజయవాడ,మార్చి 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వ ఆసరాగా నిలుస్తుందని,వారికి గ్రాట్యూటీ చెల్లింపుకు నిర్ణయం తీసుకున్నామని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు. ఆరోగ్య శాఖపై జరిగిన సమీక్షలో సీఎం చంద్ర బాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ముందు ఆశాలకు ఇచ్చిన హామీ మేరకు ఈ నిర్ణయానికి ఆమోద ముద్ర వేసినట్లు తెలిపారుజ గ్రాట్యుటీ చెల్లింపు ఏ విధంగా ఉండాలనే దానిపై వివిధ రాష్ట్రాల్లోని ఆశా వర్కర్లకు అందజేస్తున్న వేతనాలు, పదవీ విరమణ అనంతర ప్రయోజనాలు, తదితరాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. గ్రాట్యూటీ అమలుఆశా వర్కర్లకు గ్రాట్యుటీని అమలు చేయాలని ముఖ్య మంత్రి ఆదేశించారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆశా కార్యకర్తలకు గ్రాట్యూటీ అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోంది. 30 ఏళ్ల పాటు సేవల్లో ఉన్న ప్రతి ఆశా కార్యకర్తకు గ్రాట్యూటీ కింద రూ.1.50 లక్షల వరకు లబ్ధి చేకూరుతుంది. గ్రాట్యూటీ అమలు చేయాలని వారు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు వారి డిమాండ్‌ను పరిగణలోకి తీసుకుని అమలుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ విధంగా గ్రాట్యూటీ చెల్లింపు మరే రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కూడా అమల్లో లేదు.180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరుఆశా వర్కర్లకు గతంలో ప్రసూతి సెలవుల సమయంలో వేతన చెల్లింపు ఉండేది కాదు. ఇప్పుడు సుమారు 180 రోజుల ప్రసూతి సెలవులను పని దినాలుగా పరిగణలోకి తీసుకుని వేతనం చెల్లింపునకు సీఎం అంగీకరించారు. ఈ నిర్ణయం ద్వారా 6 నెలల పాటు ప్రసూతి సెలవుల్లో ఉన్నప్పటికీ ఈ జీతం అందుతుంది. ప్రసూతి సెలవులు పొందిన వారు రూ.60 వేల మేర ప్రయోజనం పొందుతారు. అత్యధిక జీతం ఇస్తున్న ఏకైక రాష్ట్రం2019 కి ముందు కూడా ఆశా వర్కర్‌లను చంద్రబాబు ఆదుకున్నారు. 2018లో పనిరిత్యా వారికి అవసరమైన స్మార్ట్ ఫోన్‌లను అందించడం, ఏఎన్‌మ్‌ల నియామకంలో అర్హత ఉన్నవారికి ప్రాధాన్యత, రేషన్ కార్డులు, ఎన్టీఆర్ వైద్య సేవ, ఉద్యోగ విరమణ వయసును 60 ఏళ్లకు పెంచడం వంటి ప్రయోజనాలను కల్పించారు. ఉద్యోగ విరమణ అనంతరం వృద్ధాప్య పెన్షన్‌కు కూడా అర్హత కల్పించారు. ఈ తరహా సేవలు అందిస్తూ ఐదు రకాల కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారికి ఉత్తరప్రదేశ్‌లో రూ.750, హిమాచల్‌ప్రదేశ్‌లో రూ.2,000, రాజస్థాన్‌లోరూ.2,700, పశ్చిమ బెంగాల్, ఢిల్లీలో రూ.3,000, హర్యానా, కర్ణాటకలో రూ.4,000 కేరళలో రూ.5,000, సిక్కింలోరూ.6,000, తెలంగాణలో రూ.7,500 చొప్పున నెలవారీ వేతనం అందిస్తు న్నాయి. ఆశాలకు ఏపీ ప్రభుత్వం నెలకు రూ.10,000 చొప్పున జీతం చెల్లిస్తోంది. ఇది దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే అత్యధికం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్య మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ మరియు సీనియర్ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. గ్రాట్యు టీ చెల్లింపునకు ఆదేశాలు ఇవ్వడానికి ముందు, వివిధ రాష్ట్రాలలో ఆశా కార్యకర్తలకు అందిస్తున్న ప్రయోజనాలను, వేతనాలు, పదవీ విరమణ అనంతర ప్రయోజనాలు మొదలైన వాటిని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. గ్రాట్యుటీ చెల్లింపు ఆశా కార్యకర్తల డిమాండ్లలో లేదు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ ప్రయోజనం కల్పించింది.ఆశా వర్కర్ల దీర్ఘకాలిక డిమాండ్లను తీర్చినందుకు ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సిఎం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమనీ, వైద్య ఆరోగ్య రంగంపై ఆయనకున్న చిత్తశుద్ధికిది >>2


> గ్రాట్యుటీ చెల్లింపునకు నిర్ణయం
> ఒక్కొక్కరికి రూ.1.5 లక్షల లబ్ధి
> 180 రోజుల ప్రసూతి సెలవు
> ఉద్యోగ విరమణ 62యేళ్లకు పెంపు
> ఆరోగ్యశాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు



# ప్రపంచ శక్తిగా మారిన భారత్

### ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మార్చి 1:** ప్రపంచ కర్మాగారంగా భారత్ రూపొందుతోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ప్రపంచ దేశాలు కొన్ని దశాబ్దాలుగా భారత్‌ను ఓ ఉపశాఖగా చూశాయని, కానీ ప్రస్తుతం ఆ విధానం పూర్తిగా మారిపోయిందని పేర్కొన్నారు. దేశ రాజధానిలో నిర్వహించిన ఎన్ఎక్స్‌టీ కాన్‌క్లేవ్‌లో భాగంగా ప్రధాని మాట్లాడుతూ భారత్ గురించి చాలా సానుకూల వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని వ్యాఖ్యానించారు. ప్రపంచ దేశాల ప్రజలు భారత్‌కు రావాలని కోరుకుంటున్నారన్నారు. ఇన్నేళ్లు శ్రామికశక్తిగా పేరు పొందిన భారతదేశం ప్రస్తుతం ప్రపంచశక్తిగా మార్పు చెందిందని మోడీ అన్నారు. సెమీ కండక్టర్లు, విమాన వాహక నౌకల తయారీ వంటి వాటిలో వేగంగా అభివృద్ధి చెందుతూ ఆటో మొబైల్ ఉత్పత్తిదారుగా మారిందని పేర్కొన్నారు. దేశంలో లభించే సూపర్‌ఫుడ్‌లైన మఖానా, మిల్లెట్‌లు, ఆయుష్ ఉత్పత్తులు, మనం పాటించే యోగా, ధ్యానం వంటి వాటిని విదేశీయులు ఆచరిస్తున్నారన్నారు. బిజెపి నేతృత్వంలోని ఎన్డీఎ ప్రభుత్వానికి ప్రజలు మూడోసారి >>2






# బడ్జెట్‌లో నిధుల కోతలే ఎక్కువ

### సిపిఎం నేత బి.వి.రాఘవులు

**విజయవాడ.మార్చి1.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో మాటల కోతలు, నిధుల కోతలు తప్ప ప్రజల ప్రాధాన్యతలేదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. శనివారం విజయవాడలోని బాలోత్సవ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో కలిసి ఆయన మాట్లాడారు. బడ్జెట్ అంచనాల్లో ప్రజలను పట్టించుకోలేదని, నిజాయితీ లేదని తెలిపారు. ఆదాయం పెరుగుతుందని చెప్పిన లెక్కలన్నీ మోసపూరితమని అన్నారు. అంచనాలు ఎక్కువచేసి చూపించి సవరణ అంచనాల్లో తగ్గించేస్తున్నారని, ప్రతిసారీ ఇదే జరుగుతోందని, ఇలాంటి లెక్కలు ప్రజలను మోసం చేయడానికి తప్ప మరొకటికాదని విమ ర్శించారు. రూ.15వేల కోట్ల సొంత >>2

# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల పరీక్షలు జరుగనున్నాయి. తొలిరోజు మొదటి సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ భాషపై పరీక్ష నిర్వహిస్తున్నారు. ఏపీ వ్యాప్తంగా 1500 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 10.58 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఆన్‌లైన్‌లో ఉన్నతాధికారుల కార్యాలయాలకు అనుసంధానం చేశారు. పరీక్షా కేంద్రాలకు నో మొబైల్ జోన్‌గా ప్రకటించారు. అధికారిక సమాచారం కోసం చీఫ్ సూపరింటెండెంట్‌కు మాత్రమే ఇంటర్ బోర్డు ఒక కీపాడ్ ఫోన్ సమకూర్చింది. ఈ పరీక్షలకు నిమిషం నిబంధనను అమలు చేస్తున్నారు. పరీక్షలు హాజరయ్యే వారు ఒక్కనిమిషం ఆలస్యమైనా అనుమతించరు. ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమని అధికారులు తెలిపారు. విద్యార్థులందరూ >>2


శ్రీకాళహస్తిలో శనివారం స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవ ఊరేగింపు దృశ్యం

# కమనీయం.. గౌరీశంకర కల్యాణం

### శ్రీకాళహస్తిలో కన్నుల పండువగా వేడుక

**శ్రీకాళహస్తి, ప్రభాతవార్త:** మహాశివరాత్రి అంటే శ్రీకాళహస్తిలో పండగ వాతావరణమే. ప్రతి ఒక్కరు తమ ఇంటిలో ఉత్సవంలా నిర్వహించటం ఆనవాయితి. ఈ ఏడాది శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఇఓ డి.బాపిరెడ్డికు మొదటి శివరాత్రి. అయినా అనుభవం ఉన్న సిబ్బందితో నిర్వహించారు. గతంలో కన్నా భిన్నంగా నిర్వహించాలని భావించి అందుకు చర్యలు తీసుకున్నారు. శ్రీకాళహస్తిలో వెలసిన గౌరీ శంకరుల కళ్యాణోత్సవం సంప్రదాయబద్ధంగా శనివారం వేకువజామున జరిగింది. వేలాది మంది భక్త జనులు విఐపిలు వీక్షిస్తుండగా దేవదేవుని కళ్యాణం కన్నుల పండువగా సాగింది. వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాధానార్చకుల మంత్రాలతో భోళాశంకరుని మాంగల్యధారణ శాస్త్రోక్తంగా భావి తరాలకు హిందూ సంప్రదాయంలో వివాహానికి గల ప్రాధాన్యతను తెలియజేస్తూ కార్యక్రమాలను నిర్వహించారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్ల కళ్యాణానికి ఎంతోప్రాముఖ్యత ఉంది. ఈ కళ్యాణంతో పాటు అనాదిగా నిరుపేదలు, మొక్కులు కలిగిన వారు ప్రేమజంటలు రెండవ పెళ్ళిచేసుకోవాలనుకునే వారు పాల్గొని >>2




న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శనివారం 49వ సివిల్ అకౌంట్స్ డే వేడుకలలో బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

# అన్నాడిఎంకె పళనిసామి సిఎం

## డిప్యూటీ సిఎంగా టివికె విజయ్

## రూట్‌మ్యాప్ ఇచ్చిన వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్

**చెన్నై, మార్చి 1:** తమిళనాడులో వచ్చే సంవత్సరం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కోలివుడ్‌నటుడు విజయన్‌స్థాపించిన పార్టీ ఎడప్పాడి పళనిస్వామి ఆధ్వర్యంలోని ఎఐఎడిఎంకెతో అవగాహనకు వస్తోంది. ఈమేరకు ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ విజయ్‌కు సమగ్రంగా వివరించినట్లు పార్టీనేతలుచెపుతున్నారు. అవగాహనలపరంగా అయితే పళనిసామి ముఖ్యమంత్రిగాను, డిప్యూటి సిఎంగా విజయ్ అనేప్రతిపాదనలు తీసుకుంటే బావుంటుందని సూచించారు. అయితే విజయ్ ఈ అవగాహనపై ఎటూ తేల్చుకోలేక పోతున్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని డిఎంకె తనకు శత్రువులని ప్రకటించిన విజయ్ తన నాయకత్వం స్వీకరించే పార్టీలతో పొత్తులకు సిద్ధమని కూడా ప్రకటించారు. ఇటీవలే వ్యూహకర్త ప్రశాంత్‌కిషోర్ టివికె చీఫ్ విజయ్‌ని కలిసిన సంగతి తెలిసిందే. అప్పుడే ఈసూచనలు విజయ్‌కు చేసారని అంటున్నారు. రాజకీయ భవిష్యత్తు దృష్ట్యా విజయ్ రాజీపడాల్సిందేనని చెప్పినట్లు సమాచారం. టివికెప్రచార కార్యదర్శి ఆదవ్ అర్జున నేతృత్వంలో 2026 ఎన్నికల వ్యూహాలనురచించేందుకు ప్రశాంత్ కిశోర్‌తో టివికె జతకట్టినట్లు తెలుస్తోంది. విజయ్‌తో కలిసినపుడు శాశ్వత ఓటు బ్యాంకు ఉన్న అన్నాడిఎంకెతో కూటమి ఏర్పాటుచేస్తే డిఎంకెను కట్టడిచేయగలమని పీకే చెప్పినట్లు సమాచారం. అన్నాడిఎంకెకు 25శాతం ఓట్లు ఉన్నాయని, టివికెకు ఎక్కువ అయితే మహా 20శాతం ఓట్లు వచ్చిన అవకాశం ఉందని దాంతోపాటు అన్నాడిఎంకె కూటమిలోని ఇతరపార్టీలను చేర్చుకుంటే మొత్తం 50శాతం ఓట్లు దక్కుతాయని పికె విజయ్‌కి చెప్పారని రాష్ట్రంలో చర్చలుజరుగుతున్నాయి. కూటమి వల్లనే ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు విజయం సాధించారని పీకే వివరించారు.

అలాగే పళని సామి సీఎంగాను, విజయ్ డిప్యూటి సిఎంగాను ఒప్పందంచేసుకోవచ్చని ప్రశాంత్‌కిశోర్ సూ చించారు. అయితే ఇందుకు విజయ్ ఇంకా దోలా యమానంలోనే కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. టివికె కార్యకర్తలు మాత్రం ఇపుడే కూటమి ఏర్పడినట్లు హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తున్నారు.

# అమెరికాకు భవిష్యత్తులో అధ్యక్షుడు ఆయనే

## వైస్ జెడివాన్స్‌ను ప్రశంసించిన ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, మార్చి 1:** ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్ అమెరికాకు భవిష్యత్తులో ఆయనే అధ్యక్షుడవుతారని ప్రస్తుత ఉపాధ్యక్షుడు జెడివాన్స్ ను ప్రశంసలతో ముంచెత్తారు. దేశానికి మంచి నాయకుడిగా ఉంటారంటూ ఎక్స్ వేదికగా కొనియాడారు. అమెరికా ఉపాధ్యక్షుడి హోదాలో ఉన్న జెడి వాన్స్ అత్యుత్తమంగా పనిచేస్తున్నారని ఆయన దేశానికి కాబోయే అధ్యక్షుడు అంటూ మస్క్ ఒక పోస్టుకు సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం మస్క్ పెట్టిన పోస్టు దేశంలో వైరల్ అయింది. అధ్యక్షుడుగా డొనాల్డ్‌ట్రంప్ విజయం సాధించడంలోమస్క్ కీలకపాత్రపోషించారు. ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటినుంచి టెస్లా అధినేత నేతృత్వంలోని డిపార్టుమెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషి



యెన్సీ (డోజ్) ప్రభుత్వ శాఖల్లో ప్రక్షాళన కోసం కొతనత విధానాలు తీసుకొస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన అమెరికాకు భవిష్యత్తులో కాబోయే అధ్యక్షుడి విషయంలో ఈ వ్యాఖ్యలు చేసారు.

# 14యేళ్లలోపు బాలికలకు ఉచిత కేన్సర్ వ్యాక్సిన్

## మహారాష్ట్రలో అమలుకు సంకల్పించిన ప్రభుత్వం



**ముంబయి, మార్చి 1:** మారుతున్న జీవన విధానంతోగ్రామీణ పట్టణ ప్రాంతాల్లో కేన్సర్ వ్యాధులు పెరుగుతున్నారని గతంలో నిర్దిష్టమైన వ్యసనాలు ఉన్నవారే కేన్సర్ బారినపడేవారని ఇపుడు పిల్లలతో సహా అన్ని వయసుల వారిలోనూ ఈ లక్షణాలున్నాయని మహారాష్ట్ర ఆరోగ్యమంత్రి పేర్కొన్నారు. ఇందుకోసం 14 ఏళ్లలోపు బాలికలకు ఉచిత కేన్సర్ వాక్సిన్ ఇవ్వాలనిప్రభుత్వం నిర్ణయించింది. మారుతున్న జీవన విదానంతో గ్రామీణ పట్టణప్రాంతాల్లోకేన్సర్ వ్యాదులు పెరుగుతున్నాయని అలాగే రోగుల సంఖ్యకూడా గణనీయంగా పెరుగుతున్నట్లు ఆయన అన్నారు. 14 ఏళ్లలోపు బాలికలకు ఉచిత వాక్సిన్ సదుపాయం కల్పించాలని ఉపముఖ్యమంత్రి ఆర్థికమంత్రి అజిత్‌పవార్‌నుకోరామని ఆయన వెంటనే అంగీకరించారని అన్నారు.అలాగే విదర్భలోనిక ఆకుల్లో బర్డ్‌ఫ్లూ కనిపించడంతోముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు మంత్రి వివరించారు. మనుషుల్లో ఎవరికి బర్డ్‌ఫ్లూ సోకినట్లు నిర్ధారణ కాలేదని తెలిపారు. ముందస్తు చర్యగా ఆప్రాంతంలోని చికెన్ దుకాణాలు తాత్కాలికంగా మూసేసామన్నారు. పూణెలో జిబిఎస్ లక్షణాలు కనిపించడంలో వంటకోసం సిద్ధంచేసిన చికెన్‌కు ప్రజలు దూరంగా ఉండాలని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్‌పవార్ కోరారు.

# బడ్జెట్‌లో నిధుల కోతలే ఎక్కువ

>> పన్నులు పెరుగుతాయంటే ప్రజలపై భారం వేయడమేనని అన్నారు. పన్నేతర ఆదాయం రూ.7 వేల కోట్ల నుండి రూ.19 వేల కోట్లకు పెంచారని, వాటికోసం భూములు అమ్ముతారా? ఎర్రచందనం అమ్ముతారా ? సారా తాగించి తెస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని రాఘవులు నిలదీశారు. మొత్తం పన్నుల్లో కేంద్రం వాటా రూ.52 వేల కోట్ల నుండి రూ. 57వేల కోట్లకు పెరుగుతుందని తెలిపారని, 15 ఏళ్లలో ఐదువేల కోట్ల రూపాయలు ఎప్పుడూ పెరగలేదని వివరించారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూ.10 వేల కోట్లు పెరుగుతున్నట్లు లెక్కల్లో చూపించారని గతంలోనూ ఇలా పెంచి చూపించడం సంవత్సరాంతంలో తగ్గించడం ప్రజలను మభ్యపెట్టడానికి కాదా ? అని ప్రశ్నించారు. సూపర్‌సిక్స్ పథకంలో బడ్జెట్ ప్రారంభంలోనే మూడు ఎగిరిపోయాయని, మిగిలిన మూడు పథకాలు సగం నిధులకే పరిమితం అయ్యాయని విమర్శించారు. రూ.48 వేల కోట్లు వ్యవసాయ బడ్జెట్ చూపించి 22 శాతం గ్రోత్‌రేట్ ఉంటుందని చెప్పడం ద్వారా కడుపునింపే మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టులో పోలవరానికి ఆరు వేల కోట్ల రూపాయలు చూపించారని, అది పూర్తవ్వాలంటే రూ.60 వేల కోట్లు అవసరం ఉంటుందని తెలిపారు. నిర్వాసితులకు రూ.30 వేల కోట్లపై బడి ఇవ్వాలని, అంచనాల పెరుగుదల ఉందని దానికి తగిన విధంగా కేటాయింపులు లేవని వివరించారు. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే వెలిగొండ, హంద్రీనీవా కూడా కేటాయింపులు సరిగా లేవని అన్నారు. రూ.1400 కోట్లు ఖర్చు పెడితే వెలిగొండ టన్నెల్ పూర్తవుతుందని, అలా చేయకుండా కాంట్రాక్టర్లకు కట్టబెట్టే కేటాయింపులు చేశారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మార్చి నుండి మే నెల వరకూ పొయ్యిమీద పెనంలా ఉంటుందని వార్తలు వస్తున్నాయని, ఇప్పటికే 54 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని, అంతేకాదని కోస్తా సహా తీవ్రపరిస్థితిని ఎదుర్కోబోతోందని అయినా బడ్జెట్లో ఎక్కడా ప్రజలను ఆదుకునే లెక్కలు కనిపించడం లేదని రాఘవులు ధ్వజమెత్తారు.

**ఎంపి సీట్ల డీలిమిటేషన్‌పై అఖిలపక్షం వేసి చర్చించాలి**

**అమిత్‌షా ప్రకటన మోసపూరితం**

పార్లమెంటు సీట్ల పునర్విభజనపై అమిత్‌షా చేసిన ప్రకటన పచ్చి మోసపూరితమని, ఆంధ్రప్రదేశ్ సహా దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గించబోమన్న మాటలో నిజాయితీ లేదని, దీనిపై అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఉమ్మడి అభిప్రాయం మేరకు ఆమోదయోగ్య ప్రక్రియ చేపట్టాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు పిలుపునిచ్చారు. బిజెపి పాలకులు వారు కోరుకున్న రాష్ట్రాలకు సీట్లు పెంచుకోవడానికే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీట్లు పెరుగుతాయని చెబుతున్నారని, ఎక్కడ పెరుగుతాయో ? ఎలా పెరుగుతాయో చెప్పాలని ప్రశ్నించారు. అమిత్‌షా చెప్పిన దానిలో దామాషా పద్ధతి లేదని రాఘవులు స్పష్టం చేశారు.

# పేదరికంలేని సమాజమే లక్ష్యం

>> హామీ మేరకు 3వేల రూపాయలు వున్న పెన్షన్‌ను 4 వేల రూపాయలకు పెంచిన ఘనత తనదేనన్నారు. డయాలసిస్ రోగులకు నెలకు 10 వేల రూపాయలు, మంచానికే పరిమితం అయిన వారికి నెలకు 15 వేల రూపాయలు పెన్షన్ ఇచ్చి తమ ప్రభుత్వం మానవత్వంను నిరూపించుకుంటున్నదన్నారు. అలాగే ప్రతి నెల ఒకటవ తేదీ నాడు ఉద్యోగులకు జీతాలు చెల్లించినట్లు సామాజిక పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు చెల్లిస్తున్నామన్నారు. నిరుపేదల జీవితాల్లో వెలుగులు రావాలని, వారు ఆనందంగా వుంటే చూడాలన్నదే తన తపన అని సిఎం పేర్కొన్నారు. గత వైకాపా పాలన చూసిన ప్రజలు వారిని ఆసహ్యించుకుని కూటమి ప్రభుత్వానికి పెద్ద పీట వేశారన్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలకులు రాష్ట్రంను విధ్వంసం చేసి అడవి పందుల్లా తిన్నంత తిని నాశనం చేసి వెళ్ళిపోయారన్నారు. రాష్ట్రానికి నాల్గవ సారి ముఖ్యమంత్రి అయిన తనకే రాష్ట్ర పరిస్థితి అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడిప్పుడే ఒకొక్క అడుగు ముందుకు వేసి అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన 24 వేల కోట్ల రూపాయల రుణంను ప్రస్తుత ప్రభుత్వం తీర్చిందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ 9 నెలల పాలనలో 12.92 శాతం వృద్ధి రేటును రాష్ట్రం సాధించిందన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం 3 లక్షల కోట్ల రూపాయలతో బడ్జెట్ తెచ్చామన్నారు. ఈ ఏడాది జూన్ నాటికి డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే మే నెలలో తల్లికి వందనం పథకంకు శ్రీకారం చుట్టనున్నామని, ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలు వుంటే అంతమందికి 15 వేల రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ కింద అర్హులైన ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఇస్తామన్నారు. మత్స్యకారులకు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. అలాగే పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఈ నెల 30వ తేదీ ఉగాది నుండి పి4కు శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. పేదరిక నిర్మూలన విషయంలో ప్రజల నుండి అభిప్రాయాలు, వారి ఆలోచనలు తీసుకుని పి4 విధానంను అములు చేస్తామన్నారు. ఆర్థికంగా అగ్ర స్థానంలో వున్న 10 శాతం మంది అట్టడుగు స్థానంలో వున్న 20 శాతం మందికి చేయూత ఇవ్వడం ద్వారా పేదలను ఆర్థికంగా బలోపేతం చేయవచ్చునన్నారు. గత వైకాపా ప్రభుత్వం తప్పుడు విధానాలతో రాష్ట్రంను దోచుకుతింటే ఎన్డీఎ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రతి ఒక్క రూపాయలు నిరుపేదల చెంతకు చేర్చుతుందన్నారు. తాను చెత్త నుండి సంపద సృష్టిస్తే గత వైకాపా పాలకులు చెత్తపై పన్ను వేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని ఇంటి ఎదుట వున్న చెత్తను మాత్రం తొలగించలేదన్నారు. గత వైకాపా ప్రభుత్వం గత ఐదేళ్ళలో ఒక్క గ్రామంలోను సిమెంటు రోడ్డు వేయలేదని, ఈ 9 నెలల కాలంలో 20 వేల కిమీ రోడ్డు మరమ్మత్తులు చేసి గుంతలు పూడ్చడం జరిగిందన్నారు. ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుని ప్రజలు మెచ్చేలా పాలన సాగిస్తామన్నారు. రాష్ట్రంలో అమరావతి పనులు పట్టాలు ఎక్కాయని, అలాగే పోలవం ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అలాగే ప్రతి ఇంటిపై ఇక సోలార్ వెలుగులు రానున్నాయని, ప్రజలు తమ ఇళ్ళపై సౌర విద్యుత్ ఉత్పత్తి చేస్తే విద్యుత్ బిల్లుల భారం వుండదన్నారు. ఇంటిపై సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా ప్రతి ఇల్లు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి, రాష్ట్ర రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, కలెక్టర్ సుమిత్‌కుమార్, ప్రభుత్వ విప్, గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే విఎం థామస్, చిత్తూరుఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పలమనేరు ఎమ్మెల్యే అమరనాధరెడ్డి, అనంతపురం రేంజ్ డిఐజి షిమోషి బాజ్‌పేయ్, ఎస్పీ మణికంఠ చందోలు, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, కడ పిడి వికాస్ మర్మత్, జిల్లా అటవీశాఖ అధికారి భరణి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్, మాజీఎమ్మెల్యే సికెబాబు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, మాజీఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఆర్. గాంధీ, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత తదితరులు పాల్గొన్నారు.


# మార్చిలోనే ఎండమంటలు!

>> దీంతోపాటు వడగాలుల ప్రభావం కూడా అధికంగా ఉంటుందని భారత వాతావరణ శాఖ విడుదల చేసిన బులెటిన్‌లో పేర్కొందని విపత్తుల సంస్థ ఎండి కూర్మనాథ్ తెలిపారు. మార్చి నుంచి మే నెల వరకు చూసుకుంటే శ్రీసత్యసాయి, అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్లు తెలిపారు. తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మార్చిలో ఉత్తరాంధ్రలో ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించారు.

**ప్రాణ నష్టం జరగకుండా చర్యలు:** విపత్తుల నిర్వహణ సంస్థ తగు చర్యలు తీసుకుని ఎప్పటికప్పుడు ఎండతీవ్రతపై ముందస్తుగా హెచ్చరికలు జారీ చేస్తుందన్నారు. జిల్లాయంత్రాంగం సమన్వయ చర్యలతో ప్రాణనష్టాన్ని తగ్గించగలుగుతుందన్నారు. ఎండ తీవ్రత అంచనాల నేపథ్యంలో జిల్లా అధికారులు దృష్టి సారించాలని ఇప్పటికే సూచనలు జారీ చేశామన్నారు. విపత్తుల నిర్వహణ సంస్థలోని స్టేట్ ఏమర్జన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి ఎప్పటికప్పుడు అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పులపై పర్యవేక్షిస్తామన్నారు. జిల్లా యంత్రాంగానికి రెండు రోజుల ముందుగానే ఉష్ణోగ్రత వివరాలు, వడగాల్పులు, ఎండ తీవ్రతపై సూచనలు జారీచేయనున్నట్లు చెప్పారు. రియల్ టైమ్ లో ఎండ ప్రభావం చూపే మండల అధికారులను, ప్రజలను అప్రమత్తం చేయనున్నట్లు తెలిపారు. ఎండల సమాచారం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే విపత్తుల సంస్థ స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలన్నారు. ప్రజల ఫోన్లకు విపత్తుల సంస్థ నుంచి వడగాల్పుల హెచ్చరిక సందేశాలు వచ్చినప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఎండలతో పాటు క్యుములోనింబస్ మేఘాల వలన ఆకస్మికంగా భారీవర్షాలు. పిడుగులు పడనున్నందున చెట్ల క్రింద ఉండకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

**ఎండ ప్రభావానికి గురికాకుండా వేసవి జాగ్రత్తలు**

వేసవి కాలం ఎండ తీవ్రతకు గురికాకుండా దినసరి కూలీలు ఉదయంపూటనే పనులు పూర్తిచేసుకొని మధ్యాహ్నం నీడలో ఉండేలా చూసుకోవాలన్నారు. ఇక నుంచి మధ్యాహ్నం పూట బయటికి వెళ్లాలంటే తప్పకుండా గొడుగులు వెంట తీసుకెళ్లాలన్నారు. తెలుపు రంగు, పలుచటి కాటన్ వస్త్రాలు ధరించడం, కర్చీఫ్ కట్టుకోవడం , టోపి పెట్టుకోవడం వంటి చిన్న చిన్న జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు వీలైనంత వరకు ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. డీహైడ్రేట్ కాకుండా ఉండటానికి ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్) ఇంట్లో తయారుచేసిన పానీయాలైన లస్సీ, నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు మొదలైనవి త్రాగాలి. మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి కూర్మనాథ్ సూచించారు.



గడిచిన ఎనిమిది సంవత్సరాల్లో నమోదైన అత్యధిక ఉష్ణోగ్రతల వివరాలు క్రింది విధంగా ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు.

| క్రమ సంఖ్య | సంవత్సరం | జిల్లా | మండలం | తేదీ | నమోదైన అధిక ఉష్ణోగ్రత వివరాలు |
|---|---|---|---|---|---|
| 01 | 2017 | ప్రకాశం | టంగుటూరు | 17-05-17 | 47.8°C |
| 02 | 2018 | నెల్లూరు | మర్రిపాడు, దాచేపల్లి | 31-05-18 | 45.6°C |
| 03 | 2019 | కృష్ణా | ఇబ్రహీంపట్నం | 26-05-19 | 47.3°C |
| 04 | 2020 | కృష్ణా | పమిడిముక్కల | 21-05-20 | 47.8°C |
| | | గుంటూరు | భట్టిప్రోలు | 21-05-20 | |
| | | ప్రకాశం | కురిచేడు | 23-05-20 | |
| 05 | 2021 | పశ్చిమ గోదావరి | పెదపాడు | 31-03-21 | 45.9°C |
| 06 | 2022 | తిరుపతి | గూడూరు | 01-05-22 | 45.9°C |
| 07 | 2023 | తూర్పుగోదావరి | రాజమహేంద్రవరం రూరల్ | 16-05-23 | 46.8°C |
| | | కాకినాడ | సామర్లకోట | 16-05-23 | |
| 08 | 2024 | నంద్యాల | గోస్పాడు | 03-05-24 | 47.7°C |

# కమనీయం.. గౌరీశంకర కల్యాణం

>> స్వామి అమ్మవార్ల మాంగల్యధారణ సందర్భంగా వివాహం చేసుకోవటం ఆనవాయితి. ఈ అనవాయితిఈ ఏడాది కూడా సాగింది. అయితే కొంత కాలం దొంగపెళ్ళిళ్ళు విచ్చల విడిగా జరుగుతున్నాయని గగ్గోలు పుట్టింది. తరువాత బాల్యవివాహాలకు సంబంధించి రభస చెలరేగటంతో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2005వ సంవత్సరం సరాసరి ఇక్కడకు మానవహక్కుల కమిషన్ రావటంతో ఈ సమస్యకు ప్రత్యేక ప్రాధాన్యత చోటు చేసుకుంది.అప్పటి నుంచి ఇక్కడ బాల్య వివాహాల నిర్మూలనకుజిల్లా రెవెన్యూ,పోలీసు,దేవదాయశాఖఅధికారులు కృషి చేస్తున్నారు.

**చండికేశ్వరుని రాయబారం ఆకర్షణీయం:** స్వామి అమ్మవార్ల కళ్యాణం జరిగే పెండ్లిమండపం వద్ద కళ్యాణోత్సవానికి ముస్తాబు చేసారు. సంప్రదాయబద్దంగా మామిడి తోరణాల, అరటి చెట్లు కట్టారు.వేదిక వద్ద హోమం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. స్వామి వారి అంబారి వాహనాన్ని వివాహ వేదికలో నిలిపారు. స్వామి అమ్మవార్ల కళ్యాణానికి రాయబారిగా చండికేశ్వరుని రాయభారం సాగింది. చండికేశ్వరుడుగా ఆలయ పూజారి రామకృష్ణ వ్యవహారించారు. దేవేరి అడవిరాజు పుత్రిక శ్మశానాధీశుని వరించటం ఆ విషయాన్ని అడవిరాజు తిరస్కరించటం లాంటి సంఘటనలను కళ్ళకు కట్టినట్లు చండికేశ్వరుడు చదివి వినిపించారు. అడవిరాజు తిరస్కరించినప్పటికీ పార్వతీ దేవి వినకుండా తాను పరమేశ్వరుని వివాహ మాడటానికి నిర్ణయించుకొనగా ఆ నిర్ణయానికి పరమేశ్వరుడు తాను శ్మశానాధీశుడని కపాలు, పాములు తనకు పూల మాలలని వివరించటం అందుకు పార్వతీ దేవి అంగీకరించే కథను మూడుసార్లురాయబారిగా వెళ్ళి రావటం కథను పండిత పామరులకు అర్థమయ్యేటట్లు చదివి వినిపించారు.

**మూడున్నర గంటలకు మాంగల్యదారణ:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి కళ్యాణంలో మాంగల్యధారణ ఘడియలు వేకువజాము ఖరారుచేసారు.ఈ మేరకు శాస్త్రోక్త_ంగా వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా ఆలయప్రధానార్చకులు వరదా గురుకుల్ అమ్మవారి పల్లకిపై డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ స్వామి పల్లకిపై ఉంటూ స్వామి వారు అందించిన మాంగల్యాన్ని అమ్మవారి మెడలో ధరింపజేసే కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు కైకాల వారి సంఘం, తమిళనాడులోని తిరవళ్ళూరు జిల్లాలోని కొళవెళత్తూరుకు చెందిన సెంగుందర్ సంఘానికి చెందిన వారు, శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి దంపతులు,మాజీ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కోలా ఆనంద్‌కుమార్ దంప తులు, ఆలయ కార్యనిర్వహణాధికారి డి,బాపిరాజు సేవా కమిటి నాయకుడు మాజీ శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి ఛైర్మెన్ రంగినేని చెం చయ్యనాయుడు బిజెపికి చెందిననాయకులు అమర్‌నాధ్,మేళాగారం సుబ్ర మణ్యంరెడ్డి, డిల్లిబాబు ఉత్సవాల ఇన్‌చార్జి లోకేష్‌రెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఇ కిషోర్ ఇన్సెపెక్టర్ కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి టెంపుల్ ఇన్సెపెక్టర్స్ హరియాదవ్, సుదర్శనం పాల్గొన్నారు. కళ్యాణోత్సవం అంగరంగవైభంగా సాగింది.స్వామి అమ్మవార్ల కళ్యాణానికి విజయసారధి వ్యాఖ్యాతగా వ్యవహారించారు. ఈ సందర్భంగా డివైయస్‌పి నరసిం హామూర్తి, సిఐలు గోపి, తిమ్మప్ప, వెంకటేశ్వర్లు, రవినాయక్ వారి సిబ్బంది బందోబస్తుతో పాటు బాల్య వివాహాల నిర్వహణను ప్రత్యేకంగా పర్యవేక్షించారు.



శనివారం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి నుంచి కడపకు పోసాని మురళీకృష్ణను తరలిస్తున్న దృశ్యం

# పోసానికి అస్వస్థత: కడప రిమ్స్‌కు తరలింపు

**రాజంపేట అర్బన్, మార్చి1 ప్రభాతవార్త:** సినీ నటుడు పోసాని మురళీకృష్ణ శనివారం అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం ఉమ్మడి కడప జిల్లా రాజంపేట సబ్ జైలుకు తరలించిన విషయం తెలిసిందే. రాజంపేటకు వచ్చిన కొద్దిసేపటికే ఆయనకు కడుపునొప్పి, విరోచనాలు అయ్యాయి. శనివారం మరలా అస్వస్థతకు గురి కావడంతో వైద్యం కోసం జైలు అధికారులను కోరినట్టు తెలిసింది. జైలుకు వచ్చిన వైద్యులు పరీక్షల కోసం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షల అనంతరం మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తరలించాలని సూచించారు. ఈ మేరకు పోలీసు అధికారులు బందోబస్తు కడప రిమ్స్ కు తరలించారు. అక్కడ పోసాని మురళీకృష్ణకు వైద్యం అందిస్తున్నట్టు తెలిసింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. అనారోగ్య పరిస్థితుల నేపథ్యంలో పోసాని మురళీకృష్ణ బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసినట్టు తెలిసింది. మరోవైపు పోలీసులు కూడా పోసానినీ విచారించేందుకు దాఖలు చేసినట్లు తెలిసింది. రెండు పిటిషన్లు సోమవారం విచారణకు రానున్నట్లు సమాచారం.

ఇదిలా ఉండగా పోసాని మురళీకృష్ణను సబ్ జైల్లో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి పరామర్శించారు. ఆయన అనారోగ్యం ఉన్నట్లు చెప్పారు. మరోవైపు రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివా సులు కూడా పోసానినీ కలిసేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఆయన్ను సబ్ జైల్‌లోకి వెళ్లేందుకు జైలు అధికారులు ఒప్పుకోలేదు.

# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

>> నింబంధనలను తప్పకుండా పాటించాలని చెప్పారు.

**ఆల్ ది బెస్ట్ చెప్పిన సీఎం చంద్రబాబు,విద్యా మంత్రి నారా లోకేష్:** ఇంటర్ పరీక్షలు ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ట్విట్టర్ వేదికగా ఆయన స్పందిస్తూ.. ఇవాళ పరీక్షలకు హాజరువుతున్న స్టూడెంట్స్‌లో ధైర్యం నింపారు. విద్యార్థులు తమ బెస్ట్ ఇవ్వాలన్నారు. ఫోకస్ చెదరకుండా చూసుకోవాలన్నారు. తమ ప్రతిభ మీద తాము నమ్మకం ఉంచాలని సీఎం సూచించారు. “ఎక్స్” వేదికగానే విద్యామంత్రి నారా లోకేష్ కూడా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్షలు రాయాలన్నారు మంత్రి లోకేష్. అలాగని అనవసర ఒత్తిడి పడొద్దని సూచించారు. ఇన్నాళ్లుగా చేసిన ప్రిపరేషన్, ఆత్మవిశ్వాసం మిమ్మల్ని గెలుపు దిశగా నడిపిస్తాయని చెప్పుకొచ్చారు. ఎండలు మండి పోతున్న నేపథ్యంలో స్టూడెంట్స్ఆరోగ్యం విష యంలో జాగ్రత్త వహించాలన్నారు లోకేష్. పరీక్షల్లో అదరగొట్టాలన్నారు. బెస్ట్ఇవ్వాలని తప్పక విజయం దక్కుతుందని లోకేష్ పేర్కొన్నారు.

# ‘ఆశా’లకు సర్కార్ ఆసరా

>> నిదర్శనమనీ మంత్రి హర్షాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 42,752 మంది ఆశా వర్క ర్లకు చేకూరనున్న లబ్ధి సిఎం నిర్ణయం పట్ల హర్షాన్ని వ్యక్తం చేసిన మంత్రి సత్య కుమార్ ఆశా వర్కర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీపి కబురు అందించారు. వారు ఎప్పటినుంచో కోరుతున్న ప్రయోజనాల అమలుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రజలు,ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు మధ్య వారధులుగా నిలిచే ఆశాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పచ్చజెండా ఊపారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయంతో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే 37,017 మందికి, పట్టణ ప్రాంతంలో పనిచేసే 5,735మంది ఆశావర్కర్లకు లబ్ధి చేకూరనుంది.

# ప్రపంచ శక్తిగా మారిన భారత్

>> పట్టం కట్టడం వారికి తమపై ఉన్న విశ్వాసాన్ని తెలియచేస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రారంభిస్తున్న కొత్త గ్లోబల్ న్యూస్ ఛానల్ దేశం సాధించిన విజయాలను స్థానిక ఉత్పత్తులకు ప్రచారం కల్పించాలనే తన ప్రయత్నాన్ని విదేశాలకు తెలియచేస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

భారత్ అభివృద్ధిలో ముందడుగు వేస్తూ అనేక ప్రపంచవ్యాప్త కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తోందని అన్నారు. పెద్ద ఎత్తున నిర్వహించిన మహాకుంభమేళా భారతదేశం పాటించే నిర్వహణా నైపుణ్యాలు, ఆవిష్కరణలను ప్రపంచానికి చాటిచెప్పిందని అన్నారు. తమ ప్రభుత్వం పాలనలో కాలం చెల్లిన అనేక చట్టాలను రుద్దచేసి, కొత్త వాటిని రూపొందించామన్నారు.

# రాష్ట్రంలో వారం పాటు జన ఔషధి దివస్

**విజయవాడ, మార్చి 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధానమంత్రి భారతీయ జన ఔషద ప్రయోజన స్కీమును ప్రోత్సహిస్తూ ఫార్మసిటికల్ మెడికల్ డివైసెస్ బ్యూరో ఆఫ్ ఇండియా డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసిటికల్స్, మినిస్ట్రీ ఆప్ కెమికల్ అండ్ ఫెర్టిలైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం నుంచి 7వ తేదీ మార్చి వరకు 7వ జన ఔషది దివస్ జరపడం జరుగుతుంది. ఈ వారం రోజులపాటు ఏడు రకముల కార్యచరణను రూపొందించారు. అందులో భాగంగా శనివారం జన ఔషద ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం గుజ్జుల సరళాదేవి కళ్యాణ మండపం దగ్గరగల జన ఔషదీ మెడికల్ షాప్, అజిత్ సింగ్ నగర్, విజయవాడ నందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కె.వి.ఆర్ సిద్దార్థ ఫార్మసీ కాలేజ్ విద్యార్థులు మరియు జన ఔషది కేంద్రాల యొక్క యాజమాన్యులు మరియు ఫార్మసిస్టులు తో పాటుగా ముఖ్యఅతిథిగా కె.వి.ఆర్. సిద్దార్థ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సునీత జన ఔషది నోడల్ ఆఫీసర్ అల్లు హరికృష్ణ, జన ఔషది యజమాని కె.ఈశ్వర్‌రావు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 02-03-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల తదియ రా.9.03
ఉత్తరాభాద్ర ఉ.8.58
వర్జ్యం రా.7.48-9.15
దు.సా.4.44-5.31
శుభసమయం : ఉ.6.00-7.00, సా.7.00-8.00
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. రుణ వత్తిడులు తప్పవు.

**వృషభం :** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఉద్యోగాలలో స్థాన మార్పులు.

**మిథునం:** దూర ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. ఇతరుల విషయాలలో జోక్యంవద్దు.

**కర్కాటకం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు.

**సింహం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఊహించని సంఘటనలు జరుగుతాయి.

**తుల :** కొత్త మిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. యాత్రలకు ప్రాధాన్యత.

**ధనుస్సు:** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

**మకరం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఖర్చులు పెరిగి చికాకులు పెడతాయి.

**కుంభం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తు, వస్త్రా లాభాలు పొందుతారు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. రుణబాధలు తప్పవు. జాగ్రత్త అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అనంతపురంలో ఘనంగా ఎస్‌సిటి, ఎస్‌ఐల పాసింగ్ అవుట్ పెరేడ్

-ముఖ్య అతిథులుగా హాజరైన హోంమంత్రి వంగలపూడి అనిత, డిజిపి హరీష్ కుమార్ గుప్తా



గౌరవవందనం స్వీకరిస్తున్న హోంమంత్రి, డిజిపిలు

**అనంతపురం కలెక్టరేట్, మార్చి 1 ప్రభాతవార్త**

అనంతపురంలోని పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 394 ఎస్‌సిటి, ఎస్‌ఐల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖామంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్‌గుప్తా ముఖ్యఅతిథులుగా పాల్గొని ఎస్‌సిటి, ఎస్‌ఐలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హోంశాఖామంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్‌కుమార్‌గుప్తా, సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్‌శాఖ తన మెరుగైన పనితీరుతో ప్రజలను ఆకట్టుకుంటోందని నిరంతరం మెరుగైన సేవలను అందించడంలో పోలీసుశాఖ కృషి ఎనలేనిదని, అందుకు ముందుగా డిజిపి, పోలీసుశాఖను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అంతటి గొప్ప శాఖకు నేను హోంమంత్రిగా వున్నందుకు గర్వపడుతూ ఇంతటి అద్భుతమమైన అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రికి మరోసారి హోంశాఖామంత్రి కృతజ్ఞతలు తెలియచేశారు. శనివారం 394 మంది సబ్ ఇన్‌స్పెక్టర్ల పాసింగ్ అవుట్ పెరేడ్‌కు హాజరైనందుకు చాలా సంతోషంగా వుందన్నారు. విజయవంతగా శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరబోతున్న నూతన సబ్ ఇన్‌స్పెక్టర్లకు నా హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నానన్నారు. పోలీసు ఉద్యోగం మిగిలిన ఉద్యోగాల వంటిది కాదని ఇందులో మీరు 24 గంటలు వారానికి 7 రోజులు విధుల్లో వుంటారని మీకు కావాల్సి న గుణాలు, నిజాయతీ, నిష్పక్షపాతం, బాధితుల పట్ల సానుభూతి, విధి పట్ల విబద్ధత, గౌరవప్రసదమైన ఈ ఉద్యోగంలో మీరు సమాజాన్ని సుస్థితిరంగా వుంచి శాంతిభద్రలను కాపాడే కీలక బాధ్యతలు కలిగి వుంటారని ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించి నేరాలను కట్టుదిట్టంగా అరికట్టడానికి అలాగే చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయడానికి మీరు సమర్ధవంతంగా పనిచేయాల్సి న ఆవశ్యకత వుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ బాధితులకు న్యాయం చేయడం ద్వారానే వారికి భరోసా కలుగుతుందన్నారు. అప్పుడే మీరు మీ వృత్తికి న్యాయం చేసిన వారవుతారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ ఉద్యోగం మీరు అహర్నిశలు ఎంతో శ్రమించి పగలు రేయి కష్టపడి సాధించారని, ఈ డ్యూటీని నిజాయితీగా సమర్ధవంతంగా నిర్వర్తించడంతో పాటున ప్రజలకు నిష్పక్షపాతంతో కూడిన సేవలను అందించాలని నూతనంగా సబ్ ఇన్‌స్పెక్టర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న మీలో 97 మహిళా సబ్ ఇన్‌స్పెక్టర్లు వుండడం సంతోషంగా వుందన్నారు. మరి ఈ క్రమంలో రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో మహిళలపై దాడులకు తెగపడుతున్న సంఘటనలు చూస్తున్నామని మహిళలు, చిన్నారులపై ఏ చిన్న నేరం జరగకుండా వారిని కాపాడే బాధ్యత మనందరిపై వుందన్నారు. నేడు ఎంతగానో మారుతోందని అంతే వేగంగా నేరాలు కూడా సరికొత్త దారుల్లో ఊహకందని రీతుల్లో ప్రజలను కబళిస్తున్నాయని అందుకు ధీటుగా మన ఆంధ్రప్రదేశ్ పోలీస్‌శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ నేరాలను నియంత్రిస్తూ ప్రజలకు నిరంతరంన అందుబాటులో వుంటూ అత్యుత్తమ సేవలు అందిస్తుందన్నారు. నేర రహిత సమాజస్థాపన కోసం మన ప్రభుత్వం పనిచేస్తోందని ఇందులో రాజీ ప్రసక్తే లేదని నేర రహిత సమాజమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడం ద్వారా ప్రజలకు భరోసా కల్పించాల్సి న గురుతర బాధ్యత ప్రధానంగా పోలీసుశాఖపై వుందన్నారు. టెక్నాలజీలో ఎప్పటికప్పుడు మెరుగుపడుతుండాలని, దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వాడి సైబర్ నేరాలు అరికట్టేలా కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో ఒక ప్రధాన సమస్య గంజాయి అయిన గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై సదస్సులు పెట్టి ప్రజల్లో అవగాహన తీసుకరావాలన్నారు. గంజాయి నిర్మూలనకు యాంటి నార్కోటిక్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి మన రాష్ట్రమును పూర్తిగా గంజాయి, డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా చేయడమే ధ్యేయంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పోలీసు వ్యవస్థలో సిబ్బంది కొరతను దృష్టిలో వుంచుకుని న్యాయపరమైన సమస్యల వల్ల ఆగిపోయిన కానిస్టేబుల్ నియామక ప్రక్రియను త్వరలోనే పూర్తి చేసి 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. పోలీసు వ్యవస్థలో అన్ని స్థాయిలోని సిబ్బందికి సకాలంలో పదోన్నతులు ఇవ్వడం ద్వారా వారిలో నూతన ఉత్తేజాన్ని నింపి ఆత్మ విశ్వాసంతో పనిచేసే వాతావరణాన్ని కల్పించి పోలీసు వ్యవస్థ ప్రతిష్టను పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. దేశంలో మునుపెన్నడూ లేని విధంగా బ్యాంకు ఖాతాల ద్వారా పోలీసు సిబ్బందికి ఉచిత ప్రమాద బీమా కోటి రూపాయలు, హోంగార్డులకు 30 లక్షలు, మానిటరీ ప్రయోజనం కల్పించారు. పోలీసు సిబ్బంది వాటి కుటుంబసభ్యుల మెరుగైన ఆరోగ్యం కోసం హెల్త్‌క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. నేర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మన ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం రాష్ట్రంలో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది అందరూ ఇదే లక్ష్యంతో పనిచేసి రాష్ట్రానికి మంచి పేరు తీసుకొచ్చేవిధంగా కృషి చేయాలన్నారు.



రాష్ట్రస్థాయి స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు

# గెలుపు, ఓటములను సమంగా స్వీకరించాలి

**- విజయవాడ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సాయి సుధాకర్**

**విజయవాడ,మార్చి 1,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగినప్పుడే జీవితంలో సైతం గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించగలరని విజయవాడ డాక్టర్ ఎన్‌ఆర్‌ఎస్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సాయి సుధాకర్ అన్నారు. చదువుతో పాటు ఆటలు జీవితంలో భాగంగా చేసుకోవాలని రాష్ట్రాస్థాయి ఆయుష్ పరిధిలోని వైద్యకళాశాలల స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో ప్రతిభ చూపిన విద్యార్థుల అభినందన సభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్‌ఆర్‌ఎస్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరైన ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సాయి సుధాకర్ మాట్లాడుతూ కష్టపడి కాకుండ ఇష్టపడి చదవడం, క్రమశిక్షణ, నైపుణ్యాలను పెంచుకోవడం వల్ల విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించ గలరన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం చేయడం వలన మానసికంగా, శారీరకంగా దృడంగా తయారవుతారన్నారు. క్రీడలను కూడా జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఏలూరు జిల్లా పత్తిపాడులోని ఏఎస్‌ఆర్ హోమియో పతి వైద్య కళాశాల క్రీడా ప్రాంగణంలో ఈ నెల 24 నుండి 26 వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన వాలీబాల్, రన్నింగ్, షార్ట్‌పుట్‌ల్లో ప్రతిభ చూపారు.

# సింగపూర్ తెలుగు సమాజం వేడుకలకు స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌కు ఆహ్వానం

**విశాఖపట్నం, మార్చి1, ప్రభాతవార్త:** సింగపూర్ తెలుగు సమాజం ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడుని స్పీకర్ ఛాంబర్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. 1975లో స్థాపితమైన ఈ సంఘం గోల్డెన్ జూబిలీ వేడుకలను ఏప్రిల్ 2025లో ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు.ఈ సందర్భంగా సమాజ అధ్యక్షుడు బొమ్మ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కాకర్ల మహేష్ చౌదరి స్పీకర్ అయ్యన్నపాత్రుడుని, డిప్యుటీ స్పీకర్ రఘు రామకృష్ణారాజుని వ్యక్తిగతంగా కలిసి, వేడుకలకు సాధారంగా ఆహ్వానించారు.సింగపూర్‌లో స్థాపితమైన తెలుగు సమాజం, ప్రముఖ తెలుగు సంఘాలలో ఒకటైన ఈ సంస్థ తెలుగువారి సాంస్కృతిక, సాహిత్య, సామాజిక, విద్యా సేవా కార్యక్రమాలకు వేదికగా నిలుస్తోందని వారు తెలిపారు. దశాబ్దాలుగా ఈ సంస్థ తెలుగు రాష్ట్రాలతో బంధాన్ని పెంపొందిస్తూ, రెండు ప్రాంతాల మధ్య పెట్టుబడులు, మైగ్రేషన్ మార్పిడులను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు హాజరు సమాజానికి గౌరవంగా ఉండటంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి గొప్ప ప్రేరణగా నిలుస్తుందని బొమ్మరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు.

# రాయలసీమలో వలసల నివారణే ప్రధాన లక్ష్యం

- రైతులు సంతోషంగా ఉండాలి: మంత్రి లోకేష్



మాట్లాడుతున్న మంత్రి లోకేష్

**మంత్రాలయం,మార్చి 1,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాలైన కర్నూలు, కడప, అనంతపురం,చిత్తూరు జిల్లాల్లో వలసలు నివారించి ప్రజలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. శనివారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో నిర్వహిస్తున్న గురుభక్తి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకన్నా రాయలసీమ జిల్లాల ప్రాంత ప్రజలు ఎక్కువగా వలసలు వెళుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.స్థానికంగా ప్రజలకు ఉపాధి లేకపోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభు త్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రంలో అనేక పెట్టుబ డులు వస్తున్నట్లు తెలిపారు.రాయలసీమ జిల్లాల్లో పరిశ్రమలు ఏర్పాటుచేసి నిరుద్యోగులకు,ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో భగవంతుడి దయవలన వర్షాలు సమృద్ధిగా కురవాలన్నారు.తద్వారా రైతులకు పంటలు బాగాపండి సంతోషంగా ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి,నియోజకవర్గ ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,ఎంపి బస్తిపాటి నాగరాజు,పత్తికొండ ఎంఎల్ఏ కెఈ శ్యాంబాబు,సోమిశెట్టి వెంకటేశ్వర్లు,ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి,చూడి ఉలిగయ్య, రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రమాకాంత్‌రెడ్డి, కలెక్టర్ రంజిత్‌భాష,ఎస్‌పి విక్రాంత్‌పాటిల్

# కూటమి వార్షిక బడ్జెట్ ప్రజాహితంగా ఉంది

- బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి



విజయవాడ బిజెపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న దగ్గుబాటి పురందేశ్వరి

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ ప్రజాహితంగా ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. విద్య, వైద్యం, పంచాయతీరాజ్ శాఖలకు పెద్దపీట వేశారని అభిప్రాయపడ్డారు. ఐదేళ్ల కాలంలో విచ్చిన్నమై అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఆది నుంచి తగిన సహకారం అందిస్తోందని అన్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు బడ్జెట్ చర్చల్లో పాల్గొని తమ వాణి వినిపిస్తారని తెలిపారు. మొదటి నుంచి తమ పార్టీ అధినేత అమిత్ షా సూచించినట్లుగా భారతీయ జనతా పార్టీ ప్రజల వాణిగా ఉంటుందని పురందేశ్వరి అన్నారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయం లో పలువురు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి చేతులు మీదుగా కాషాయ కండువా కప్పుకున్నారు.వారిలో అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేల్ మండలానికి చెందిన పారిశ్రామికవేత్త చంద్రశేఖర్ బిజెపి లో చేరారు.చంద్రశేఖర్ యూరప్ లో స్థిరపడి అనంతరం స్వదేశానికి వచ్చి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పారిపాలన నచ్చి పార్టీ లో చేరుతున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఈసందర్భంగా చెప్పారు.వైసీపీ రాయలసీమ జోన్ మహిళా నేత రైల్వే కోడూరు మండలానికి చెందిన కుప్పాల జ్యోతి కాషాయ కండువా కప్పుకున్నారు.చేరికలను ఉద్దేశించి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ బిజెపి బలోపేతానికి కృషి చేయాలని అదేవిధంగా పార్టీ లో భాధ్యతలు కూడా నిర్వర్తించే విధంగా నేతలు సమయం కేటాయించి పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.ఇటీవల ఇండియాటుడే నిర్వహించిన సర్వేలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీజేపీ 52 శాతం ఓట్లు సాధిస్తుందని అన్నారు. పార్టీ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ వారి ఆశీర్వాదానికి నిదర్శనమని చెప్పారు. ఆర్థికంగా చితికిపోయిన రాష్ట్రాన్ని పునర్ నిర్మించే దిశగా బడ్జెట్ ఉందని ఆదోని ఎమ్మెల్యే డాక్టరు పార్థసారథి తెలిపారు. ఇది దిద్దుబాటు బడ్జెట్‌గా పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నా సాయం తీసుకునేందుకు తమ వాటా నిధులు ఇవ్వలేని స్థితిలో గత ప్రభుత్వ పాలన ఉందని అన్నారు. కాని ఇప్పుడు ఆగిన ఆ 74 పథకాలకు ఈ బడ్జెట్‌లో కేటాయింపులు చేశారని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు.ఇకవిజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని అమ్మ ఆసుపత్రి వైద్యులు దుర్గా శ్రీలక్ష్మీపవన్ కుమార్‌తోపాటు చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీదేవిలకు స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరి సమక్షంలో బీజేపీలో చేరారు.

# ఐఎఎస్ అధికారి ఎల్.శివశంకర్‌ను ఎపికి కేటాయించాలంటూ ఆదేశాలు

**విజయవాడ,మార్చి1.ప్రభాతవార్తప్రతినిధి:** ఐఏఎస్ అధికారి ఎల్.శివశంకర్ ఏపీకి కేటాయించాలంటూ తాజాగా క్యాట్ ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు, శివశంకర్ ను నాలుగు వారాల్లోగా ఏపీ క్యాడర్‌కు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలంటూ డీవోపీటీని ఆదేశించింది. దీంతో శివశంకర్‌కు భారీ ఊరట లభించినట్లయింది.విభజన సమయంలో తనను తెలంగాణకు కేటాయించడం పట్ల ఐఏఎస్ అధికారి ఎల్.శివశంకర్ న్యాయపోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో కొన్నాళ్ల కిందట ఐఏఎస్ అధికారి శివశంకర్ సీఎం చంద్రబాబును కలిశారు. తన సొంత రాష్ట్రం ఏపీ అని, కానీ పోస్టింగ్ సమయంలో తాత్కాలిక చిరునామా కింద హైదరాబాద్ అని పేర్కొన్నానని చంద్రబాబుకు వివరించారు. స్థానికతను పరిగణనలోకి తీసుకుని తనను ఏపీలో కొనసాగేలా చూడాలని కోరారు. శివశంకర్ విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన చంద్రబాబు.. కేంద్రంతో మాట్లాడారు. ఈ క్రమంలోనే, శివశంకర్ ను ఏపీకి కేటాయించేలా చర్యలు తీసుకోవాలంటూ క్యాట్ తాజాగా డీవోపీటీకి ఆదేశాలు జారీ చేసింది.

# మున్సిపాలిటీల్లో ఇక పనుల వద్దే బిల్లుల చెల్లింపులు

**- పురపాలక మంత్రి పి.నారాయణ**



**విజయవాడ మార్చి 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధి పనులకు అక్కడే బిల్లులు చెల్లించేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని పురాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఈ విధానం ఏప్రిల్ 1 నుంచి అన్ని మున్సిపాలిటీలు కార్పొరేషన్లు, నగర పంచాయతీల్లో అమలులోకి రానుందని ఆయన వివరించారు. గత ప్రభుత్వం మున్సిపల్ నిధులను గుప్పిట్లో పెట్టుకుని విడుదల చేయని కారణంగా బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజధాని స్వయం సమృద్ధి ప్రాజెక్టు. ఎక్కడా ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి అదనంగా ఖర్చు పెట్టడంలేదు. రాష్ట్ర ప్రజలు కట్టే పన్నుల నుంచి ఒక్క పైసా దీనికి వినియోగించడం లేదు. వారిపై ఎలాంటి భారం లేదు. అందుకే ప్రపంచ బ్యాంకు, ఈడీవీ, హడ్కో లాంటి సంస్థలు రాజధాని నిర్మాణానికి రుణాలు మంజూరు చేశాయి. రాజధాని నిర్మాణానికి ఇప్పటి వరకు రూ.48 వేల కోట్ల విలువగల పనులకు టెండర్లు పిలిచాం. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే మార్చి 10న టెండర్లు తెరుస్తాం. కరకట్టపై నాలుగు వరుసల మార్గంగా నిర్మిస్తున్నాం. త్వరలోనే దానికి టెండర్లు పిలుస్తాం. కృష్ణా నదిని ఆనుకుని రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలన్నది ప్రణాళిక అని మంత్రి వివరించారు. వైకాపా ప్రభుత్వం కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా నిధులను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది. పట్టణాల్లో తాగునీటి సరఫరా కోసం అమృత్ పథకంలో కేంద్రం ఇచ్చిన రూ.8500 కోట్లను గత ప్రభుత్వం ఖర్చు చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులను ఇవ్వకపోవడమే దీనికి కారణం. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు 2019 ఫిబ్రవరిలో తాగునీటి ప్రాజెక్టుల పనులకు రూ.5350 కోట్లు మంజూరు చేస్తే రాష్ట్ర వాటా నిధులివ్వని కారణంగా ప్రాజెక్టు నిలిచిపోయింది. స్వచ్ఛభారత్ కార్యక్రమాలకు కేంద్రం ఇచ్చిన రూ.2800 కోట్లనూ ఖర్చు చేయలేదు. ఇందుకు తగిన ఆర్థిక ప్రణాళిక లేకపోవడమే కారణం.

ఇలాంటి అనేక సమస్య లను అధిగమిస్తూ ఇప్పుడిప్పుడే ముందడుగు వేస్తున్నాం అని మంత్రి నారాయణ పేర్కొన్నారు.


BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి:

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?W0UB2QG9WU పై క్లిక్ చేయాలి:

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి:

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(12-03-25) అనంత్‌పూర్ - సుభాష్ రోడ్; PGA7SGL10282885, 0360054, 0370730, 0412761, 0480079. భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL10215646. చీరాల - సంత బజార్; PEJ9SGL10184632, 0268485, 0401066, 0410730, 0431394, 0427272, 0528263, 0557069, 0556860. కడప-భాగ్యనగర్ కాలనీ; PGA9SGL10488809, 0540537, 0545372. ఏలూరు - వసంత్ మహల్ స్ట్రీట్; PEG8SGL10216137, 0396289, 0398482, 0560123. గుడివాడ - బీజీఎల్; P563SGL6282590. (13-03-25) గూడూర్; P5N7SGL8708895, 0079215, 0115490. గుంటూర్ - కొత్తపేట; P73FSGL10335734, 0460790, 0480681. హిందూపూర్-ధన లక్ష్మీ రోడ్; PEG4SGL10207154, 0253940, 0308652, 0411909, 0428412, 0519042, 0525968, 0526339, 0553392, 0555003. జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PGH1SGL10295905, 0347269, 0417880. కాకినాడ-జగన్నాయిక్‌పూర్; PBW1SGL10203987, 0240957, 0340843, 0354079, 0419641, 0414057, 0413653, 0414298. కాశీబుగ్గ-కేటీ రోడ్; PEG5SGL10201668, 0337624, 0434212. కర్నూల్-గాంధీ నగర్; PBW2SGL10198406, 0282720, 0280877, 0281656. మదనపల్లె- ఎన్‌టీఆర్ సర్కిల్; PEG6SGL10229085, 0239838, 0370495, 0431578, 0519063, 0520506, 0547574, 0558759. (17-03-25) అమలాపురం - మైన్ రోడ్; PGC2SGL10220503, 0272123, 0367030, 0368634, 0487927, 0552572, 0552750, 0554565. మార్కాపూర్; PW03SGL7268576, 7966954, 8225183, 8225849, 9507524, 0538873. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PEO1SGL10199345, 0230484, 0255804, 0275704, 0302322, 0307915, 0364666, 0385305, 0446736, 0445739, 0461885, 0472705, 0487715, 0554041. నరసారావుపేట్-అరుండేల్‌పేట్; PEO2SGL10186327, 0204725, 0214921, 0278708, 0320048, 0347219, 0359267, 0411520, 0411889. నెల్లూర్ - బీజీఎల్; P468SGL10146392, 0231924, 0381956, 0532865. నెల్లూర్ - కనకమహల్ సెంటర్; P19ISGL10373588. నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL10192751, 0284552, 0368779, 0416774. నెల్లూర్-వేదయపాలెం; PXB5SGL10198306, 0464417, 0464819, 0475656, 0486964, 0542672, 0547150. ఒంగోలె అద్దంకి-బస్ స్టాండ్ సెంటర్; P564SGL7791828, 0346682, 0372603, 0444301, 0541966, 0557745. (18-03-25) పీలేరు - కడప రోడ్; PEG3SGL10269024, 0269395, 0412603, 0447997, 0472342, 0471839. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL10201128, 0228444, 0538229. రాజమండ్రి - దేవీ చౌక్; PBW3SGL10244934, 0410669, 0544618, 0544942. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL10242647, 0242403, 0268940, 0277924, 0277709, 0307583, 0345980, 0371518, 0366524, 0381789, 0432866, 0430321, 0445660, 0461188, 0461992, 0476878, 0513987, 0513814, 0541655. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL10258530, 0365452, 0431123, 0443212, 0451656, 0448290, 0462477. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PGC6SGL10192843, 0257017, 0285045, 0291016, 0372938, 0368874, 0486969, 0513047. శృంగవరపు-కోట; PBW6SGL10220464, 0319937, 0341006, 0370462, 0400426, 0434228, 0561429, 0552969, 0561305. సుళ్ళూర్‌పేట-పాండు రంగ స్ట్రీట్; PBW7SGL10191986, 0202356, 0386720, 0387315, 0474056, 0531235. (19-03-25) తాడిపత్రి-యల్లనూర్ రోడ్; PBW8SGL10192427, 0213696, 0213139, 0253699, 0283795, 0283973, 0292897, 0369767, 0410250, 0429659, 0429560, 0430973, 0431652, 0515212, 0517945, 0526401, 0537699, 0553500. తెనాలి-గాంధి చౌక్; PEK2SGL10343255, 0448339, 0538471. తిరుపతి-బైరాగి పట్టెడ; PMB8SGL10541814. తిరుపతి - బీజీఎల్; P442SGL10283897, 0359168, 0359621, 0352226. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL10513436. తుణి-సినిమా రోడ్; PBW9SGL10205227, 0266513, 0436935, 0554562. విజయవాడ-అజిత్ సింహ్ నగర్; PLB9SGL10204714, 0213201, 0409783, 0457630. విజయవాడ-భవానీపురం; PMB1SGL10188481, 0271630. (20-03-25) విజయవాడ-చిట్టి నగర్; PMB3SGL10278272, 0320050, 0414095, 0479831, 0486287. విజయవాడ-ఎలూరు రోడ్; PMB2SGL10188854, 0430630, 0449321. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL10411928, 0412195. విజయవాడ - గురునానక్ కాలోనీ; PGH4SGL10002493, 0427736, 0450903. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL10199052, 0217513, 0291191, 0302759, 0532269. విజయవాడ-మొఘల్‌రాజ్‌పురం; PGA8SGL10199186, 0239722, 0280334, 0280740, 0446813, 0494493. విజయవాడ-సత్యనారాయణపురం; PMB4SGL10288697, 0337053, 0374385, 0400360, 0417357, 0517657. వైజాగ్-అక్కయ్యపాలెం; PI90SGL10288570. (21-03-25) వైజాగ్ - బీజీఎల్; P408SGL10218107, 0229382, 0351446, 0369679, 0381423, 0395420, 0451240, 0446963, 0476141, 0478629, 0474803, 0559242. వైజాగ్ - డాబాగార్డెన్స్; PI55SGL10188060, 0228985, 0386011. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL10192351, 0397597, 0417404, 0489673. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL10191874, 0333341. వైజాగ్-హెచ్‌బీ కాలనీ; PI58SGL10305264, 0477858. వైజాగ్-కంచర పాలెం; PI54SGL10205950, 0238628, 0264449, 0355747, 0392282, 0416868, 0431428. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL10244103, 0303093, 0358796, 0359877, 0366568. వైజాగ్-మధురవాడ; PI93SGL10292340, 0447378, 0463456, 0475724, 0478971, 0474183, 0520426, 0520300, 0552104. (22-03-25) అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL10278378, 0332769, 0491647, 0540256. వైజాగ్ - మర్రిపాలెం; PI94SGL10245986, 0245573, 0428181, 0481504, 0481731. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL10192519, 0281481, 0333304, 0351896, 0364638. వైజాగ్-పాత గాజువాక; PB47SGL10197977, 0334238, 0335924, 0426324, 0450275, 0460164, 0459743, 0554120. వైజాగ్-పెద్దవాల్తేర్; PI56SGL10373848, 0514212, 0540009, 0539818. వైజాగ్ - పెందుర్తి; PI92SGL10214446, 0257481, 0255045, 0270755, 0379983, 0444986, 0461957, 0462248, 0473546, 0488159, 0488550, 0488419, 0488249, 0488312, 0543213, 0543025, 0560153, 0553180. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL10276590, 0481367, 0530762. విజయనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; PBX1SGL10183914, 0205396, 0207608, 0322362, 0322642, 0410105, 0437655, 0473517, 0526631, 0560702. విజయనగరం - ఎంజీ రోడ్; PCZ4SGL10228190, 0256973, 0264737, 0386304, 0435145, 0435801.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఎస్‌ఎల్‌బిసి సొరంగం తవ్వడంతో నిధులు, నిండు ప్రాణాలు వృధాకావొద్దు. శ్రీశైలం జలాశయంలో గరిష్ఠంగా 885అడుగుల నీరు నిలువుకొనే సామర్థ్యం ఉంటుంది. 215.8 టిఎంసిల గరిష్ఠంగా నీటిని నిల్వ చేసుకోవచ్చు .శ్రీశైలం నుంచి ఎపి ఇప్పటికే అత్యధికంగా రోజుకు 8టిఎంసిలు డ్రాచేసే మౌళికవసతులు నిర్మించుకొంది,.శ్రీశైలం ప్రాజెక్టుకు నాలుగు కి.మి దూరంలో 854 అడుగులకు నీరు చేరితే ఎస్‌ఎల్‌బిసి టన్నెల్‌లోకి నీరు వస్తుంది. శ్రీశైలం రిజర్వాయర్‌కు 798అడుగుల నీరుచేరితే చాలు రాయలసీమ ఎత్తిపోత పథకం ద్వారా హంద్రీనీవాకు రాయసీమకు నీటిని తీసుకొని పోవచ్చును. అదిపోతే శ్రీశైలంలో 802అడుగులవరకు నీరురాగానే ముచ్చుమర్రినుంచి నీటిని తరలించుకొని పోయే అవకాశం ఉంది.ఈ రెండు కైలాసం పాములు దాటితే 841అడుగుల




వరకు నీరు శ్రీశైలంలోకి చేరితే కైలాసంలోని పెద్దపాము వలే మూడోది పోతిరెడ్డిపాడు ఉంటుంది. పోతిరెడ్డి పాడు నుంచి రోజుకు ఆరుటిఎంసిలు తరలించుకొని పోయే మౌళిక వసుతుఉన్నాయి. బనకచర్లనుంచి ఇక చంద్రబాబు ప్రతిపాదనలు కార్యరూపం దాల్చితే 854అడుగుఎత్తులో శ్రీశైలంలోకి వస్తే ప్రస్తుతం కడుతున్నా ఎస్‌ఎల్‌బిసి సొరంగంలోకి నీరు గ్రావిటీద్వారా నల్లగొండకు తరలించే అవకాశం ఉంది. ఇంత వ్యయప్రయా సలతో కట్టే ఈ ఎస్‌ఎల్‌బిసిసొరంగం ఇచ్చే ఆయకట్టు లేదు.ఆల్‌రడీ పులిచింతలతోకొంత ఎస్సారెస్పీ స్టెజ్-2,కాళేశ్వరం,దేవాదులతో తడిచిన భూములకు స్థిరీకరణ చేయడం కోసమే.

# ప్రాణాలతో చెలగాటం ఎస్‌ఎల్‌బిసి ప్రాజెక్టు!

**భాగ్యనగర్ భాస్కర్‌కుమార్**

'జీవితమే ఒక వైకుంఠపాళి ... ఎగరేసే నిచ్చనలే కాదు పడదోసే పాములు ఉంటాయి" సినారే అన్నట్లు ఎస్‌ఎల్‌బిసి సొరంగ తవ్వకపు పనులు ఆది నుంచి విష వలయాలను చేధించలేక దశాబ్దాలుగా నత్తలకు నడకనేర్పుతూ కొనసాగుతోంది. ఒక అడుగు ముందుకు పడుతోందనే సమయంలో పెద్ద అవాంతరం వచ్చిపడుతోన్నది. తాజాగా షీర్‌జోన్‌లో తవ్వకాల కారణంగా సొరంగం కుప్పకూలి ఎనిమిది మంది కార్మికులు, ఇంజినీర్లు ఫిబ్రవరి 22ఉదయం గల్లంతైనారు. దుర్ఘటన జరిగి ఆరురోజుల వరకు ఎన్‌ఆర్‌ఎఫ్, ఇండియన్ మెరైన్ కమాండోలతోపాటు త్రివిధ దళాలకు చెందినవారు అనేకమంది విపత్తు రక్షణ దాళాలు పరిశ్రమిస్తున్నా గల్లంతైనవారి ఆచూకి తెలియక సర్వత్రా అనిశ్చితి ఆవరించింది. పంజాబ్ నుంచి గల్లంతైన ఇంజినీరు గురుప్రీత్ సింగ్ కుటుంబ సభ్యులతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన గల్లంతైన కుటుంబ సభ్యులు ప్రమాదస్థలికి చేరుకొని "మా వాళ్ళు ఎప్పుడు వస్తారని కన్నీళ్లతో అధికారుల వద్దకు వెళ్ళి ఆరా తీస్తున్న దయనీయ పరిస్థితి నెలకొంది. మరోవైపు ఎస్‌ఎల్‌బిసి దుర్ఘటనను అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్‌ఎస్ శవరాజకీయంకు వాడుకొంటున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఈప్రమాదం బిఆర్‌ఎస్ వైఫల్యంగా వర్ణించడంతోపాటు ఇటీవల అనుమానస్పద చావులు సంభవిస్తున్నాయని వ్యాఖ్యలు చేయడంతో రెస్క్యూ ఆపరేషన్ రాజకీయాల వైరుధ్యాలకు ఆజ్యంపోసింది. దీనికి ప్రతిగా హారీష్‌రావు సంఘటన స్థలంకు మందిమార్భలంతో వెళ్ళారు.పోలీసులు ఆయనను అడ్డుకోవడంతో భైఠాయించి నిరసన తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, టూరిజం శాఖ నాగర్‌కర్నూల్ జిల్లా వాస్తవ్యుడు జూపల్లి కృష్ణారావు అక్కడకు చేరుకొని సహాయక చర్యలను పరిశీలిస్తున్నారు. జూపల్లి కృష్ణారావు తన వయస్సును కూడా లెక్కచేయకుండా టన్నెల్‌లోకి వెళ్ళి దాదాపు 10కి.మిలోపలికి వెళ్ళి రెస్క్యూటీమ్‌కు నైతిక బలం మద్దతు ఇచ్చే ప్రయత్నంచేశారు. ప్రమాదం జరిగిన ఆరు రోజులకు మొత్తానికి శుక్రవారం ఎస్‌ఎల్‌బిసి టన్నెల్‌లో ఎనిమిది మంది చిక్కుకున్న ప్రదేశాన్ని గుర్తించారు. రేడియోతరంగాల ద్వారాకార్మికులు చిక్కుకున్న ప్రదేశాన్ని గుర్తించి గల్లంతైనవారి కోసం తవ్వకాలు చేపట్టారు. గురువారం టన్నెల్‌బోర్ మిషన్ చివరివరకు చేరుకొన్నరెస్క్యూ బృందాలు టిబిఎం విభాగాలను తొలగించడం మొదలుపెట్టారు. దేశంలోని ప్రముఖ పదకొండు విభాగాలకు రెస్క్యూ బృందాలు సింగరేణి కార్మికులు ప్రాణాలకు తెగించి పనతి చేస్తున్నారు.130మీటర్ల నిడివి కలిగిన టిబిఎం చేరుకోవడానికి రెస్క్యూ బృందాలు పెద్దఎత్తునకష్టపడాల్సి వచ్చింది. బురదలో





కాలు కదపలేని స్థితిలోబరువైన యంత్రాలతో వారు సహాయక చర్యలు చేపట్టేందుకు కఠిన పరీక్షలను ఎదుర్కొన్నారు. సొరంగం పనులను పరిశీలనకు వెళ్లిన మంత్రి మండలి సభ్యులు అక్కడి పరిస్థితులు జియాలోజికల్, జియోఫిజిక్ అంశాలపై కూడా నిపుణుల అభిప్రాయం స్వీకరిం చాల్సి ఉండాల్సింది. ఎస్‌ఎల్‌బిసి సొరంగం 43.931కి.మి తవ్వకాలు పూర్తిచేస్తే శ్రీశైలం రిజర్వాయర్‌నుంచి గ్రావిటి ద్వారా మిడ్‌దిండి రిజర్వాయర్‌వరకు నీటి వసతి కలుగుతోంది. శ్రీశైలం రిజర్వాయర్ దోమలపెంట ఇన్‌లెట్‌నుంచి ఒక టన్నెల్‌బోరింగ్ మిషన్ 13.93కిమి మన్నెవారి గూడెం నుంచి ఔట్‌లెట్ నుంచిమరొక టిబిఎం 20.43కి.మి సొరంగం తవ్వినారు. ఇంకా తవ్వాల్సింది.9.55 కిమి మాత్రమేఉంది. ఔట్‌లెట్ మిషన్ చెడిపోవడంతో రెండు సంవత్సరాలకు పైగా పనులు నిలిచిపోయాయి. ఆర్‌అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేకంగా అమెరికా రాబిన్‌సన్ కంపెనీకి వెళ్ళి ఔట్‌లెట్ తవ్వకాలు జరిపే చెడిపోయినటిబిఎం బేరింగ్‌లు త్వరగా ఇండియాకు వచ్చేలా అనేక ప్రయత్నాలు చేశారు. ఇన్‌లెట్ పనులు కూడా నిమిషాని 10వేల లీటర్ల బురద నీరు ఉబికి రావడంతో నిలిపివేశారు. గతంలోకూడా ఇలాగే షీర్‌జోన్ వస్తే ఆనాటి నీటిపారుదల శాఖమంత్రి హారీష్‌రావు కశ్మీర్‌నుంచి ఒక నిపుణుడి అభిప్రాయంతో సొరంగం తవ్వకాలను ప్రమాదరహితంగా ముందుకు నడిచేలా చేశారు. అప్పుడు కూడాచాలారోజులు పనులు నిలిచిపోయాయి. శ్రీశైలం కుడిగట్టున వెలిగొండ ప్రాజెక్టులో కూడా ఇలాంటి షీర్‌జోన్ ఎదురుకాగా అంతర్జాతీయ నిపుణులను సంప్రదించి ప్రమాద రహితంగా ఆంధ్ర పాలకులు పరిష్కరించారు. ఆ ప్రాజెక్టులో కూడా రెండు సొరంగాలు రెండు టిబిఎంలతో తవ్వినారు. అమెరికాకు చెందిన రాబిన్‌సన్ కంపెనీ టిబిఎంతో 21 కి.మి, జర్మనికి చెందిన టిబిఎంతో 20కి.మి నిడివితో తవ్విఇటీవలే పనులు విజయవంతంగా ఎపి పాలకులు ముగించారు. ఇన్ని అనుభవాలు నీటిపారుదల శాఖ ఇంజనీర్లకు కాంట్రాక్టు కంపె నీకి ఉన్నా షీర్‌జోన్ తేలికగా తీసుకొని ఏపరీక్షలు నిపుణుల అభిప్రాయాలుస్వీకరించకుండా శ్రీశైలం జలాశయంలో నీటినిల్వలు తగ్గడంతో జనవరి చివరివారంపనులు ఆరంభించేందుకు ట్రయల్ రన్‌చేశారు. అప్పుడుకూడా నీటి ఊటఉబికి వస్తున్న విషయం గుర్తించారు.ప్రభుత్వం ఎలాగైనాఎస్‌ఎల్‌బిసి సొరంగం పనులు వేగంగా చేయాలని సంకల్పంతో ఉండటంతో పనులను ఫిబ్రవరి మూడవ వారంలో మొదలుపెట్టారు. ఫిబ్రవరి 21శుక్రవారం విధులకు వెళ్ళి తిరిగివచ్చిన కార్మికులు లోపల లీకేజి ప్రమా దకరంగా ఉందని తోటి కార్మికులను హెచ్చరించారని తెలిసింది. దీనికి బయపడి కొంత మంది కార్మికులు పనులకు వెళ్ళ దానికి సంకోచించగా కాంట్రాక్టు సంస్థ ఒత్తిడిచేసి వారిని బలవంతంగా పంపారని కార్మికుల బంధువులు ఆరోపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మర్రిచెన్నారెడ్డి ఎస్‌ఎల్‌బిసి ద్వారా నల్లగొండజిల్లాకు సాగు తాగునీరు వసతి కల్పించాలని సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు తయారీకి నిపుణుల కమిటీ వేశారు. హైదరాబాద్ రాష్ట్రంలో నిజామ్‌రాజు సూచనల మేరకుఅలీనావాబ్‌జంగ్ ఏలేశ్వరం ప్రాజెక్టు కృష్ణానదిపై ప్రతిపాదించారు. హైదరాబాద్ స్టేట్ ఇండియన్‌యూనియన్‌లో విలీనంఅయ్యాక అత్యధిక ప్రయోజనం కలిగించే ఈ ప్రాజె క్టును నందికొండ వద్దకు మార్చినారు. దీనితో నల్లగొండ,జనగామ,ఖమ్మం వరకు పదిలక్షల ఎకరాలకు పారకంకలిగే ఏలేశ్వరం నాగార్జున సాగర్ ముంపుకు గురైంది. కృష్ణానది జడపిన్ను ఆకృతిలో వంక తిరిగాక కట్టడంతో ఆంధ్రప్రదేశ్‌కు లాభం కలిగింది. తెలంగాణ ప్రాంతానికి చెందిన నల్లగొండ ఖమ్మంకు ఐదులక్షల ఎకరాలకు పారకం వచ్చేలా కుదించబడ్డది. 1969 తెలంగాణ ఉద్యమం సందర్భంగా ఇదే పెద్దచర్చగామారింది.నాగార్జున సాగర్ కుడివైపు జవహర్‌కాలువకు 21లక్షల క్యూసెక్కుల నీరువిడుదలచేసే సామర్థ్యంతో ఆంధ్రపాలకులు నిర్మించారు. తెలంగాణకు వచ్చేఎడమ కాలువకు చిన్నవి మూడు తూములు పెట్టి 11లక్షలక్యూసెక్కుల నీటినితీసుకొచ్చే కాలువను తవ్వినారు. తెలంగాణ భూములు ఎత్తు పైఉండటంతో అసంతృప్తి చెందడంతో లిఫ్టులు పెడుతామని చెప్పి ఆంధ్రావైపు లిఫ్టులుపెట్టుకొన్నారు.రైతులు కట్టుకొన్న లిఫ్టులకు కరెంటుబిల్లువేశారు. వీటిని సవరించాలని చెన్నారెడ్డి సూచనల మేరకు డిపిఆర్ తయారుచేశారు. డిపిఆర్ వచ్చే సమయానికి ఆయన కుర్చీ నుంచి దిగిపోయారు. ఇక అంజయ్య 1982 ఎస్‌ఎల్‌బిసి జివోఇచ్చారు. ఎన్టీఆర్ టన్నెల్ కాదని పులిచింత ప్రాజెక్టు ప్రతిపాదన చేశారు. పులిచింతల ప్రాజెక్టు కట్టడంతో ఎస్‌ఎల్‌బిసి ప్రతిపాదన కాగితాలకు పరిమితమైంది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2004ఆగస్టులో నార్కెట్ పల్లి కామినేని గెస్ట్‌హౌజ్‌లో విలేఖరు సమావేశంలో టన్నెల్ బోరింగ్ మిషన్లతో సొరంగం తవ్వుతా మని ప్రకటించారు. 2005లో టెండర్ ప్రక టన ఇచ్చారు. చైనా కంపెనీ తక్కువ కోట్‌చేసినా జెపి కంపెనీకి బాక్రానంగళ్ ,సర్దార్‌సరోవర్ ప్రాజెక్టు అనుభవం ఉందనికట్టబెట్టారు.2008 లోపనులు మొదలుపెట్టగానే అవాంతరాలు వచ్చాయి. 2009 అక్టోబర్ నెలలో శ్రీశైలం వరదల్లో ఇన్‌లెట్‌వైపు ఉన్న టిబిఎం మునిగింది. 2011పనులు జరగలేదు.వైఎస్ నుంచి కిరణ్ కుమార్‌రెడ్డిహయాం వరకు ఈప్రాజెక్టు3300 కోట్లు ఖర్చుచేశారు. బిఆర్‌ఎస్‌హయాంలో 3900కోట్లు ఖర్చుచేశారు వైఎస్ హాయంలో 2008అంచనా వ్యయంతో మొదలైన ప్రాజెక్టు తాజాగా పూర్తిచేయడానికి రూ.4637కోట్లకు చేరింది. ●

రాష్ట్రం
తమిళనాడు

# తుట్టె కదిలింది!

**ఎ.వి.వి ప్రసాద్**

తేనెతుట్టె మళ్లీ కదులుతోంది. కొంత కాలానికొకసారి తమిళనాట ఇది సాధారణమే అయినా ఈ సారి మాత్రం అసాధారణ రీతిలో కదులుతున్నట్లుగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి స్టాలిన్ ఇటీవల పదే పదే చెబుతున్నమాట త్రిభాషా సూత్రాన్ని తాము అంగీకరించబోమనీ,ద్విభాషావిధానానికే కట్టుబడి ఉంటామనీ అంటున్నారు. అది మొదటినుంచి డిఎంకె విధానంలోభాగమే.తమిళనాట ద్రవిడపార్టీలన్నీ అదే విధానాన్ని అనుసరిస్తున్నాయి. అన్నాడిఎంకె పార్టీ కూడా గతంలో ఇదే బాటపట్టింది. అయితే బిజెపితో చేతులు కలిపినప్పుడు మాత్రం నిశ్శబ్దంగాఉన్నా, తర్వాత హిందీ వ్యతిరేక విధానమే అనుసరించేది.అయితే ఇక్కడ గమనించవలసిన విషయంఒకటి ఉంది. దక్షిణాదిలో తమిళమే అతిప్రాచీన భాష అనీ, ఆ తర్వాతే మిగిలిన భాషలన్నీ అభివృద్ధి చెందాయనీ, హిందీ కూడా అటువంటిదేననీ, ఉత్తరాది పార్టీలు అక్కడిభాషలను తమపైరుద్దితే సహించబోమనీ హెచ్చరికలు చేయడం కూడా డిఎంకె పార్టీకి అలవాటైనదే. ఇప్పుడిక ఎన్నికలు దగ్గర కొస్తున్నాయి గనుక 'బ్యాలట్ భాష' ఉపయోగించడం మొదలు పెట్టిందనిపిస్తుంది.స్టాలిన్ కేంద్ర వ్యతిరేక విధానంలో భాగంగా మళ్లీ భాషా వాదాన్ని లేవనెత్తడం తమకు పదివేల కోట్లుఇచ్చినా త్రిభాషాసూత్రం అంతర్భాగంగా ఉన్న 'ఎన్ఐపి'(కొత్త జాతీయ విద్యావిధానం)అమలు చేయబోమని చెప్పడం చూస్తుంటే నిజంగానే యుద్ధానికి సిద్ధమవుతున్నట్లుగా కనిపిస్తోంది.తన వాదానికి సమర్థనగా ఆయన మరికొన్నిఅంశాలుకూడా లేవనెత్తుతున్నారు.వాటిలో ముఖ్యమైనది హిందీ వల్ల దేశంలో చాలాభాషలు అంతరించిపోతున్నాయనే అంశం. హిందీ వ్యతిరేకతతోపాటు సంస్కృతాన్ని వ్యతిరేకించడంకూడా వారివాదంలో అంతర్భాగం. ప్రత్యేకంగా 'ద్రవిడ వేదం' ద్రవిడ సంస్కృతి అనేపేర్లతో ప్రత్యేక ద్రావిడ భాషావిధానం ప్రకటించి దేశభాషలందు తమిళం ఒకటిగా గాక, ప్రత్యేక స్వయం ప్రతిపత్తి కలిగిన భాషగా ప్రకటించాలన్నది కూడాచాలా కాలంనుంచితమిళ పార్టీలవాదంగా సాగుతోంది.పెరియార్, అన్నాదురైల కాలం నుంచి తొలుత ద్రవిడకజగం పార్టీ కాలం నుంచి ఈవాదం ఆరంభమైనా, కరుణానిధి నాయకత్వంలోడిఎంకె (ద్రవిడ మున్నేట్ర కజగం)ఆరంభమైనప్పటి నుంచి ఊపందుకొంది. ఎమ్జిఆర్ నాయకత్వంలోని అన్నాడిఎంకె, తర్వాత జయలలిత పాలనలో కూడా హిందీ వ్యతిరేకత కొనసాగింది.అయితేజయలలిత హయాంలో అన్నాడిఎంకె కొన్ని'పట్టువిడుపులు'ప్రదర్శించింది. ప్రాంతీయ పార్టీల ఆధిక్యత కొనసాగడంతోహిందీ వ్యతిరేకోద్యమం కూడా చల్లారకుండానే సాగుతోంది. ఎన్నికలు వచ్చినప్రతిసారి అదొక కీలకాంశంగాకూడా మారుతోంది.


స్టాలిన్

తమిళ సంస్కృతిని నాశనం చేయడానికి ప్రయత్నించి హిందీ,సంస్కృతం భాషలను రుద్దడానికి ఎవరు ప్రయత్నించినాతాము తిప్పికొడతామనీ, తమిళ గడ్డపై మరోసంస్కృతికి, మరోభాషకు తావులేదనీ బాహాటంగానే స్టాలిన్ అంటున్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ మరికొన్ని రాష్ట్రాలలో మాట్లాడే ప్రాంతీయ భాషలైన మైథిలి, బ్రజ, అవధివంటి దాదాపు 25 భాషలు హిందీని రుద్దడంవల్ల అంతరించిపోయాయనీ, తమిళానికి అటువంటి గతిపట్ట నీయబోమనీ ఆయన ప్రకటిస్తున్నారు.నిజానికి ఆరేడు దశాబ్దాల క్రితం ద్రవిడ భాషోద్యమం మొదలవడానికి వెనుకగల పరిస్థితులువేరు, ఇప్పుడున్న పరిస్థితులు వేరు.హిందీ నేర్చుకొన్నంత మాత్రాన ఇతరభాషలు అంతరించిపోతాయనడం వితండ వాదంగానే అనిపిస్తుంది. మారుతున్న కాలానుగుణంగా, విద్యావసరాలు విస్తరిస్తున్న కారణంగా ఎన్నో కొత్తదారులలోకి వెళ్లవలసివస్తుంది. పూర్వ కాలం అనుకొనే బి.సి అయిదారువేల యేళ్లకింద ఉన్న ప్రాకృతం దగ్గరభారతీయ భాషావైభవం ఆగిపోలేదుకదా! ప్రాకృతాన్ని సంస్కరించిసంస్కృతం వ్యాప్తిచెందింది. ఆతర్వాత ఎన్నో ప్రాంతీయ భాషలు ఉద్భవించాయి. కొన్నియాసలు భాషలుగా మారాయి. కొన్ని భాషలు యాసలుగా మారి కాలక్రమంలో కనుమరుగయ్యాయి. దానంతటికి ప్రధాన కారణం మారుతున్న వైజ్ఞానిక అవసరాలుమాత్రమే.కంప్యూటర్లు వచ్చిన తరువాతవాటికి అనుగుణంగా అన్ని భాషలలో చాలా మార్పులు వచ్చాయి.తెలుగులోను అటువంటి పరిణామాలు కనిపిస్తాయి.అది వేరేఅంశం. కానీ హిందీని రుద్దడంవల్ల ప్రాంతీయ భాషలు అంతరించిపోతున్నాయనడమే విడ్డూరంగా కనిపిస్తుంది. సంస్కృతంతోపాటు తమిళం, తెలుగు,కన్నడం, ఒరియాతో కలిపి ఇప్పటికి ఐదుభాషలకు ప్రాచీనభాషహోదా లభించింది. వాటిలో మూడు దక్షిణాది భాషలే కావడం గమనించవలసిన అంశం. ఆ మూడింటిలో తమిళానికి తొలుత లభించింది. తెలుగుకు రాకుండా చేయాలని అప్పట్లో కొందరు తమిళ నేతలు ఎంతో ప్రయత్నించారని కూడా గతంలో చాలాసార్లు వినిపించింది. అలా ఏం జరిగినా తెలుగు తట్టుకొని నిలబడింది. అయినా ద్రవిడ పార్టీలనేతల అక్కసువల్ల జనాభాపరంగాఆధిక్యం ఉన్నా తమిళనాడులోని పలుప్రాంతాల్లో తెలుగువారు రెండు,మూడవ స్థానాల్లోనే మిగిలిపోయారు. తెలుగువారికి రావలసిన ఎన్నో ప్రయోజనాలను తమిళనేతలు సాధించారని కూడాఅంటారు. అప్పుడు వారికిలేని నొప్పికేంద్రప్రభుత్వంత్రిభాషాసూత్రాన్ని అమలుచేయడంలో కనిపించడమేవిచిత్రంగా అనిపిస్తుంది. ప్రజలను రెచ్చగొట్టేవిధానం గాక, నిజంగా ప్రయోజనం కలిగించే విధానాలు అవసరం. త్రిభాషా సూత్రాన్ని నిరసిస్తూ బిజెపి నాయకురాలు,నటిరంజన గతవారంపార్టీకి రాజీనామా చేయడం కూడా కొంతసంచలనం కలిగించింది. త్రిభాషాసూత్రాన్ని ప్రతిపాదించిందిబిజెపి కాదు. 1948-49 నుంచే ఉన్న ప్రతిపాదనను 1968నుంచి అధికారికంగా అమలుచేసే యత్నాలు ఆరంభించారు. ఆ మూడు భాషల్లో కూడా రెండుస్థానిక భాషలుండవచ్చన్నారు. అటువంటప్పుడు తగవులెందుకు? వాస్తవాలను వక్రీకరించకూడదు కదా!అనవసరంగా తుట్టెను కదలించడం వల్ల ఎవరికినష్టంకలుగుతుందోఆలోచించుకోవాలి. ఎన్నికలొస్తున్నాయి కదాఅని అనవసరయుద్ధం చేయడం మంచిదికాదేమో!నేతలుఆలోచించాలి. ●

దేశం
బంగ్లాదేశ్

# సైనిక తిరుగుబాటు!

**గన్ని మోహన్**

అంతర్గత సంక్షోభంతో అట్టుడికిపోతున్న బంగ్లాదేశ్‌లో రానురాను అంతర్యుద్ధాలు పెరిగిపోతున్నాయి. గత ఏడాది విద్యార్థులు రిజర్వేషన్ ఉద్యమం పేరుతో నాటిప్రధాని షేక్ హసీనాను గద్దెదించడం, ఆపై హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న వైనం తెలిసిందే. ఇప్పుడు బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వ పాలనపై విసిగిపోయారో ఏమోకాని కొత్తగా విద్యార్థి సంఘాలు పుట్టుకొస్తున్నాయి. గణతంత్ర ఛాత్రసంఘ్‌సద్ పేరిట కొత్తసంఘం వచ్చింది. ఒకప్పుడు ఈ ఉద్యమానికి నాయకత్వం వహించిన నేతలు ఇప్పుడు తాత్కాలిక ప్రభుత్వ సారథి యూనస్ కేబినెట్‌లో మంత్రి పదవిలో ఉన్న సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్‌లో ప్రభుత్వం కూలిపోవడానికి అమెరికా కారణమని హసీనా ఆరోపిస్తుంటే మరోవైపు పాకిస్థాన్ ప్రత్యక్ష పరోక్ష మద్దతుతోనే విద్యార్థి సంఘాలను రెచ్చగొట్టిందన్నది సమాచారం. కేవలం భారత్‌కు సానుకూలంగా వ్యవహరించారన్న నెపంతోనే హసీనాపై రాజకీయ పోరాటానికి దిగారు. వీటన్నింటి పరిణామాల కంటే తాజాగా బంగ్లా ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ఉజ్‌జమాన్ చేసిన వ్యాఖ్యలు బంగ్లాలో సైనిక తిరుగుబాటు తప్పదన్న సంకేతాలు ఇస్తున్నాయి. దేశంలో సామాజిక ఆర్థిక సంక్షోభానికి కారణం మనమేనని ఆయన అన్నారు. ఇప్పుడు పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని, పౌరులు నిరంతరం ఒకరినొకరు దూషించుకోవడంలో ఉన్నారన్నారు. సాయుధ దళాల కార్యక్రమంలో పాల్గొని ఆయన చేసిన ప్రసంగం ఆసాంతం చూస్తుంటే సైనిక తిరుగుబాటు అనివార్యం అవుతున్నదన్న భావన వ్యక్తం అవుతోంది. మనం చూస్తున్న అరాచకం మనమే సృష్టించుకున్నదని పోలీసుల నిస్సహాయతకూడా ప్రమాదకరంగా మారిందని ఆయన అన్నారు. అన్ని స్థాయిల అధికారులు భయపడుతున్నారని వారి సహచరులు న్యాయపరమైన కేసులు ఎదు ర్కోవడం లేదా జైలుకు వెళ్లడం వంటివి జరిగి నందువల్లనే అధికార యంత్రాంగం మొత్తం భయం గుప్పిట్లో బతుకుతున్నదన్నారు. క్షీణించిన శాంతిభద్రతలు బంగ్లాదేశ్ సాయుధ దళాలపై బాధ్యతలు మరింతగా పెంచుతున్నాయని చేసిన వ్యాఖ్యలు బంగ్లా ప్రభుత్వాన్ని సైన్యం స్వాధీనం చేసుకోక తప్పదన్నట్లుగా ఉన్నాయి. మరోపక్క భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనా కూడా తీవ్రస్థాయిలోనే స్పందిస్తున్నారు. తన కార్యకర్త లను హత్యలు చేస్తున్నారని, ప్రత్యేకించి అవామీ లీగ్ నేతలు,కేడర్ ఇళ్లను ధ్వంసం చేస్తున్నారని, తాను తిరిగి వచ్చి అంతకుఅంతా ప్రతీకారం తీర్చుకుంటానని కూడా హెచ్చరికలు జారీచేసా రు. దీనితో బంగ్లాదేశ్‌లో ఇప్పుడు మరింత ఉద్రిక్తతలు పెరిగాయి. ఓవైపు ముస్లిం నేతలు కరుడు గట్టిన మతఛాందసవాదుల ఆధ్వర్యంలో హిందూ మైనార్టీలపై దాడులు, అణిచివేతలు యధేచ్ఛగా సాగిస్తున్నారు. ఈ క్రమంలో కేర్‌టేకర్ మహ్మద్ యూనస్ పాకిస్థాన్ ప్రధానమంత్రితో భేటీ కావడం సరి హద్దు సమ స్యలపై చర్చలు జరపడం వంటివి కూడా భారత్‌కు ఆందోళన కలిగించే పరిణామా లు. ఆ రోజు హసీనా గద్దెదిగడానికి కారణమైన విద్యార్థినేత కూడా పాకిస్థాన్ ఐఎస్ఐ ఛీఫ్‌తో సమావేశం కావడం భవిష్యత్తులో ఎదురయ్యే తీవ్రస్థాయి పరిణామాలను సూచించింది వీట న్నింటినీ పరిగణనలోనికి తీసుకునే ఆర్మీ చీఫ్ వకార్ తీవ్రస్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తం చేసారు. గడచిన ఏడెనిమిది నెలలుగా దేశానికి అపారమైన నష్టం జరిగిందని, ఇకనైనా ఒక్కటిగా వెళ్లాలని, నాయకులు ఒకరి నొకరు నిందించుకోవడంలో బిజీగా ఉండటంతో దుండగులు, ఉగ్రవాదులు, చట్టవ్యతిరేక శక్తులు అనుకూలంగా తీసుకుని పేట్రేగిపోతారని హెచ్చరించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వారు దేనినైనా తప్పించుకోగలమని నమ్ముతున్నారని బంగ్లా ఆర్మీ చీఫ్ హెచ్చరించారు. అలాగే షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూల్చివేసిన విద్యార్థుల నేతృత్వంలోని విప్లవం ప్రయోజనాలు కూడా ప్రమాదంలో పడుతున్నాయని జనరల్ జమాన్ అన్నారు. గత ఏడాది ఆగస్టులో హసీనా రాజీనామా చేసి భారత్‌కు పరారయిన తర్వాత ఆర్మీచీఫ్‌గా జనరల్ వకార్ ఉజ్ జమాన్ బాధ్యతలు చేపట్టారు. నోబెల్ గ్రహీత మహ్మద్ యూనస్ ఆధ్వర్యంలో కేర్‌టేకర్ ప్రభుత్వం వచ్చినా అక్కడ శాంతి మాత్రం నెలకొనలేదు. ఈ నేపథ్యంలో ఆర్మీచీఫ్ వకార్ చేసిన వ్యాఖ్యలు ఆలోచింప చేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న అశాంతి, అస్థిరతను కట్టడి చేయాలంటే ప్రభుత్వాన్ని ఆర్మీ హస్తగతం చేసుకోవడం ఒక్కటే మార్గం అన్నట్లుగా ఉన్నాయి. ఇప్పటికే భారత్‌కు పొరుగుననే ఉన్న మయన్మార్‌లో కొనసాగుతున్న అణిచివేత, సైనికపాలన ఏరకంగా సాగుతుందో మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఆ దేశ సైనిక చీఫ్ మిన్‌ఆంగ్‌హ్లైయింగ్ ఆధ్వర్యంలో జరిగిన మయన్మార్ తిరుగుబాటు ప్రజాస్వామ్య హక్కులవాది ఆంగ్‌సాంగ్ సూకీని జైలుపాలు చేసింది. మంత్రులందరూ పారిపోవడమో లేక కటకటాల వెనక్కిపోవడమో జరిగింది. ఎక్కడ నిరసనలు కనిపించినా అత్యంత కఠినంగా అణిచివేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి హెచ్చరించినా కూడా మయన్మార్ ఆర్మీ చీఫ్ వైఖరి మారలేదు. ఇప్పుడు బంగ్లాదేశ్ పరిస్థితి కూడా చూస్తుంటే అదే దారిలో వెళ తున్నట్లుగా ఉంది. మరోపక్క ఈ ఏడాది చివరిలో కానీ వచ్చే ఏడాది ప్రారంభంలో కానీ బంగ్లాదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇలాంటి అంతర్గత సంక్షోభ పరిస్థితుల్లో బంగ్లా దేశ్‌లో ఎన్నికలు జరుగుతాయని కూడా ఊహించ లేం. ఆర్మీ జనరల్ వకార్ ఉజ్‌జమాన్ చేసిన వ్యాఖ్యలు గమనిస్తుంటే సమీప భవిష్యత్తులో బంగ్లాదేశ్ పరిరక్షణకోసం పేరిట సైనిక తిరుగు బాటు తప్పదన్న సంకేతాలు బలంగా వెలువడు తున్నాయి. ఈలోపు రాజకీయ పార్టీలు ఏక తాటిపైకి రాకుంటే ప్రజాస్వామ్య వ్యవస్థ అనేది ఇక ఆదేశంలో మనం ఎప్పటికీ చూడలేం అన్నది నగ్నసత్యం. ●


వకార్ ఉజ్ జమాన్

# జాబ్ క్యాలెండరు జాడ ఏదీ?

**శ్రవణ్ కుమార్**

మన దేశంలో మిగితా రాష్ట్రాలు భౌగోళికంగా ఏర్పడితే, తెలంగాణ ఒక భావోద్వేగ రాష్ట్రం. కదిలిస్తే ఇక్కడ అమర వీరుల తల్లుల కన్నీళ్లు కన్పిస్తాయి. నీళ్లు, నిధుల కోసం నాయకులు కొట్లాడితే కొలువులే కొలమానంగా తొలి నుండి తుది తెలంగాణ ఉద్యమంలో కొట్లాడింది విద్యార్థులే. తెలంగాణ వస్తే కోరుకున్న కొలువువస్తదని, గొప్పగా బతుకుతాం అని విద్యార్థులు తమ జీవితాలని లెక్కచేయకుండా, ప్రాణాలని పనంగా పెడితే ఆ త్యాగల పునాదులపై తెలంగాణ పురుడుపోసుకున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తొలి ఫలితం విద్యార్థులకే దక్కాలి. అది వారి హక్కు కూడా. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ విషయంలో నిరుద్యోగుల నిరాశనీ, ఆసంతృప్తినీ, ఆందోళనలనీ, తీవ్రతని, భయాన్ని, దయనియా స్థితిని అర్థంచేసుకోవాలి. ప్రజా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీనీ వెంటనే అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించి, యుద్ధ ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీ చేయాలనీ నిరుద్యోగులంతా ప్రజాప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో నిరుద్యోగులదే కీ రోల్‌అని ప్రభుత్వం ఏర్పాటు తర్వాతకూడా ప్రభుత్వంగుర్తించడం నిజంగా గొప్ప విషయం. ఇది నిరుద్యోగుల యొక్క గౌరవాన్ని పెంచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే మాది నిరుద్యోగుల ప్రభుత్వం అని, మా ప్రజా ప్రభుత్వం నిరుద్యోగుల బాధలు, సమస్యలు వినడానికి సిద్ధంగా ఉన్నదని ప్రకటించడం అంటే ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై సీరియస్‌గా ఉందనే విశ్వాసాన్ని నిరుద్యోగులకి కల్పించారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన 2లక్షలఉద్యోగాలు, జాబ్ క్యాలెండరు అనేది ఒక సంచలనం. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలని శరవేగంగా భర్తీచేసి కొత్త సంవత్సరంలో పకడ్బందిగ జాబ్ క్యాలెండరు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. బీజీపిఎస్సీ చైర్మన్ పదవీకాలం పూర్తి కాకముందే కొత్త చైర్మన్‌ని నియమించడం మంచి పరిణామం. కోచింగ్ సెంటర్ల దోపిడీనుండి గ్రామీణ పేద విద్యార్థులకి విముక్తి కల్పించి, తల్లిదండ్రులకి లక్షల రూపాయల కోచింగ్ ఫీజు భారం తగ్గించేలా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటుచేస్తాం అని గొప్పగా ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత జాబ్ క్యాలెండరు అమలుకు ముందే ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లనీ ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేతఖరీదైనా కోచింగ్‌ని ఉచితంగా అందిస్తాం అని,25,000 టీచర్ ఉద్యోగాలతో మెగా డిఎస్సీ,4000 రూపాయల నిరుద్యోగభృతి, పరీక్ష ఫీజులు వసూలు చేయమని, లైబ్రరీలని అభివృద్ధి చేస్తాం అని, పరీక్ష పరీక్షకి సమయం అంటూ అనేక హామీలని స్వయంగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం నిరుద్యోగులకి హామీ ఇచ్చింది.ఇగ కాంగ్రెస్ ప్రభుత్వంలో కొలువులపండగే అనుకున్నాం కానీ కొలువులు ఇవ్వకుండా కాంగ్రెస్‌ప్రభుత్వం నిరుద్యోగులని నిలువు,మోసం చేస్తున్నదని నిరుద్యోగులంతా తీవ్ర అగ్రహంతో ఉన్నారు. సంవత్సరం తిరిగేలోపే ఇచ్చిన హామీలని నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం నిరుద్యోగులని నమ్మించి మోసం చేసిందని నిరుద్యోగులంతా తీవ్రనిరాశ, నిస్పృహాలో ఉన్నారు. కొలువుల కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై కోటిఆశలు నిరుద్యోగులు పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తి అయింది. సంవత్సరం తిరిగేలోగా 2లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తాం అని కాంగ్రెస్ పెద్దలు గొప్పగా చెప్పారు. కానీ నేటికీ ఇచ్చింది కొంచెం ఆటుఇటుగా 12వేల ఉద్యోగాలు మాత్రమే అంటే కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన మొత్తం ఉద్యోగాలలో ఇది కేవలం 5 శాతం మాత్రమే ఇంకా 95శాతంఉద్యోగాలు భర్తీ ఎప్పుడు? ఉద్యోగాలు ఇచ్చింది కొంత కానీ కాంగ్రెస్ చెప్పుకునేది మాత్రం కొండంతే. కాంగ్రెస్ పార్టీ 2 లక్షల ఉద్యోగాలు దేవుడెరుగు, 12వేల ఉద్యోగాలు ఇచ్చి 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రభుత్వం చెప్పుకోవడం సమంజసం కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా 1.9లక్షల ఉద్యోగాలనీ ఎప్పుడు నింపుతుంది. ఎక్కడ ఆచిత్తశుద్ధి, కనీసం ఆ వైపు అడుగులు పడటం లేదు. మేడిపండు కథల 2లక్షల ఉద్యోగాల భర్తీ మారింది.మా ఉద్యోగాలు మాకు దక్కుతాయన్న




నమ్మకం రోజురోజుకి సన్నగిల్లుతున్నది. ఇచ్చిందిలేదు. జాబ్ క్యాలెండరు అమలు లేదు అయినా కాంగ్రెస్ నాయకులు పోటాపోటీగా జబ్ క్యాలెండరు కృతజ్ఞత సభలు ఎందుకు పెడుతున్నారో అర్థం కావడంలేదు. నిరుద్యోగులంటే నిరక్షరాస్యులు కాదు, చదువుకున్న వారిని కూడా సునాయసంగా మోసం చేస్తాం అంటే ఎలా?ఉద్యోగాల ఊసేలేదు, ఉద్యోగాలు నింపడంలో ఎక్కడ మీ కార్యాచరణ? స్వయానా కాంగ్రెస్ అగ్రనాయకుడైనా రాహుల్ గాంధీ అశోక్ నగర్ వచ్చి నిరుద్యోగుల బాధలని కళ్లారా చూసి చలించిపోయి రాహుల్‌గాంధీ ఇది నా గ్యారంటీఅని చెప్పిన జాబ్ క్యాలెండర్ ఎక్కడ? 2లక్షల ఉద్యోగాల భర్తీ ఎక్కడ? కనీసం పదవిలో ఉన్నప్పుడైనా ప్రభుత్వ పెద్దలు హుందాగా, గౌరవంగా మాట్లాడుతారని, ఇచ్చిన మాటకి కట్టుబడతారని అనుకున్నారు. కానీ రాజకీయాలనీ రోజురోజుకి దిగజార్చుతున్నారు. ప్రతిపక్షంలో ఉంటే ఎదో మంచోడిలా నటిస్తున్నారు, అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్ళ అసలు రంగు కన్పిస్తున్నది. ముఖ్యమంత్రి పదే పదే చెప్తున్నా 55,000 ఉద్యోగాల రికార్డు గురించి పరీక్ష రాసిన నిరుద్యోగులకి, పరీక్ష పెట్టిన ప్రభుత్వానికి తెలుసు కానీ సామాన్య ప్రజలకి తెలియదు. ఇదే వాళ్లబలం, పడిపడి రికార్డు స్థాయిలో ఉద్యోగాలని భర్తీ చేస్తున్నాం అని చెప్తూ ఇటు ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ, అటు జాబ్ క్యాలెండరు, 2లక్షల ఉద్యోగాలని తొక్కిపెడుతున్నారు. చివరికి అప్పులంటూ, వర్గీకరణ అంటూ కాలయాపన కావాలనే చేస్తున్నారని నిరుద్యోగులంతా ప్రభుత్వంపైమండి పడుతున్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో ఎస్సీ వర్గీకరణ అడ్డంకికాదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీవర్గీకరణ అమలు చేస్తాం అంటూనే జాబ్‌క్యాలెండరుని ఇటీవల విడుదలచేసింది. జాబ్ క్యాలెండరు అమలులో, ఉద్యోగాల భర్తీ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో రానిఅడ్డంకి తెలంగాణలో ఎందుకువస్తున్నదని ప్రభుత్వాన్ని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. నిరుద్యోగులంటే ఎందుకు ప్రభుత్వాలకి అంతనిర్లక్ష్యం? నిరుద్యోగులంటే అంత చిన్నచూపా. అవమానకరంగా అప్పులతో నిరుద్యోగుల జీవితాలని తీసిపడేయడం ఇది ఏ విధంగా ప్రజా ప్రభుత్వ గౌరవాన్నిపెంచుతుంది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే 2లక్షల ఉద్యోగాలని, జాబ్ క్యాలెండరు ద్వారా భర్తీ చేస్తుందని అనుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు 10యేండ్లు అధికారంలో లేదు, రాజకీయ నిరుద్యోగులుగా ఉన్నారు. తప్పకుండా వారికి నిరుద్యోగుల బాధలు తెలుసు కాబట్టి ఉద్యోగాల భర్తీనే ప్రధాన ఎజెండాగా ప్రజా ప్రభుత్వం శరవేగంగా కొలువుల భర్తీ చేయాలనీ నిరుద్యోగులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. అంతేకాని అప్పులతో నిరుద్యోగుల జీవితాలని ముడివేయడం నిజంగా బాధాకరం. ప్రస్తుతం ఉన్న అప్పులు గత ప్రభుత్వం చేసిన అప్పులే, అయినా అప్పటి ప్రభుత్వం మీద ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు అని ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు పోరాడారు కదా, కొట్లాడారు కదా? మేనిఫెస్టోలో పెట్టిన రెండు లక్షల ఉద్యోగాలని భర్తీచేసి ఆగమైన జీవితాలకి భరోసా ఇవ్వాలని నిరుద్యోగులుప్రార్థిస్తున్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రిటైర్మెంట్ వయస్సు పెంపు చేస్తున్నట్టు, ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఉద్యోగుల వయస వయస్సు పెంపు ప్రతిపాదనలని సిద్ధం చేయాలనీ స్వయంగా ముఖ్యమంత్రి ఆదేశించడనే వస్తున్న వార్తలతో నిరుద్యోగులలో తీవ్ర నిరాశనెలకొన్నది.కేవలం ఆర్థిక ఇబ్బందులు అనే కారణంతో ప్రభుత్వం రిటైర్ అయ్యే ఉద్యోగుల అన్ని రకాల బెనిఫిట్స్ చెల్లించకుండా తాత్కాలిక ఉపశమనం కోసం ఇలా ప్రభుత్వమే నిరుద్యోగుల ఉద్యోగ కలలని సమాధి చేస్తదని ఊహించలేదు.ఎప్పటికప్పుడు ఖాళీ అయ్యే ప్రతి ఉద్యోగాన్ని, ఖాళీ అయ్యేముందు రోజువరకే ఆ ఉద్యోగం భర్తీ అయ్యేలా ప్రభుత్వం కృషి చేయాలి. ప్రభుత్వ ఉద్యోగాలు పరిమితంగానే ఉంటాయి కాబట్టి ప్రభుత్వం ప్రయివేట్ ఉద్యోగాల భర్తీపై ప్రత్యేకంగా దృష్టిసారించాలి. తెలంగా బిడ్డలకి ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలకు ప్రభుత్వం రాయితీలని, ప్రోత్సహకాలని అందించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదే. నియామకాల కోసంకాబట్టి, ప్రయివేటు ఉద్యోగాలలో 75శాతం ఉద్యోగాలు స్థానికులకి దక్కేలా ప్రభుత్వం చట్టం తీసుకురావాలి. పరిశ్రమలకి కావాల్సింది నైపుణ్యం ఉన్న మానవ వనరులే కాబట్టి పరిశ్రమలకి అవసరమైన సాంకేతిక నైపుణ్యాలని ప్రభుత్వమే అందివ్వాలి. ప్రతిమండలంలో నైపుణ్య శిక్షణకేంద్రాలని ఏర్పాటుచేయాలి. పరిశ్రమలు కోరుకుంటున్న పారిశ్రామిక అవసరాలు తీర్చేలా విద్యావ్యవస్థని సమూలంగా మార్చాలి. ●

# భారత్ ధనికదేశంగా మారాలంటే..

## ఏడు సూత్రాలు ప్రతిపాదించిన ప్రపంచ బ్యాంకు

**న్యూఢిల్లీ, మార్చి 1:** భారత్ అత్యంతధనిక దేశంగా మారాలంటే ఆదేశ ఆర్థికవ్యవస్థ వేగంగా వృద్ధి పథంలోకి రావాల్సి ఉందని ప్రపంచ బ్యాంకు విశ్లేషించింది. ఆబ్యాంకు నివేదిక ప్రకారం 2047 నాటికి అధిక ఆదాయ దేశంగా మారాలంటే భారత్ ప్రతి ఏడాది సగటున 7.8శాతం వృద్ధిని సాధించాలి. ప్రస్తుతం ఇండియాలో తలసరి స్థూల జాతీయఆదాయం 2.22 లక్షలుగా ఉంది. ఈ స్థాయినుంచి తలసరి స్థూల జాతీయ ఆదాయం 17.48 లక్షలు అంటే ఎనిమిదిరెట్లు పెరిగితేనే 2047 నాటికి భారతదేశం అధిక ఆదాయ దేశంగా మారుతుందని అందుకోసం కొన్ని కీలక సూత్రాలు ఆచరించాలని ప్రపంచ బ్యాంకు వెల్లడించింది. దేశంలోకి కొత్తపెట్టుబడులు పెరగాలని, పరిశ్రమలు మరిన్ని నెలకొల్పాలని సూచించింది. ఉద్యోగావకాశాలు ఎక్కువ సృష్టించగలగాలని మరీ ముఖ్యంగా మౌలికవసతులను బలోపేతం చేయాలన్నారు. రోడ్లు, రైలు మార్గాలు, విమానాశ్రయాలు డిజిటల్‌కనెక్టివిటీ మెరుగుపరచడం వల్ల వ్యాపార వాతావరణం మెరుగవుతుంది. దీనితోపాటు విద్యా వ్యవస్థను ఆధునీకరించాలని సాంకేతిక నైపుణ్యాలపై ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించింది. పరిశోధన అభివృద్ధి రంగంలో పెట్టుబడులు పెరగాల్సి ఉందన్నారు. ప్రపంచం లోనే అత్యధిక జనాభా కలిగిన దేశం అయిన భారతదేశం 2032 నాటికి ఎగువ మధ్యతరగతి ఆదాయ దేశంగా మారుతుందని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. దేశంలో ఉన్న యువతశక్తిని సద్వి నియోగం చేసుకుని కొత్త ఉద్యోగావకాశాలను సృష్టించాలని కార్మిక నిబంధనలను సరళీకరించి మరింతమంది ప్రజలకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉత్పాదకతను పెంచేందుకు తయారీ రంగంబలోపేతం కావాలనిమేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్‌లాంటి కార్యక్రమాలు మరింతప్రోత్సహించాలని విదేశీ పెట్టుబడులు ఆకర్షించేందుకు వ్యాపార నిబంధనలు సరళీకరించాలని సూచించారు. ఇక భారత వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలని, కొత్త సాంకేతికతలను అందుబాటులోకి తీసుకురావాలని కర్షకులకు ఎక్కువ ఆదాయం వచ్చేలా వ్యవస్థనను మార్చాలని పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని క్లీన్‌ఎనర్జీ ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలన్నారు. ఈమార్గంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందితే 2047నాటికి ప్రపంచంలోనే పెద్ద ఆర్థిక శక్తిగా మారే అవకాశంఉందన్నారు. ప్రభుత్వ విధానాలు ప్రజల భాగస్వామ్యం పరిశ్రమల సహకారం ఉంటే భారత దేశాన్ని ధనికదేశంగా మార్చడం అసాధ్యం కాదని ప్రపంచబ్యాంకు విశ్లేషించింది.





# క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదు

## ట్రంప్‌తో జరిగిన వాగ్వాదంపై జెలెన్‌స్కీ

**కీవ్, మార్చి 1:** అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీల భేటీ నేపథ్యంలో ఇద్దరునేతల మధ్య మాటల యుద్ధం జరిగిన సంగతి తెలిసిందే. ఈ భేటీ తర్వాత జెలెన్‌స్కీ కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్‌నకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ ఘటనపై మాట్లాడారు. వైట్‌హౌస్‌లో జరిగిన ఘటనపై ట్రంప్‌నకు క్షమాపణ చెప్పే ఉద్దేశం ఉందా అని ఓ విలేకరి ప్రశ్నించారు. దీనికి జెలెన్‌స్కీ బదులిస్తూ 'అలాంటిలేదీ లేదు. నేను అధ్యక్షుడిని, అమెరికన్ ప్రజలను గౌరవిస్తాను. నేను ఏదో తప్పు చేశానని అనుకోవడం లేదు' అని అన్నారు. ఇది చాలా కఠినమైన పరిస్థితి అని, ఇందులో స్నేహం ఎక్కడ ఉందంటూ అమెరికాను ఉద్దేశించి అన్నారు. ఖనిజాల ఒప్పందం ఒక భద్రతా హామీ మాత్రమేనని స్పష్టం చేశారు. ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌ల మధ్య సంబంధంపైనా జెలెన్‌స్కీ స్పందించారు. ట్రంప్ తటస్థంగా ఉండాలని, తమవైపే ఉండాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఓవెల్ ఆఫీసులోని ఘర్షణ ఇరుపక్షాలకు మంచిది కాదన్నారు. రష్యాపై ఉన్న అభిప్రాయాన్ని తాను మార్చుకోలేనని స్పష్టం చేశారు.

రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందంతో పాటు కీవ్‌లోని అరుదైన ఖనిజాల తవ్వకం వంటి కీలక అంశాలపై మాట్లాడేందుకు ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీ అయ్యారు. భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా ఆయన ఒత్తిడి చేశారు. ట్రంప్, ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్‌లకు ఇది ఆగ్రహం తెప్పించింది. దీంతో ఇన్నాళ్లుగా సాయపడుతూ వస్తున్న దేశంతో మాట్లాడే పద్ధతి ఇది కాదని, ఇది అవమానకరంగా ఉందని ట్రంప్ ఖండించారు. ఇలాగైతే లాభం లేదని తేల్చి చెప్పేశారు. డిమాండ్ చేసే పరిస్థితుల్లో ఉక్రెయిన్ లేదంటూ మండిపడ్డారు. దీనికి జెలెన్‌స్కీ కూడా అంతే స్థాయిలో బదులిచ్చారు. తమ దేశంలో తాము ఉంటున్నామని, ఎవరికీ తలవంచే ప్రసక్తే లేదన్నారు. ఈ క్రమంలోనే ఇరువురు నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో జెలెన్‌స్కీ అమెరికాతో ఖనిజాల ఒప్పందంపై సంతకం చేయకుండానే అక్కడి నుంచి వెనుదిరిగారు.

# యుఎస్ ఎయిడ్ నిలిపివేతతో ట్రాన్స్‌జెండర్ల క్లినిక్‌లు మూత

## దాదాపు 5వేల మందికి అందని వైద్యసేవలు



**న్యూఢిల్లీ, మార్చి 1:** అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సాయం అందించే యూఎస్ ఎయిడ్ సేవలను నిలిపివేస్తున్నట్లు అమెరికా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రభావం భారత్‌పై పడిందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. యూఎస్ ఎయిడ్ నుంచి భారత్‌కు అందుతున్న సాయం నిలిచిపోవడంతో దేశంలో ట్రాన్స్‌జెండర్లకోసం ఏర్పాటు చేసిన మూడు క్లినిక్‌లు మూతపడినట్లుగా వార్తలు వస్తున్నాయి. దీనివల్ల దాదాపు 5 వేల మందికి వైద్యసేవలు అందడం లేదని నివేదికలు పేర్కొంటున్నాయి. భారత్‌లోని హైదరాబాద్, కళ్యాణ్, పుణె ప్రాంతాల్లో ఈ క్లినిక్‌లు ఏర్పాటు చేశారని నివేదికలు పేర్కొంటున్నాయి. 2021లో హైదరాబాద్‌లో మొదట ఈ ఆసుపత్రిని ప్రారంభించినట్లు సమాచారం. ఈ క్లినిక్‌ల ద్వారా ట్రాన్స్‌జెండర్లకు హార్మోన్ థెరపీపై అవగాహన, మందులు, మానసిక ఆరోగ్యంతో పాటు హెచ్ఐవి, ఇతర లైంగికంగా సంక్రమించే వ్యాధులపై కౌన్సిలింగ్, సాధారణ వైద్య సంరక్షణ, న్యాయసహాయంతో సహా పలు సేవలను అందించినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ సేవలు అందించడానికి ప్రతిఒక్కరికీ ఏడాదికి రూ.30 లక్షల వరకు అవుతుందని తెలిపాయి. ప్రస్తుతం యూఎస్ ఎయిడ్ నిధులు అందకపోవడంతో ఈ సేవలు నిలిచిపోయినట్లు తెలుస్తోంది. భారత్‌లోని మూడు ట్రాన్స్‌జెండర్ల క్లినిక్‌లు మూసివేస్తున్నట్లు వస్తున్న వార్తలపై ప్రపంచకుబేరుడు ఎలాన్‌మస్క్, రిపబ్లికన్ సెనేటర్ జాన్ కెన్నడీ స్పందిస్తూ అమెరికా ప్రజలు చెల్లిస్తున్న పన్నుల వల్ల ఏ దేశాలు బాగుపడుతున్నాయో, ఎవరికి నిధులు వెళుతున్నాయో ఇప్పటికైనా అర్థం అయిందా అంటూ సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. యూఎస్ ఎయిడ్ ద్వారా వృథా ఖర్చులు ఎక్కువవుతున్నాయని, అది నేరగాళ్ల సంస్థ అని మస్క్ ఆరోపించడంతో ఆయన సూచనల మేరకు తొలుత కొంతకాలం పాటు యుఎస్ ఎయిడ్ సేవలను నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అనంతరం ఆ సంస్థలోని వేల మంది ఉద్యోగులను తొలగించి దానిని మూసివేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. దీంతో ఇన్నాళ్లు యూఎస్ ఎయిడ్‌పై ఆధారపడిన దేశాలపై తీవ్ర ప్రభావం పడింది.



# పాస్‌పోర్టుకు జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి

## నిబంధనలు సవరించిన కేంద్రం

**న్యూఢిల్లీ, మార్చి 1:** పాస్‌పోర్టు పొందగోరే అభ్యర్థులకు ప్రభుత్వం కొత్తనిబంధనలు విడుదల చేసింది. ఈ క్రమంలోనే విదేశాంగశాఖ గెజిట్‌నోటిఫికేషన్ కూడా జారీచేసింది. 1980నాటి పాస్‌పోర్టు నిబంధనల్లో సవరణ తెచ్చింది. పాస్‌పోర్టు దరఖాస్తుచేసుకున్న సమయంలో జనన ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలని కొత్త నిబంధనల్లో పేర్కొన్నారు. సవరించిన నిబంధనల ప్రకారం 2023 అక్టోబరు ఒకటవ తేదీకంటే ముందు జన్మించిన అభ్యర్థులు బర్త్ సర్టిఫికేట్‌ను ప్రూఫ్‌గా ఇవ్వాలని పేర్కొన్నారు. మున్సిపాలిటీల్లో ఇచ్చే బర్త్ సర్టిఫికేట్లు లేదా మెట్రిక్యులేషన్, స్కూలు సర్టిఫికేట్లు, లేదా పాన్‌కార్డు, పిపిఒ, ఎల్ఐసి బీమా పాలసీ పత్రాల్లో ఏదో ఒకటి ఇవ్వాల్సి ఉంటుందని కేంద్రం తెలిపింది. ఇక 2023 అక్టోబరు ఒకటవ తేదీ తర్వాత జన్మించిన వారు మాత్రం రిజిస్ట్రారు ఆఫ్ బర్త్ అండ్ డెత్స్ లేదా మున్సిపల్ కార్పొరేషన్ లేదా ఇతర అధికారులు ఇచ్చే జనన దృవీకరణ పత్రాలు సరిపోతాయని ఆ నోటిఫికేషన్‌లో కేంద్రం వెల్లడించింది.

# జెలెన్‌స్కీ శాంతిని కాంక్షించే వ్యక్తి కాదు

## యుఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 1:** ఖనిజాల తవ్వకం ఒప్పందంపై చర్చల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య అత్యవసరంగా కాల్పుల విరమణ ఒప్పందం జరగాలని తాను కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. శాంతి చర్చలకు జెలెన్‌స్కీ తిరిగి వచ్చినప్పటికీ.. అందుకు తాను సిద్ధంగా లేనని తెలిపారు. ఈ భేటీలో ఘర్షణ తర్వాత విలేకరులతో ట్రంప్ మాట్లాడారు. 'మేము ఈ రోజు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యాం. ఈ సమావేశంలో ఆయన కొంచెం అతి చేసినట్లు నాకు అనిపించింది. మేము శాంతి కోసం చూస్తున్నాం. కానీ, ఆయన దాన్ని కోరుకుంటున్నట్లుగా నాకు అనిపించడం లేదు. మరో పదేళ్ల యుద్ధానికి వెళ్లి ఆటలాడాలని మేము అనుకోవడం లేదు. శాంతి నెలకొల్పాలని నేను చూస్తుంటే ఆయన మరొకదాన్ని ఆశిస్తున్నారు. మాకు తక్షణమే శాంతి కావాలి. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇదే కోరుకుంటున్నారు. ఈ యుద్ధాన్ని ముగించాలనుకుంటున్నారు' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జెలెన్‌స్కీతో శాంతిచర్చలు కొనసాగిస్తారా అని ఓ విలేకరి ప్రశ్నించారు. ఆయన అందుకు రావాలనుకుంటున్నారు. కానీ తాను అందుకు సిద్ధంగా లేనని ట్రంప్ బదులిచ్చారు. జెలెన్‌స్కీ శాంతి కోరుకోవడం లేదు, ఆయన అలాంటి వ్యక్తే కాదంటూ విమర్శించారు.

రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందం కుదర్చడానికి బదులుగా కీవ్‌లోని అరుదైన ఖనిజాల తవ్వకానికి అనుమతించాలని అమెరికా ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఈ ఒప్పందంపై చర్చించేందుకు ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీ అయ్యారు. భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని ఆయన ఒత్తిడి చేశారు ఇది ట్రంప్‌నకు ఆగ్రహం తెప్పించింది. దీనిపై ఇరువుని నేతల మధ్య వాగ్వాదం జరిగింది.

# ఉత్తరాఖండ్ మంచు చరియల్లో

## మరో నలుగురు మృతి, ఇంకా ఆచూకీ తెలియని మరో ఐదుగురు



**డెహ్రాడూన్, మార్చి 1:** ఉత్తరాఖండ్ మంచు చరియల్లో మరోనలుగురు తీవ్ర గాయాలతో చనిపోయారు. మరో ఐదుగురి ఆచూకీ ఇప్పటికీ వెలుగులోకి రాలేదు. రక్షణ, సహాయ కార్యకలాపాలు మాత్రం కొనసాగుతున్నాయి. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ చరియలు విరిగిపడిన మానా ప్రాంతంలో ఒక ప్రత్యేక స్థావరాన్ని ఏర్పాటు చేసింది. ఈ ప్రాంతంచైనా సరిహద్దుకు సమీపంలో ఉంది. మొత్తం 55 మంది బిఆర్ఒ కార్మికులు ఈ మంచుచరియల్లో కూరుకుని పోయారు. వారిలో 50 మందిని రక్షించామని అధికారులు చెపుతున్నారు. అయితే వీరంతా కూడా కొంత ఆందోళనకర స్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది. మిస్ అయిన వారికోసం కృషిచేస్తున్నామని గాలింపు జరుగుతున్నట్లు లెఫ్టినెంట్ కల్నల్ మనీష్ శ్రీవాస్తవ చెప్పారు.

ప్రస్తుతం యుద్ధప్రాతిపదికన సహాయ కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్నారు. ఈప్రాంతంలో నిరంతరం మంచుకురుస్తుండటం వల్ల సహాయ కార్యకలాపాలకు కొంత ఆటంకం కలుగుతున్న దన్నారు. భారీ ఎత్తున మంచుకురుస్తున్నందున శుక్రవారం రాత్రినుంచి గాలింపుచర్యలు నిలిపి వేసారు. ఛమోలి జిల్లా ఉపద్రవ నివారణ కమిటీ అధికారి శనివారం ఉదయంనుంచి సహాయక చర్యలు పునరుద్ధరించామనానరు. ఆర్మీ సిబ్బంది కూడా సహకరిస్తున్నట్లు చెప్పారు. ఆర్మీ పిఆర్ఒ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఏడుగురు అధికారులు, 17 మంది జూనియర్ కమాండింగ్ అధికారులు, 150 మంది సిబ్బంది భారత్ ఆర్మీనుంచి మనా గ్రామంలో మోహరించామని వారంతా ఈ పనుల్లో నిమగ్నం అయ్యారాన్నరు. ఇండో భూటాన్ బ్రిగేడ్ అత్యధిక మంచుకురిసే ప్రాంతాల్లోనే పనులు నిరాఘాటంగా చేస్తుందని ఆదిశగా వారికి శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. రాడార్లు, యుఎవిలు క్వాడ్‌కాప్టర్లు, మంచు చరియల నుంచి రక్షణసూచించే జాగిలాలు, ఇతర అన్ని వనరు లను ఈ ప్రాంతంలో దించినట్లు ఆయన తెలిపారు. వెలికితీసిన వారిని హెలికాప్టర్ల ద్వారా ఆసు పత్రులకు తరలిస్తున్నట్లు చెప్పారు.

# ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై ట్రక్కును ఢీకొన్న బస్సు

## 4గురు మృతి, 19 మందికి గాయాలు

**ఆగ్రా, మార్చి 1:** వారణాసి జైపూర్ బస్సు ఒక స్టేషనరీ ట్రక్కును ఢీకొనడంతో నలుగురు మృతి చెందారు. మరో 19 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఆగ్రా లక్నో ఎక్స్‌ప్రెస్‌వేపై శనివారం ఉదయం ఈ ఘోరప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బస్సు ట్రక్కుపైకి దూసుకువచ్చిందని తేలింది.



ఉదయం 5.30 గంటలప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ఫతేబాద్ ఎసిపి అమర్ దీప్ లాల్ మాట్లాడుతూ మృతదేహాలను పోస్టుమార్టంకోసం పంపించామని, మృతుల్లో ఒకరిని ఇంకా గుర్తించాల్సి ఉందని గాయపడిన అందరినీ కూడా అంబులెన్స్‌ల్లో ఆసుపత్రులకు తరలించినట్లు చెప్పారు. మృతుల్లో ముగ్గురు 68 ఏళ్ల గోవింద్ రాజస్థాన్‌కు చెందినవాడు. రాజస్థాన్‌నుంచే 45 ఏళ్ల రమేష్, ఆగ్రా వాసి 40 ఏళ్ల దీపక్ వర్మలుగా పోలీసులు గుర్తించారు. తీవ్ర గాయాలపాలయిన వారిని ఒకప్రైవేటు ఆసు పత్రికి తరలించారు. మిగిలిన వారందరినీ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్లు ఫతేబాద్ ఎసిపి తెలిపారు.

# బీహార్‌లో పాతబడిన ఎన్డీయే ప్రభుత్వాన్ని మార్చాలి..

## ఆర్జేడి నేత తేజస్వి యాదవ్ మండిపాటు!



**పాట్నా, మార్చి 1:** బీహార్‌లో బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంపై ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ మండిపడ్డారు. సిఎం నితీష్‌కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం పాత వాహనం మాదిరిగా ప్రజలకు భారంగా మారిందని విమర్శించారు. ఈ నేపథ్యంలో 15 ఏళ్ల వాహనాల మాదిరిగా ఆ ప్రభుత్వాన్ని నిషేధించాలని అన్నారు. 'బీహార్‌లో సిఎం నితీశ్‌కుమార్ నేతృత్వంలోని 20 ఏళ్ల ఎన్డీయే ప్రభుత్వం ఇప్పుడు పాతగా, పాడైన వాహనంగా మారింది. బీహార్ అంతగా 15 ఏళ్ల కంటే ఎక్కువ కాలం నాటి వాహనాలపై నిషేధం ఉంది. ఎందుకంటే అవి ఎక్కువ పొగను విడుదల చేస్తాయి. కాలుష్యాన్ని పెంచుతాయి. ప్రజలకు హానికరం. అందుకే 20 ఏళ్ల దుర్భరమైన ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలో పనిచేయడానికి ఎందుకు అనుమతించాలి? ఈ ప్రభుత్వం బీహార్ ప్రజలకు భారంగా మారింది. దీనిని మార్చాలి తేజస్వి యాదవ్ పేర్కొన్నారు. కాగా, గత 20 ఏళ్లుగా నితీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో పేదరికం, నిరుద్యోగం, అవినీతి, నేరాలు, వలసలు వంటి ప్రాణాంతక కాలుష్యాన్ని వ్యాప్తి చేసిందని, తేజస్వియాదవ్ మండిపడ్డారు. నితీశ్, బిజెపి ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరించడం వలన 20 ఏళ్లలో రెండు తరాల జీవితాలు నాశనం అయ్యాయని విమర్శించారు.

ఈ శిథిలమైన, అనారోగ్యకరమైన, నమ్మదగని ప్రభుత్వాన్ని తొలగించి, కొత్త ఆలోచన, కొత్త దృక్పథం, కొత్త ఉత్సాహం, కొత్త దిశను తీసుకురావాలని బీహార్ యువత నిశ్చయించుకున్నారు. ఇది విశ్వసనీయమైనది. ఉద్యోగాలు, ఉపాధి, అభివృద్ధిని అందించడానికి అంకితభావంతో ఉంటుంది అని ఆ పోస్ట్‌లో ప్రస్తావించారు.

# జిఎస్టీ వసూళ్లు రూ.1.84 లక్షలకోట్లు



**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశంలో వస్తుసేవలపన్ను అంటే జీఎస్టీ వసూళ్లుమరోసారి రికార్డుస్థాయిలో నమోదయ్యాయి. ఫిబ్రవరి నెలలో జీఎస్టీ మొత్తంగా రూ.1.84 లక్షలకోట్లు వసూలు చేసినట్లు కేంద్రం ప్రకటించింది. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే వసూళ్లలో 9.1శాతం వృద్ధిని నమోదుచేసింది. జీఎస్టీ రాబడుల్లో దేశీయ రెవెన్యూ పరంగా 10.2శాతం పెరిగి 1.42 లక్షలకోట్లరూపాయలకు చేరాయి. దిగుమతులద్వారా వచ్చే రాబడుల్లో 5.4శాతం వృద్ధి నమోదయింది. రూ.41,702 కోట్లు వసూలయ్యాయి. ఫిబ్రవరి నెలకు వసూలైన మొత్తం వసూళ్లలోసెంట్రల్ జీఎస్టీనుంచి రూ.35,204 కోట్లు, రాష్ట్ర జీఎస్టీ నుంచి రూ.43,704 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీనుంచి రూ.90,870 కోట్లు వసూలయినట్లు గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. ఇవికాకుండా సుంకాలరూపంలో రూ.13,868 కోట్లు వచ్చాయి. ఈ ఏడాదిజనవరిలో అత్యధికంగా రూ.1.96 లక్షలకోట్లు జీఎస్టీ వసూళ్ల నమోదయిన సంగతి తెలిసిందే. గత ఏడాది ఫిబ్రవరిలో స్థూల జీఎస్టీ1.68 లక్షలకోట్ల రూపాయలు వసూలు కాగా నికర వసూళ్లు 1.50 లక్షలకోట్లవరకూ ఉన్నట్లు కేంద్ర పరోక్ష పన్నులబోర్డు ప్రకటించింది.

# కెమికల్స్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం



**భోపాల్, మార్చి 1:** కెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికులు ఎంతో భయాందోళనలు వ్యక్తం చేసారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈసంఘటన జరిగింది. శనివారం గోవింద్‌పూర్‌లోని పెయింట్ తయారీ కెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. జెకెరోడ్డులోని టాటా మహీంద్రషోరూమ్ వెనుక ఉన్న ఈ ఫ్యాక్టరీలో మంటలు చెలరేగాయి. 20 అడుగుల ఎత్తువరకూ మంటలు ఎగిసిపడ్డాయి. పొగలు దట్టంగా వ్యాపించాయి. ఈ మంటలు పొగలు చాలాదూరంనుంచి కనిపించాయి. దీనితో స్థానికులు భయాందోలన చెందారు. సమీపంలోని షాపులను వ్యాపారులు మూసివేసారు. కాగా పలుప్రాంతాలనుంచి అగ్నిమాపక వాహనాలు అక్కడకు చేరుకున్నాయి. మంటలను ఆర్పేందుకు ఫైర్‌సిబ్బందిప్రయత్నించారు. జనం పెద్దసంఖ్యలో అక్కడగుమిగూడారు. దీనితో పోలీసులు పరిస్థితిని అదుపుచేసారు.మరోవైపు ఈ అగ్నిప్రమాదానికి సంబంధించిన విడియోలు నెట్టింటవైరల్‌కావడంతో స్థానికులు ఇరుగు పొరుగున ఉన్నవారు తీవ్రంగాభీతిల్లారు. కొం దరయితే ఇళ్లు ఖాళీచేసి బయటికి పరుగులు తీసారు.


# మణిపూర్ పరిస్థితులపై సమీక్షించిన అమిత్ షా



**న్యూఢిల్లీ, మార్చి 1:** గత రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో అల్లకల్లోలంగా మారిన మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలోని భద్రతా పరిస్థితులపై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మార్చి 8 నుంచి రాష్ట్రంలోని అన్ని మార్గాల్లో ప్రజల రాకపోకలు స్వేచ్ఛాయుతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అడ్డంకులు సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. హింసతో రగిలిపోతున్న ఈశాన్య రాష్ట్రంలో సాధారణ స్థితిని పునరుద్ధరించడంపై అమిత్ షా అధికారులతో చర్చలు జరిపినట్లు సమాచారం. ఢిల్లీలో నిర్వహించిన ఈ సమావేశంలో మణిపూర్ గవర్నర్ అజయ్‌కుమార్ భల్లా, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఆర్మీ, పారామిలటరీ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత అక్కడి పరిస్థితుపలై సమీక్ష సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. దాదాపుగా రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపుర్‌లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో ఇటీవల సిఎం బీరేన్‌సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు గవర్నర్ అజయ్‌కుమార్ విజప్తి చేశారు. ఏడు రోజులలో దాదాపు 300 ఆయుధాలను ప్రజలు ప్రభుత్వానికి అప్పగించినట్లు సమాచారం.

# 15 యేళ్లు పైబడిన వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం బంద్

**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశ రాజధానిలో కాలుష్య నివారణకు ఢిల్లీ బిజెపి సర్కారు కీలక నిర్ణయాలు తీసుకుంది. 15 సంవత్సరాలు పైబడిన వాహనాలకు మార్చి 31వ తేదీ తర్వాత పెట్రోల్ బంకుల్లో ఇంధనం పోయడం నిలిపివేయాలని నిర్ణయించింది. కాలుష్య కట్టడి చర్యల్లో భాగంగా అధికారులతో పర్యావరణ శాఖ మంత్రి మంజిందార్ సింగ్ సిర్సా శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. వాహన కాలుష్య నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని తమ ప్రభుత్వం నిర్ణయించినట్లు మీడియాతో మాట్లాడుతూ సిర్సా చెప్పారు. పాత వాహనాలపై ఆంక్షలు, తప్పనిసరి యాంటీ స్మోగ్ చర్యలు, దశలవారీగా ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావడంపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు 'పెట్రోల్ పంపుల వద్ద గాడ్జెట్‌లు ఏర్పాటు చేస్తాం. వాటి సాయంతో 15 యేళ్లు పైబడిన వాహనాలను గుర్తిస్తాం. వాటికి ఇంధనం సరఫరా ఆపేస్తాం' అని మంత్ర తెలిపారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర పెట్రోలియం శాఖకు కూడా తెలియజేశామని చెప్పారు. ఇంధనం సరఫరా ఆంక్షలతోపాటు, ఢిల్లీలోని బహుళ అంతస్తుల భవనాలు, హోటళ్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లకు తప్పనిసరిగా యాంటీ స్మోగ్ గన్లను అమర్చాలని వెల్ల డించారు. ఈ యేడాది డిసెంబరు కల్లా సుమారు 90 శాతం సిఎన్‌జి బస్సులను దశలవారీగా ఉపసంహరించుకుని ఎలక్ట్రిక్ బస్సులతో భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఢిల్లీలో కొన్ని పెద్ద హోటళ్లు, పెద్ద ఆఫీస్ కాంప్లెక్‌లు, ఢిల్లీ విమానాశ్రయం, పెద్ద నిర్మాణ స్థలాలు ఉన్నాయని, వాటన్నింటినీ వెంటనే యాంటీ స్మోగ్ గన్స్‌ను ఇన్‌స్టాల్ చేయడం తప్పనిసరి చేయనున్నట్లు మంత్రి చెప్పారు. కమర్షియల్ కాంప్లెక్స్‌లకు కూడా ఇది వర్తింప జేస్తామని తెలిపారు.



# పర్యాటక రంగానికి బడ్జెట్‌లో కేటాయింపులు సంతృప్తికరం

## సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



విజయవాడ,మార్చి 1,ప్రభాతవార్తప్రతినిధి:రాష్ట్ర పునర్నిర్మాణం, అభివృద్ధి, సంక్షేమానికి ఊతమిచ్చేలా బడ్జెట్ ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. 202526 సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల్లో పర్యాటక రంగం అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి కందుల తన అభిప్రాయాలను వెల్లడించారు.రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖకు రూ. 469 కోట్లు కేటాయింపులు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. పర్యాటక, అతిథ్య రంగాల్లో ఉద్యోగాల కల్పనపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించిందని తెలిపారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి పర్యాటక రంగం చోదక యంత్రంగా పని చేయనుందన్నారు. ఆర్థిక ప్రగతిలో పర్యాటక రంగానికి క్రమక్రమంగా ప్రాధాన్యత పెరుగుతోందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతూ విస్తృతంగా ఉపాధి కల్పిస్తోన్న ఏకైక రంగం పర్యాటక రంగం అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు. స్థూల జాతీయోత్పత్తికి పర్యాటక రంగం ఊతమిస్తుందని వెల్లడించిన మంత్రి కందుల దుర్గేష్ ఏపీని పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. ఈ క్రమంలో పర్యాటక స్థలాల్లో మౌలిక వసతుల మెరుగుపై దృష్టి పెట్టామన్నారు. అఖండ గోదావరి, గండికోట వంటి ఐకానిక్ పర్యాటక ప్రాజెక్టులతో రాష్ట్ర ఖ్యాతి మరింత పెరగనుందన్నారు. ఈ సందర్భంగా అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు నిధులు కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్ లో పర్యాటక రంగానికి కేంద్ర ప్రభుత్వం మరింత సహకారం అందిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు. బడ్జెట్ లో అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేయడం సంతోషకరమని, ఎన్నికల మేనిఫెస్టో అమలు చేసే లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు జరపడం ఆనందించదగ్గ విషయమని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.తెలుగు భాష ప్రాశస్త్యాన్ని తరతరాలకు అందించాలన్న సదుద్దేశంతో తెలుగు భాషాభివృద్ధి ప్రచారం కోసం బడ్జెట్ లో ప్రత్యేక నిధుల కేటాయింపు సంతోషకరమని మంత్రి దుర్గేష్ అన్నారు. తెలుగు భాష వికాసం కోసం కూటమి ప్రభుత్వం శ్రద్ధ వహిస్తోందనడానికి ప్రత్యేక కేటాయింపులే నిదర్శనమని వివరించారు. భాషా, కళా సాంస్కృతిక వైభవం పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందనడానికి ఈ కేటాయింపులే తార్కాణమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వెల్లడించారు. గత ప్రభుత్వం తెలుగును చిన్నచూపు చూడటం, విస్మరించడం బాధాకరమని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం తెలుగు భాష పరిరక్షణకు కట్టుబడి ఉండటం అందులో భాగంగా తెలుగు భాషాభివృద్ధికి పెద్దపీట వేయడం ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో తెలుగు వెలుగుతుందని మంత్రి దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు. సుస్థిర, బాధ్యతాయుత, సమగ్ర, పర్యావరణహిత పర్యాటక విధానాలతో అంతర్జాతీయ పర్యాటక పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధానంగా మార్చి 4 నుండి 6 వరకు జర్మనీలో జరిగే ఐటీబీ బెర్లిన్ 2025 సదస్సుకు హాజరవుతున్నానని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

# ప్రమాద హెచ్చరికలను దాటి వెళ్లిన రాయచూరు డెమో రైలు

గుంతకల్లు రైల్వే,మార్చి 1,ప్రభాతవార్త రైలు ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా రైల్వే శాఖ తీవ్రంగా పరిగణించే ప్రమాద హెచ్చరికలను(స్పాడ్) రాయచూరు నుంచి గుంతకల్లు వస్తున్న పాసింజర్ దాటి వెళ్లిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. రైలు ప్రయాణికులు అందించిన సమాచారం మేరకు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, రాయచూరు నుంచి గుంతకల్లుకు వెళ్లే నెంబర్ 77202డెమో పాసింజర్ రైలుకు వాస్తవానికి ఇసివి స్టేషన్‌లో స్టాపింగ్/హాల్టింగ్ లేదు. కానీ హోమ్ సిగ్నల్ అప్రమత్తం సూచిక (కౌషన్), స్టాటర్ సిగ్నల్ ప్రమాద హెచ్చరిక (డేంజర్)లను సైతం డెమో పాసింజర్ దాటి కొంత మేర వెళ్లాక అప్రమత్తమైన లోకో పైలట్ హేమంత్ కుమార్ వెంటనే రైలును ఆపివేశాడు. సదరు రైలు గార్డు ఆర్.పి. సింగ్ ద్వారా విషయం తెలుసుకున్న అధికార యంత్రాంగం ఇందుకు సంబంధించి నిబంధనల మేరకు తీసుకోవలసిన తదుపరి చర్యలను పూర్తి చేసి రైలును గుంతకల్లుకు పంపారు. ఈ సంఘటన కారణంగా డెమో రైలు ఇసివి స్టేషన్‌లో ఉదయం 8-43గంటల నుంచి 11-07గంటల వరకు దాదాపు 264ని॥లపాటు నిలిచిపోయినట్లు అధికార వర్గాల సమాచారం. ఇందుకు సంబంధించిన సమగ్ర వివరాలు, సమాచారం ఇసివి స్టేషన్‌లోని డాటా లాగర్ సాంకేతిక వ్యవస్థలో నమోదు(రికార్డు) అవుతాయని రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ సంఘటన కారణంగా ముంబై-చెన్నై ప్రధాన రైలు మార్గానికి అంతరాయం ఏర్పడింది. దీంతో పూణే నుంచి కన్యాకుమారి వెళ్లే జయంతి, ముంబై నుంచి నాగర్ కోయిల్ వెళ్లే బాలాజీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# పారిశ్రామిక వేత్త రాహుల్ హత్య కేసుపై సిబిఐ లేదా సిఐడి విచారణ జరపాలి :పారిశ్రామిక వేత్త కోగంటి డిమాండ్

విజయవాడ క్రైం,మార్చి 1,ప్రభాతవార్త 2021లో డివి మేనర్ హోటల్ ముందు పార్క్ చేయబడిన కారులో హత్య గావించబడిన పారిశ్రామికవేత్త రాహుల్ హత్య కేసు దర్యాప్తును సిబిఐకి గాని,సిబిసిఐడి కాని అప్పగించాలని,కేసులో అన్యాయంగా తనను,మాజీ కార్పొరేటర్ కోరాడ విజయకుమార్‌లను వైసిపి నేతలే ఇరికించారని, తమకు ఈ కేసులో ఎటువంటి సంబంధం లేదని ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యన్నారాయణ పేర్కొన్నారు. శనివారం కృష్ణలంక లోని ఆయన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2001లో రాహుల్ హత్య జరిగిందన్నారు. ఈ కేసులో హత్య గావించబడిన రాహుల్ తండ్రి కూడ ప్రస్తుతం కేసులో జరుగుతున్న దర్యాప్తుతో విభేధించారని, కేసును సిబిసిఐడికి గాని సిబిఐకి గాని అప్పగిస్తే తెరవెనుక ఉన్న అసలు సూత్రధారులు,పాత్రధారుల పాత్ర వెల్లడవుతుందనే రాష్ట్ర హైకోర్టులో ఆయన రిట్ పిటీషన్‌ను వైసిపి హయాం లోనే దాఖలు చేయడం ఈ కేసు దర్యాప్తులో నీలినీడలను సూచిస్తోందన్నారు. ఈ హత్య జరగటానికి ముందు పెద్దిరెడ్డి,మిథున్‌రెడ్డిలు ఫ్యాక్టరీ ప్రారంభానికి 40 కోట్లు తీసుకున్నారని వెల్లడించారు. ఈ సమాచారం సేకరించడానికి తనకు సమయం పట్టిందని, రాహుల్ ఫ్యాక్టరీ కొండపల్లి లోని తమ ఫ్యాక్టరీకి దగ్గరలోనే ఉండేదన్నారు. ఆ విధంగా ఆయన తనకు పరిచయమని, కాని ఆయన హత్య కేసులో తనకు,మాజీ కార్పొరేటర్ కోరాడకు ఏ విధమైన సంబంధం లేదని కావాలనే తమను ఈ కేసులో ఇరికించారన్నారు. ఈ హత్యలో తమ ప్రమేయం లేదని అప్పటి సిఎం జగన్మోహనరెడ్డి, ఆనాటి హోంమంత్రులకు కూడ లేఖలిచ్చామని, కాని ప్రయోజనం లేదన్నారు. డైరెక్షన్ అంతా పెద్దిరెడ్డి,మిథున్‌రెడ్డిలది అయితే చేయించింది తలశిల రఘురాం,వెల్లంపల్లి శ్రీనివాస్‌లేనని ఆయన ఆరోపించారు. ఈ కేసులో మమ్మల్ని అనవసరంగా ఇరికించారని, జైలు నుండి వచ్చేసరికి వైసిపి నేతలు ఆధారాలను మాయం చేశారన్నారు. ఈ కేసులో అసలు నేరస్థులను తాము మీడియా ముందు ప్రవేశపెట్టడానికి సిద్దంగా ఉన్నామన్నారు. వైసిపి నేతలు ఆనాటి విజయవాడ సిపి బత్తిన శ్రీనివాసులుకు మధ్య జరిగిన ఫోన్ సంభాషణలను వెలికి తీయాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసులు ఈ కేసు విషయంలో తమపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి,వీడియో తీసి సదరు వీడియోను ఆనాటి మంత్రులకు పంపారన్నారు. కేసు ప్రస్తుతం కోర్టులో ఉంది కాబట్టి తాము ఎక్కువ



మాట్లాడదల్చుకోలేదని, ఈ కేసులో ప్రత్యేక దర్యాప్తు సంస్థతో దర్యాప్తు చేయించడంతో పాటు ఆర్థిక లావాదేవీలు ఈ హత్య వెనుక ఉన్నందున కేసును ఈడికి,ఇన్‌కంటాక్స్ అధికారులకు కూడ అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. అప్పుడే రాహుల్,అతని తండ్రి ఆర్థిక పరిస్థితి తెలుస్తుందన్నాడు. ఈ మనీ అంతా ఎక్కడ నుండి వచ్చిందో కూడ దర్యాప్తు చేయాలని,దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి రావాలంటే కేసును సిబిఐకి గాని,సిబిసిఐడికి గాని అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. మాచవరం పోలీస్‌స్టేషన్‌లో నమోదై దర్యాప్తు దశలో ఉన్న ఈ కేసును సిబిఐ కాని సిబిసిఐడితో గాని తిరిగి దర్యాప్తు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ మేరకు రాష్ట్ర డిజిపికి వినతిపత్రాన్ని సమర్పించామని,దాని కాపీలను సిఐడి,రాష్ట్ర హోంమంత్రి తదితరులకు పంపామన్నారు.

# సిఎం చంద్రబాబుకు తీర్థ ప్రసాదాలు అందించిన సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి,మార్చి 1ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఉత్సవాలు ఎలాంటి అ వవాంఛనీయ సంఘటనలుజరగకుండా విజయవంతం అయ్యాయి. శనివారం వేకువ బ్రహ్మోత్సవాల్లో మరో కీలక అంశం అయిన స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం కన్నుల పండువగా సాగింది. శనివారం తిరుపతి జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి,సేవా కమిటిగా నియమించిన రంగినేని చెంచయ్యనాయుడులు కలసి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉత్సవాల నిర్వహణ ఎలా జరిగింది. జనాభిప్రాయం ఏమిటి అని ఎంఎల్ఏను వాకబు చేసినట్లు తెలిసింది.



## ఇంద్రకీలాద్రిలో వేదోక్తంగా కొనసాగుతున్న ఉత్సవాలు

ఇంద్రకీలాద్రి, మార్చి 1, ప్రభాత'వార్త' : అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో శివరాత్రి ఉత్సవాల సంబరాలు వేదోక్తంగా జరుగుత ున్నాయి. శనివారం శ్రీ గంగా, పార్వతి (దుర్గామాత) మల్లేశ్వర స్వామివార్ల ద్వాదశ ప్రదక్షణలను అంగరంగవైభవంగా నిర్వహించారు. వేదపండితుల వేదనాదాలతో, మంగళవాయిద్యాలు ముందు సాగుతుండగా, పల్లకీలో వేంచేసిన శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహిస్తూ ప్రదక్షణలు పూర్తి చేశారు. ప్రదక్షణల కార్యక్రమంలో కొమ్ముబూర నాదాలు, నృత్యనీరాజనాలు సమర్పించారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు పవళింపు సేవను పండితులు నిర్వహించారు. అంతకు ముందు శ్రీ స్వామి అమ్మవార్లకు పంచహారతులతో పూజాదికాలు నిర్వహించారు.

# న్యాయ విద్యార్థులు నూతన చట్టాలను అధ్యయనం చేయాలి

## విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్

విజయవాడ,మార్చి1,ప్రభాతవార్త న్యాయ విద్యార్థులు నూతనంగా వచ్చిన చట్టాలను అధ్యయనం చేయాలని, సామాజిక ఇంజనీర్లుగా వారి కర్తవ్యాన్ని విలువలతో నిర్వహించాలని మాజీ న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఐలు రాష్ట్ర కార్యదర్శి నల్లూరి మాధవరావు అధ్యక్షతన జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ న్యాయ విద్యార్థులు ప్రతి అంశాన్ని అధ్యయనం చేయాలని,చట్టాల్లో వస్తున్న మార్పులను పరిగణలోకి తీసుకొని సమాజ హితానికి తాము ఏ విధంగా ఉపయోగపడాలో ఆలోచిం చాల న్నారు. ఐలూ జాతీయ కార్యనిర్వాహక అధ్య క్షులు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ న్యాయ విద్యార్థులు వారి చదువుతో పాటుగా,సామాజిక భాధ్యతను కూడ నిర్వర్తించాలని,న్యాయవాదులు సంపాదన కన్నా సామాజిక భాధ్యతకే ప్రాధాన్యత నివ్వాలని, రాజ్యాంగం గుర్తించిన ప్రాథమిక,పౌర హక్కులను రక్షించేందుకు తోడ్పడాలని పిలుపు నిచ్చారు. విఐటి యూని వర్సిటీ లా స్కూల్ డీన్ డాక్టర్ చక్కా బెనర్జీ మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న పరిస్థితుల్లో రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతున్నాయని, చట్టా లను మార్పు చేసి, ప్రాథ మిక హక్కులను కాలరాస్తు న్నారని, రాజ్యాంగ పరిరక్షణ కోసం జరిగే ఉద్యమాల్లో న్యాయ విద్యార్థులు భాగ స్వామ్యం కావాల న్నారు. సిద్ధార్థ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ దివాకర్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఎంతో విశిష్టమైందని,73 సంవత్సరాలు పూర్తి అయినా కూడ భారతీయుల మన్నన పొందుతోందని, ఈ రాజ్యాంగాన్ని కూడ బలహీనపర్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని, రాజ్యాంగ పరిరక్షణ ద్వారానే ప్రజాస్వామ్య పరిరక్షణ జరుగుతోందన్నారు. గుంటూరు జెసి న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ సుధాకరబాబు మాట్లాడుతూ మారుతున్న చట్టాలను భారతీయులందరికీ అమలయ్యే విధంగా తీసుకువస్తున్న చట్టాలన్నింటిని న్యాయ విద్యార్థులు అధ్యయనం చేసి నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. ఈ సదస్సులో కెఎల్‌యు





మాట్లాడుతున్న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి దుర్గాప్రసాద్

కాలేజీ ఆఫ్ లా ప్రిన్సిపాల్ డాక్టర్ కెఐ పవన్‌కుమార్, జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ తుమ్మల శ్రీకుమార్‌లు పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పైఉ పలు సూచనలు చేశారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది ఎ.సత్యప్రసాద్, తెలంగాణా రాష్ట్ర ఐలు అధ్యక్ష,కార్యదర్శులు,కొల్లి సత్యన్నారాయణ, కె.పార్థసారధి,ఐలు జిల్లా కార్యదర్శి సంపర దుర్గా శ్రీనివాసరావు,ఐలు రాష్ట్ర నాయకులు ఆలూరి సుధాకరరావు, విద్యార్థులతో న్యాయ వృత్తిలో తమ అనుభవాలను పంచుకొని తగు సూచనలు చేశారు. ఐలు రాష్ట్ర పూర్వ కార్యదర్శి,హైకోర్టు న్యాయవాది వర్ల శ్రీనివాసరావు సదస్సును పర్యవేక్షించి వృత్తి లోటుపాట్లను విశదీకరించారు.

# నైపుణ్యాతా రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా ఏపి :సిఎం చంద్రబాబు

## - యువతకు శిక్షణ కోసం ప్రభుత్వ ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, డిగ్రీ కళాశాలల్లో 200 స్కిల్ హాబ్‌ల ఏర్పాటు



విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అన్ని రంగాల్లో ఉత్తమంగా నిలపాలన్నదే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.వ్యవసాయం,పారిశ్రామిక,విద్యా,వైద్య,రవాణా రంగాలను ఆ దిశలో ముందుకు నడిపిస్తున్నామన్నారు.ఉండవల్లి కార్యాలయంలో నేడు అందుబాటులో ఉన్న మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా.సామాజిక పరిపుష్టం కావాలని ప్రభుత్వం కోరుతుందన్నారు.మంచి కుటుంబ వ్యవస్థను ఏర్పాటు దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.,ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలన్నది తమ ప్రభుత్వం అన్నారు. ఉపాధి, నైపుణ్యం విద్య, నైపుణ్యాల పెంపు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వ్యూహానికి కేంద్ర బిందువులు. నైపుణ్యాల ఆఫ్ లైన్, ఆన్ లైన్ అప్ గ్రేడేషన్ పై దృష్టిసారిస్తూ స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రజల నైపుణ్యాలను గుర్తించడానికి రాష్ట్రం మొట్టమొదటి సారిగా నైపుణ్య గణనను నిర్వహిస్తోందిఅభివృద్ధికి ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే అంశంపై దృష్టిసారిస్తూ ఉపాధికల్పనకు బలమైన పునాది వేయడమే మా ప్రభుత్వ సమగ్ర విధానం. ఆత్మగౌరవం, ఆర్థిక స్థిరత్వం రెండింటినీ తీసుకొచ్చే వృత్తులకు విలువనిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎల్లప్పుడూ స్వీయ సంతృప్తికరమైన పనిని స్వీకరించడం జరిగింది. వారి వ్యవస్థాపక స్ఫూర్తి వారిని అవకాశాలను చురుకుగా ఉపయోగించుకోవడానికి ప్రేరేపిస్తుంది, నైపుణ్యాలను స్థిరమైన జీవనోపాధిగా మారుస్తుంది. నైపుణ్యాలను పెంపొందించడానికి, నైపుణ్య బదిలీ నమూనాను అనుసరి స్తున్నాం. దీని క్రింద స్థానిక పరిశ్రమ అవసరాలను తీర్చడానికి నిరుద్యోగ యువత, కళాశాల డ్రాపవుట్ లకు శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వ ఐటీఐలు, పాలిటెక్నిక్ లు, డిగ్రీ కళాశాలల్లో 200 స్కిల్ హబ్ లను ఏర్పాటు చేయడం జరిగింది. మనం ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుకున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై దృష్టి సారించారు. ఈ కార్యక్రమం క్రింద, 4,700 ఎకరాల్లో 800పైగా భూ కేటాయింపులను విజయవంతంగా నిర్వహించి, రూ.78,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 48,789 ఉద్యోగాలను కల్పించడమయిందన్నారు.

# ఠాగూర్ స్మారక గ్రంథాలయానికి ఐడిబిఐ బ్యాంక్ బుక్ ర్యాక్స్ బహూకరణ

విజయవాడ.మార్చి 1,ప్రభాతవార్తప్రతినిధి:, విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయానికి నగర ఐడిబిఐ బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ సి.హెచ్.ఉమా మనోహర్, మేనేజర్ జె.సురేష్ ఆరు వేల రూపాయల విలువ గల రెండు ఐరన్ బుక్ ర్యాకులు బహుకరించారు.ఈ సందర్భంగా డిప్యూటీ జనరల్ మేనేజర్ సి.హెచ్. ఉమా మనోహర్ మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధి కి తమ బ్యాంకు తోడ్పాటు అందిస్తుంది అని పేర్కొన్నారు. గ్రంథాలయ అభివృద్ధిలో తాము భాగస్వాములు అవటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ ఠాగూర్ గ్రంథాలయం ఎంతో మంది పేద విద్యార్ధులకు, చదువరులకు బాసటగా నిలుస్తుంది అని, ఇక్కడ చదువుకుని ఎంతో మంది విద్యార్థులు వివిధ రంగాల్లో ఉద్యోగాలు సాధించారు అని , అటువంటి గ్రంథాలయ అభివృద్ధి కి తమవంతు సహకారంగా ఈ బుక్ ర్యాకులను బహుకరిస్తున్నామని తెలిపారు.

# తిరుమల సమాచారం

## 30న వెంకన్న ఆలయంలో ఉగాది ఆస్థానం



తిరుమల,మార్చి 01ప్రభాత వార్తప్రతినిధి: కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 30వతేదీ ఆదివారం తెలుగు నూతన "విశ్వావసుఃనామ సంవత్సర"ఉగాది పర్వదిన ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. ఈ సందర్భంగా 30వ తేదీవిఐపి బ్రేక్ దర్శనాలు టిటిడి రద్దు చేసింది. అలాగే 29వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి సిఫార్సులేఖలు స్వీకరించబడవు. బంగారు వాకిలిలో ఆస్థానం: శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనందనిలయానికి ముందు బంగారువాకిలిలో 30వతేదీ ఆదివారం తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతం అనంతరం ఆలయ శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి ,విశ్వక్సేనుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రాకారం,ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత వెంకన్న మూలవిరాట్టుకు ,ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేస్తారు. ఆ తరువాత పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం టిటిడి రద్దు చేసింది.

## తిరుమల గగనతలాన్ని నోఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటించాలి

### -కేంద్ర విమానయాన మంత్రికి టిటిడి ఛైర్మన్ నాయుడు లేఖ



తిరుమల,మార్చి 01ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రత, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడటానికి తిరుమల గగనతలాన్ని నోఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటించడం తొలి ప్రాధాన్యత అని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ మేరకు తిరుమల పవిత్రమైన వాతావరణానికి భంగం కలిగించకుండా చూడాలని కేంద్ర విమానయాన శాఖమంత్రి కె రామ్మోహన్ నాయుడుకు శనివారం లేఖ రాశారు. ఆగమశాస్త్ర నిబంధనలు, ఆలయ పవిత్రత , భక్తుల భద్రత దృష్టిలో ఉంచుకొని తిరుమలను నోఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటించాలని లేఖలో పేర్కొన్నారు. తరచూ తిరుమల కొండపై తక్కువ ఎత్తులో విమానాలు,హెలికాప్టర్‌లు ఇతర వైమానికి కార్యకలపాలతో శ్రీవారి ఆలయం చుట్టూ పవిత్రమైన వాతావరణానికి భంగం కలుగుతుందని తెలిపారు. ఈ విషయంపై తక్షణం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఛైర్మన్ నాయుడు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు విజ్ఞప్తి చేశారు.

## అందరిపై శ్రీవారి ఆశీస్సులుండాలి :ప్రముఖులు



తిరుమల,మార్చి 01ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్ధించినట్లు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం ఉత్తరాఖండ్ హైకోర్టు సిజె జస్టిస్ గుహనాథన్ నరేంద్రన్, జిసిసి ఛైర్మన్ కిడారీ శ్రావణ్ కుమార్, మజాకా చిత్ర బృందం దర్శకుడు త్రినాధ్ రావు, నటుడు సందీప్ కిషన్, ప్రసన్న కుమార్ తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 17 వరకు అలిపిరి పాదాల మండపం దర్శనం రద్దు

తిరుమల,మార్చి 01ప్రభాతవార్తప్రతినిధి: అలిపిరి పాదాల మండపం శ్రీవారి ఆలయంలో బాలాలయం మొదలైంది. ఈ వైదిక కార్యక్రమం జరుగుతుండటంతో ఈ నెల 17 తేదీవరకు శ్రీవారి దర్శనం అందుబాటులో ఉండదు.

ఈ విషయాన్ని టిటిడి శనివారం సాయంత్రం భక్తులకు విజ్ఞప్తి చేసింది.

## తెప్పోత్సవాలకు పుష్కరిణి సిద్ధం



తిరుమల,మార్చి 01ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక సాలకట్ల తెప్పోత్సవాలకు పవిత్రమైన స్వామివారి పుష్కరిణి సిద్ధమైంది. ఇప్పటికే పుష్కరిణిలో నీటిని శుద్ధిచేసిన ఇంజనీరింగ్ అధికారులు,వాటర్‌వర్క్స్ విభాగం అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు. తెప్పల నిర్మాణంలో పటిష్టమైన తమిళనాడు నుండి తెప్పించిన బెండ్లను ,కలప చెక్కలను వినియోగించారు. ఈనెల 9 ఆదివారం నుండి 13వతేదీ గురువారం వరకు ఐదురోజులపాటు జరగనున్నాయి. ఈ తెప్పోత్సవాలు ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 9వతేదీ ఆదివారం సాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో మూడుచుట్లు తిరిగి భక్తులకు అభయమిస్తారు. రెండవరోజు మార్చి 10వతేదీ సోమవారం సాయంత్రం రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి తెప్పపై మూడు ప్రదక్షణలు విహరిస్తారు. మూడవరోజు 11వతేదీ నుండి 13వరకు స్వామివారు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి పుష్కరిణిలో భక్తులకు అనుగ్రహిస్తారు. చివరిరోజు 13వతేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరిస్తారు. ఈ సందర్భంగా మార్చి 9,10తేదీల్లో రెండురోజులు సహస్ర దీపాలంకారసేవ, 11,12,13తేదీల్లో ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి.

# విజయవాడ నుంచి ఐఆర్‌సిటిసి సంస్థ ప్రత్యేక ప్యాకేజీ

విజయవాడ మార్చి 01 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ నుంచి జ్యోతిర్లిగ సహిత దివ్య దక్షిణ యాత్ర పేరుతో ఐఆర్‌సీటీసీ సంస్థ ప్రత్యేక ప్యాకేజీతో భారత్ గౌరవ్ ప్రత్యేక రైలును నడపనుంది. మార్చి 21న సికింద్రాబాద్ నుంచి ప్రారంభమయ్యే ఈ రైలు విజయవాడ తెనాలి, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా అరుణాచలం కన్యాకుమారి, మధురై, రామేశ్వరం, తంజావూరు, తిరుచ్చి త్రివేంద్రం తదితర ప్రాంతాలను సందర్శించి 29న తిరుగు ప్రయాణమవుతుంది. అల్పాహారం, భోజనం, రవాణా, హోటల్ గదులతో కలిపి టికెట్ దర స్లీపర్ తరగతి రూ.14250, థర్డ్ ఏసీ 21880 , సెకెండ్ ఏసీ రూ.28440 అని విజయవాడ ఐఆర్‌సీటీసీ అధికారులు తెలిపారు.

# రాష్ట్రంలో పెద్దఎత్తున ఆయిల్‌పామ్ సాగు

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పంట మార్పిడి ఆవశ్యకత, వంట నూనెలను డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఆయిల్ పామ్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న చేపడుతున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో గత ఏడాది టన్నుకి ఆయిల్ పామ్ గెలల ధర రూ.13,135 ఉండగా ఈ నెల అది రూ.20,871 పెరిగిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఆయిల్ పామ్ రైతులకు అధిక ధరలను అందించి లాభ సాటిగా చేయడమే లక్ష్య మని తెలిపారు. ఆయిల్ ఫెడ్ వారి ప్రొసెసింగ్ మిల్లులలో నూనె రికవరి శాతం మరియు ముడి పామాయిల్ అమ్మకం ధరల ఆధారంగా ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయించడం జరుగుతుందన్నారు. అయితే తెలంగాణ ఆయిల్ ఫెడ్ ద్వారా నడపబడుతున్న అప్పరావ్‌పేట మరియు అశ్వరావుపేటలోని ఆయిల్ పామ్ కర్మాగారాలలో టెక్నాలజీ, కొత్త యంత్రాలు కారణంతో నూనె రికవరి శాతం టన్నుకు 19.02 నుండి 19.42 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 1992-93 నుండి ఇప్పటి వరకు 2.39 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. వచ్చే సంవత్సరంలో మరో లక్ష ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపడతామని చెప్పారు. ఆయిల్ పామ్ ప్రోత్సాహించేందుకు ఎకరాకు రూ.50,918 రాయితిని నాలుగు సంవత్సరాల కాలానికి ఇస్తున్నామని

# 113 గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా

## ఆర్థిక శాఖ కార్యదర్శికి సిఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 1:** గల్ఫ్‌లో మరణించిన కార్మికుల కుటుంబాలకు సిఎం రేవంత్‌రెడ్డి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆదేశించారు. రూ.5 లక్షల చొప్పున 113 గల్ఫ్ మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపు కోసం నిధులు విడుదల చేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణారావును సిఎం శనివారం ఆదేశించినట్లు తెలంగాణ ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి తెలిపారు. శనివారం పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఖనిజాభివృద్ధి శాఖ సమీక్ష సందర్భంగా అనిల్ ఈరవత్రి గల్ఫ్ ఎక్స్‌గ్రేషియా విషయాన్ని సిఎం దృష్టికి తీసికెళ్లారు. వెంటనే స్పందించిన సిఎం రేవంత్‌రెడ్డి నిధుల విడుదలకు ఆదేశాలిచ్చారు.

# యుపిఎస్‌పై నేడు యుద్ధభేరి

## ధర్నా చౌక్‌లో సిపిఎస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** దేశంలో యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యుపిఎస్) ను అమలుచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఉద్యోగులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో యుద్ధభేరి పేరుతో ఇందిరాపార్క్ దగ్గర ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహించాలని సంఘం రాష్ట్ర కార్యవర్గం తీర్మానించిందని రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని సిపిఎస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. సమా వేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నరేష్‌గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రావు, శ్యాంసుందర్, కోటకొండ పవన్ పాల్గొని ఇందిరా పార్కు ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించాలని తీర్మానించినట్టు తెలిపారు. గత నెల 24న కేంద్రం యూనిఫైడ్ పెన్షన్స్ స్కీమ్(యుపిఎస్)ను ఆమోదిస్తూ గెజెట్‌ను విడుదల చేసిందని గుర్తు చేశారు. దానికనుగుణంగా అన్ని రాష్ట్రాలకు ఈ యుపిఎస్ విధానం అమలుకు పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్ మెంట్ అథారిటీ(పిఎఫ్ఆర్‌డిఏ) అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చలకు తెరలేపిందన్నారు. యుపిఎస్ అమలుతో రాష్ట్రాల హక్కులు, స్వేచ్ఛ పూర్తిగా హరించుకుని పోతుందని విమర్శించారు.

# మొదటిరోజు ఎప్‌సెట్‌కు 5,010 దరఖాస్తులు

## ఏప్రిల్ 4 వరకు గడువు

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ అగ్రికల్చర్, ఫార్మసీ కామన్‌నఎంట్రన్స్ టెస్ట్(ఈఏపీ సెట్)-2025 దరఖాస్తుల ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభమైంది. మొదటి రోజు 5010 దరఖాస్తులు వచ్చినట్టు ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. మొదటిరోజు ఇంజనీరింగ్‌కి 3,116 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 1,891 దరఖాస్తులు వచ్చాయి. రెండింటికి మూడు దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. ఎప్ సెట్-2025 నోటిఫి కేషన్‌ను ఫిబ్రవరి 20న జారీ చేయగా.. దరఖాస్తులను శనివారం(మార్చి 1) నుంచి స్వీకరిస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఏప్రిల్ 4 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను ఏప్రిల్ 29, 30 తేదిల్లో నిర్వహించనుండగా.. ఇంజనీరింగ్ పరీక్ష లను మే 2 నుంచి 5 వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహాంచనున్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఒక సెషన్‌ను.. మధ్యాహ్నాం 3 గంటల నుంచి 6 గంటల వరకు మరో సెషన్ ను కొనసాగించనున్నట్టు ఎప్ సెట్ అధికారులు ప్రకటించారు.



బిసిసిఐ సంయుక్త కార్యదర్శి రోహన్ దేశాయితో, జగన్మోహన్‌రావు, దల్జీత్ సింగ్, సునీల్‌అగర్వాల్ తదితరులు

# టిపిఎల్‌కు బిసిసిఐ గ్రీన్‌సిగ్నల్!

## జూన్‌లో తెలంగాణ ప్రీమియర్ లీగ్ నిర్వహణకు సన్నాహకాలు

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) నిర్వహణకు బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు తెలిపారు. శనివారం ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో జరిగిన సంయుక్త కార్యదర్శి ఎన్నికలో గోవా క్రికెట్ అసోసియేషన్‌కి చెందిన రోహన్ దేశాయ్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలో హెచ్‌సీఏ ప్రతినిధిగా జగన్ మోహన్ రావు పాల్గొని రోహన్ అభ్యర్థిత్వాన్ని బలపర్చారు. ఈ ఎన్నికల అనంతరం బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి దేవాజిత్ సైకియా, ట్రెజరర్ ప్రభ్‌తేజ్ సింగ్ భాటియా, సంయుక్త కార్యదర్శి రోహన్‌తో జగన్ మోహన్ రావు, హెచ్‌సీఏ ఉపాధ్యక్షుడు దల్జీత్ సింగ్, కౌన్సిలర్ సునిల్ అగర్వాల్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. టీపీఎల్‌తో పాటు తెలంగాణలో ప్రఖ్యాతి గాంచిన మొయినుద్దౌలా గోల్డ్‌కప్‌ను తిరిగి ప్రారంభించేందుకు బీసీసీఐ సహక రించాలని జగన్‌మోహన్‌రావు కోరగా, బీసీసీఐ ఆ విజ్ఞప్తిని స్వాగతించింది. ఐపీఎల్ ముగిశాక జూన్‌లో టీపీఎల్ నిర్వహణకు బీసీసీఐ అనుమతి ఇచ్చిందని జగన్ మోహన్ రావు తెలిపారు. అలానే రాష్ట్రంలో క్రికెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూడా బీసీసీఐ సహకరించాలని జగన్‌మోహన్‌రావు చేసిన విన్నపాన్ని బోర్డు కార్యవర్గసభ్యుల నుంచి సంపూర్ణ మద్దతు లభించింది.

# బ్లాక్ లిస్ట్‌లో సాగు భూములు

## అర్హత ఉన్నా అందని రైతు భరోసా

## సమస్య పరిష్కారానికి వ్యవసాయ శాఖ

## మూడెకరాలకు సాయంపై వీడని సస్పెన్స్

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** రైతులకు పెట్టుబడి సాయం రైతు భరోసాను అర్హులైన రైతులందరికీ అందించే పనిలో వ్యవసాయ శాఖ నిమగ్నమైంది. సాగుయోగ్యమైన భూములు సైతం బ్లాక్ లిస్టులోకి వెళ్లడంతో పలువురు అర్హులైన రైతులకు భరోసా నిధులు అందకుండా పోయాయి. ఒక సర్వే నెంబర్‌లో పదిహేను ఎకరాల భూమి ఉండగా, అందులో ఐదెకరాలు మాత్రమే సాగుకు యోగ్యం కాని భూమి ఉంది. అయితే, ఆ సర్వే నెంబర్‌లో మిగిలిన 10 ఎకరాలు కూడా బ్లాక్ లిస్టులోకి వెళ్లడం వల్ల ఆయా రైతులకు పెట్టుబడి సాయం జమకాలేదని తెలుస్తోంది. దీంతో ఈ సమస్యను పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. రెవెన్యూ అధికారుల సహాయంతో ఈ సమస్యను పరిష్కరించి అర్హులైన రైతుల ఖాతాల్లో డబ్బును జమ చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో త్వరలోనే భరోసా సొమ్ము రైతుల ఖాతాల్లో జమ అయ్యే అవకాశం ఉంది. మరోవైపు మూడెకరాలు పైబడిన రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు ఎప్పుడు పడుతాయన్న అంశంపైనా సస్పెన్షన్ కొనసాగుతుంది. వ్యవసాయ శాఖ ఎప్పటికప్పుడు రైతుల జాబితాను ఆన్ లైన్‌లో ఆర్థిక శాఖకు అప్ డేట్ చేయాలి. అందుకు అనుగుణంగా ఆర్బీఐకి, అటు నుంచి రైతుల ఖాతాలకు పెట్టుబడి సాయం జమ అవుతుంది. అయితే, రైతుల వివరాలను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసి బిల్లులు రిలీజ్ కోసం ఆర్థిక శాఖకు పంపినట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. కానీ, ఇప్పటికీ మూడు విడతల్లో మూడు ఎకరాల వరకు 3 వేల కోట్ల రూపాయల వరకూ జమ చేసిన ఆర్థిక శాఖ మిగిలిన రైతు భరోసాను పక్కనపెట్టింది. కొన్ని సాంకేతిక సమస్యలు రావడం వల్లే ఈ ప్రాసెస్ ఆగిపోయినట్లు ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే, త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని అంటున్నారు. ఈ నెలలో మూడెకరాలు పైబడిన అర్హులైన రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయని అధికారులు వెల్లడిస్తున్నారు. కాగా తెలంగాణ ప్రభుత్వం ఎకరానికి ఏడాదికి 12 వేల రూపాయల చొప్పున రెండు విడుతల్లో రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మూడు విడుతల్లో మూడెకరాల వరకు రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది.

# ఎస్ఎల్‌బిసి సంఘటనపై బిఆర్ఎస్ మొసలికన్నీరు

## చొప్పదండి ఎమ్మెల్యే సత్యం

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** ఎస్ ఎల్ బి సి ఘటన పై బిఆర్ ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విమర్శించారు గాంధీ భవన్‌లో విలేకరులతో శనివారం ప్రమాదం జరిగిన కొన్ని నిమిషాల్లోనే సిఎం స్పందించారని ఆయన గుర్తుచేశారు. ప్రాణానష్టం జరుగకుండా అధికారులను, మంత్రులకు ఆదేశాలు ఇచ్చారని వివరించారు. ఇలాంటి సంఘటన జరుగడం బాధాకరం అని ఆవేదనచెందారు.

బీఆర్ఎస్ శవ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.

ప్రజలు బుద్ది చెప్పిన బీఆర్ఎస్ నాయకుల్లో ఇంకా మార్పు రాలేదు. నా నియోజకవర్గం లో(కొండగట్టు) అనుకోని బస్ ప్రమాదం జరిగితే కనీసం అప్పుడు సిఎం గా ఉన్న కేసీఆర్ స్పందించలేదు, మాట్లాడలేదు.

ఇంకా అనేక సంఘటనలో కేసీఆర్ కనీసం స్పందించిన పరిస్థితి లేదు.

ఎక్కువగా మాట్లాడితే ఎక్కువ మైలేజ్ వస్తుందని అనుకుంటే తప్పేఅని భాష్యం చెప్పారు.

# నీరా కేఫ్‌ను కల్లుగీత కార్పొరేషన్‌కు అప్పగించాల్సిందే

## ప్రభుత్వానికి గౌడ సంఘాల అల్టిమేటం



సమావేశంలో పాల్గొన్న మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, స్వామిగౌడ్, పల్లె రవికుమార్

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నీరా కేఫ్ గౌడ జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అని, అలాంటి నీరా కేఫ్‌ను ప్రైవేట్ వ్యక్తులకు కాకుండా కల్లుగీత కార్పొరేషన్‌కు అప్పగించాలని గౌడ సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు శనివారం నెక్లెస్‌రోడ్‌లోని నీరాకేఫ్‌లో కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్‌తోపాటు వివిధ గౌడ సంఘాల నాయకులు పాల్గొన్నారు. మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ నీరా కేఫ్ గౌడుల ఆత్మగౌరవ ప్రతీక అని అన్నారు. ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే ఊరుకునేది లేదని, కల్లుగీత కార్పొరేషన్‌కు అప్పగిస్తామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ హామీ మేరకు మహాధర్నాను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని చెప్పారు. పూర్తి హక్కులతో కల్లుగీత కార్పొరేషన్‌కు అప్ప గించకపోతే యధావిధిగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ మాట్లాడుతూ తమ హక్కుల సాధనకు రాజకీయాలకు అతీతంగా గౌడులు సంఘటితమై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో పలు తీర్మానాల చేశారు. వారం రోజులుగా నీరాకేఫ్ రక్షణ కోసం ఆందోళన చేస్తున్న కారణంగా ప్రభుత్వం ఒక సర్క్యులర్ జారీ చేసిందని అందుకే మహా ధర్నా కార్యక్రమాన్ని వాయిదా వేసుకోవడం జరిగింద న్నారు. ప్రభుత్వం ఇచ్చిన అన్ని వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని రాష్ట్రంలో ఒక 'తెలంగాణ గౌడ మహాసభ'ను ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు.

# డ్యాన్స్‌మాస్టర్ మోసం చేశాడని యువతి బలవన్మరణం

## సెల్ఫీ విడియో తీసుకొని ఉరేసుకున్న వైనం

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త :** ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని ఐదు సంవత్సరాలుగా సహజీవనం చేస్తూ చివరికి మోసం చేశాడని, తన చావుకు డ్యాన్స్ మాస్టరే కారణమని సెల్ఫీ వీడియో తీసుకుని ఓ యువతి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకు న్నసంఘటన ఖమ్మం రూరల్ మండలం,పొన్నెకల్లు గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఖమ్మం రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నగరంలోని, బ్యాంక్ కాలనీకి చెందిన మంగళగిరి శ్రీనివాస్ రావుకు శ్రీ కళ్యాణి (కావ్య) (32) కూతురు ఉంది. కళ్యాణి ఖమ్మంలోని ఓ హోటల్ లో ప్రయివేట్ ఉద్యోగం చేస్తుంది. ఖమ్మంలోని రమణగుట్ట ప్రాంతానికి చెందిన వేల్పుల అభిలాష్ అనే యువకుడు హైదరాబాద్‌లో ఢీ షోలో డ్యాన్సర్‌గా పని చేస్తుంటాడు.

కొంతకాలంగా ఖమ్మం రూరల్ మండలం, పొన్నేకల్లు గ్రామంలోని తన అమమ్మగారి ఇంట్లో ఉంటున్నాడు. కళ్యాణికి డ్యాన్స్ మాస్టర్ అభిలాషకు 5 సంవత్సరాల క్రితం ఖమ్మంలో పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారింది. వీరు ఐదు సంవత్సరాలుగా ప్రేమించు కుంటున్నారు. అయితే కొన్ని నెలలుగా డ్యాన్స్ మాస్టర్ అభిలాష్ కళ్యాణిని పట్టించుకోవడం లేదు. శనివారం ఉదయం కళ్యాణితో మాట్లాడాలని పొన్నేకల్లు రావాలని ఫోన్ చేసి పిలిచాడు. వెంటనే కళ్యాణి పొన్నేకల్లులోని అభిలాష్ ఇంటికి చేరుకుంది. వారి మధ్య పెండ్లి వ్యవహారం రావడంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో తనను కాదని వేరే యువతిని పెండ్లి చేసుకుంటున్నాడని, తనను ప్రేమించి పెండ్లి చేసు కుంటానని నమ్మించి మోసం చేశాడని, తను చనిపోతున్నానని తన చావుకు అభినే కారణమని కళ్యాణి సెల్ఫీవిడియో తీసి అభి ఇంట్లోనే ఫ్యానుకు ఉరి వేసుకుంది. ఇది గమనించిన అభి కుటుంబసభ్యులు తలుపులు పగులగొట్టి కళ్యాణిని ఖమ్మంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే కళ్యాణి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కళ్యాణి తండ్రి శ్రీనివాస్‌రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఇన్‌స్పెక్టర్ ముష్క రాజు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్రం తలదించుకునేలా విమర్శలు చేయడమా?

## ఎమ్మెల్సీ కవితపై విప్ అడ్లూరి లక్ష్మణ్ విసుర్లు

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** లిక్కర్ స్కాం తో ఎమ్మెల్సీ కవిత తెలంగాణ సమాజం తల దించుకునేలా, రాష్ట్ర పరువు తీశారని ఆమె కూడా ఎస్ఎల్‌బిసి, ఇతర విషయాలలో విమర్శలు చేయ డం విడ్డూరం అని విప్ అడ్లూరి లక్ష్మణ్ విమ ర్శించారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్‌బిసి దర్ఘటనపై మాజీ మంత్రులు ఎవరు మాట్లాడడం లేదు కానీ కేవలం కవిత, హరీశ్‌రావు, కేటీఆర్ ముగ్గురే మాట్లాడు తున్నారని అన్నారు. బీఆర్ఎస్ హయంలో కొండ గట్టు ప్రమాదం, 10వ ప్యాకేజీలో జరిగిన ఘటన పై ఎప్పుడు వారు స్పందించలేదు అడ్లూరి గుర్తుచేసుకున్నారు. ఎస్ఎల్‌బిసి ఘటన పై ప్రభుత్వం చాలా ఫాస్ట్ గా స్పందించిందని ఆయన స్వోత్కర్షలు చెప్పుకొన్నారు. ఇలాంటి ఘటనల పై ప్రతిపక్షంలో ఉన్నవారు సలహాలు సూచనలు చేసి ఘటన స్థలానికి రావాల్సింది. కానీ సిఎం రేవంత్ రెడ్డిని తిట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆవేదన చెందారు.

గతంలో కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నపుడు కాళేశ్వరానికి వెళ్ళనివ్వకుండా బీఆర్ఎస్ అడ్డుకుందని నెమరేసుకొన్నారు. 10 ఏళ్లలో ఎస్సి, ఎస్టీలు పెట్టుకున్న ఇండస్ట్రీస్ సబ్సిడీ డబ్బులు ఇవ్వలేదని అన్నారు. బీఆర్ఎస్ 2వేల కోట్ల సబ్సిడీ ఎమోంట్ ఇవ్వలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ని అడ్రెస్స్ లేకుండా ప్రజలు చేస్తారని జోస్యం చెప్పారు. 14 నెలలుగా మేము ప్రజలతో ఉంటున్నామని ఆయన అన్నారు.. హారీష్ రావు, కేటీఆర్, కవిత ఇష్టం వచిన్నట్లు మాట్లాడు తున్నారని గుర్తుచేశారు. మా నియోజకవర్గాలలో బిఆర్ఎస్ హయాంలో సాగు, తాగు నీరు ఇవ్వలేదని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనా పై మా 14నెలల పాలనా పై ఎలాంటి చర్చకు వచ్చిన మేము సిద్ధం అని ఆయన అన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు ఎస్ ఎల్ బిసి వద్దకు రాలేదని ప్రశ్నించారు. దేశం లో తెలంగాణ కూడా ఉంది కదా అని ఆయన సందేహం వ్యక్తంచేశారు. కేంద్రంలో అధికారం లో ఉంది బీజేపీ యే కదా అనుమానం వ్యక్తీకరించారు. కేంద్ర ఇరిగేషన్ మంత్రి ఎందుకు ఒక నోట్ కూడా విడుదల చేయలేదు అని నిలదీశారు. మేము మీకు అండగా ఉంటామని ఎందుకు మాట్లాడలేదు అని ప్రశ్నించారు. ఎస్ ఎల్ బిసి ఘటన పై మా సిఎం గారు చాలా బాధలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం ఎస్ ఎల్ బిసి ఘటన బాధితులకు అండగా ఉంటుందని హామి ఇచ్చారు.

# సాగు, మంచి నీటి సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా బడ్జెట్

**విజయవాడ మార్చి1, ప్రభాతవార్త ప్రతినిధి:** కరవు ప్రాంతాల సాగు, మంచి నీటి సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా తక్కువ వ్యయంతో త్వరగా ఆయకట్టుకు నీరివ్వగల ప్రాజెక్టుల నిర్మాణమే ప్రధానాంశంగా జలవనరులశాఖ కు ప్రభుత్వం కేటాయింపులు జరిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఒక్క సాగునీటి రంగానికే రూ.18019 కోట్లు బడ్జెట్‌ను కూటమి ప్రభుత్వం కేటాయించింది. ఇందులో చిన్ననీటి పారుదలకు రూ.877 కోట్లు కేటాయించింది. పోలవరం ప్రాజెక్టుకు అత్యధికంగా రూ.5756 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో మొత్తం 82 ప్రాజెక్టులకు పైగా నిర్మాణంలో ఉన్నాయి. పోలవరం సహా అన్ని ప్రాజెక్టులూ పూర్తిచేయాలంటే రూ.164815 కోట్లు అవసరమని తేల్చారు. గడిచిన ఐదేళ్లలో సాగునీటి రంగాన్ని జగన్ ప్రభుత్వం విధ్వంసం చేసింది. సంగం బ్యారేజీ నెల్లూరు బ్యారేజీ వంటి రెండు మూడు చిన్న ప్రాజెక్టులు తప్ప అనేక ప్రాజెక్టులు ప్రభుత్వంలో పడకేశాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడగానే పోలవరం ప్రాజెక్టును పట్టాలకు ఎక్కించింది. కేంద్రం నుంచి తొలిదశ పూర్తిచేసేందుకు అవసరమైన రూ.12వేల కోట్లకు పైగా నిధులనుమంజూరు చేయించుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దీనికి రూ.3112 కోట్లు ఖర్చుచేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఎడమ కాలువతో పాటు ప్రధాన డ్యాం పనులకూ కలిపి రూ.5756 కోట్ల ఖర్చుకు ప్రతిపాదించింది. హంద్రీనీవా సుజల స్రవంతి లైనింగ్ పూర్తిచేసి ఉమ్మడి కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు నీళ్లు ఇచ్చేందుకు అడుగులు వేస్తున్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం ద్వారా అక్కడి మూడు ఉమ్మడి జిల్లాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలనేది ప్రభుత్వ సంకల్పం. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి వరద సమయంలో ఉత్తరాంధ్ర జిల్లాలకు నీళ్లు పారించవచ్చు.

# రుద్రాక్షల పల్లకిలో స్వామి అమ్మవార్లు దర్శనం

**శ్రీకాళహస్తి-ప్రభాతవార్త**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామిఅమ్మవార్లు రుద్రాక్షల పల్లకిలో భక్త జనులకు దర్శనమిచ్చారు. శుక్రవారం రాత్రి నుంచి పట్టణంలో ఎటు చూసిన భక్తులే స్వామి అమ్మవార్ల వివాహ వేడుకల్లో పరవశించారు. శనివారం వేకువ జామున జరిగిన వివాహానికి భారీ ఎత్తున కానుకలు సమర్పించారు. ఉదయం నూతన వధూవరులు భక్తుల నీరాజనాల్ని అందుకుంటూ హారతులందుకుంటూ ముందుకు సాగారు. బాబూ అగ్రహారం, నగరి వీధి, బజారు వీదుల్లో భక్తుల నుంచి హారతులందుకుంటూ ఉదయం 9గంటలకు బిక్షాల గాలిగోపురం పక్కనే ఉన్న ఏనుగుల మండపం వద్దకు చేర్చారు. అక్కడ సంప్రదాయ డోలు, సన్నాయి కళాకారులు ఆదమరచి నాట్యాలు చేస్తూ ఆలయానికి చేర్చారు. ఆలయానికి చేరిన తరువాత అల ంకార మండపం నుంచి మళ్ళీ స్వామి అమ్మవార్లను గ్రామోత్సవానికి ఆలయం నుంచి బోయిలు మోసుకుంటూ పట్టణంలో ఊరేగింపు సాగించారు. స్వామి అమ్మవార్లు రుద్రాక్షల పల్లకిల్లో పయనిస్తుండగా

'రుద్రాక్షల కదలిక శివ శివా అన్నట్లు' వినబడింది. ఉత్సవాల్ని నాలుగు మాడావీధులతో పాటు బాబూఅగ్రహారం మీదుగా సాగించారు.

# రాష్ట్రంలో సచివాలయాల హేతుబద్ధీకరణ ప్రారంభం

**విజయవాడ, మార్చి 1. ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సచివాలయాల హేతుబద్ధీకరణ ప్రారంభమైంది. ఏపీ సేవ పోర్టల్‌లో క్లస్టర్ల ఏర్పాటు, సచివాలయ అనుసంధానం చేయనున్నారు. ఈ మేరకు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు ఏపీ ప్రభుత్వం అధికారాలను అప్పగించింది. ప్రతీ క్లస్టర్ పరిధిలో రెండు నుంచి మూడు సచివాలయాలు ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సచివాలయాల సిబ్బందిని మూడు కేటగిరీలుగా విభజన చేసింది. హేతుబద్ధీకరణ చేసే క్రమంలో 2,500 కంటే తక్కువ జనాభా ఉన్న సచివాలయాల్లో ఆరుగురు, 2,500 నుంచి 3,500 మధ్య ఉన్న సచివాలయాల్లో ఏడుగురు, 3,500 మంది కంటే ఎక్కువ ఉన్న సచివాలయాల్లో ఎనిమిది మంది సిబ్బంది ఉంటారు. ఈ మేరకు మండలాల వారీగా కసరత్తు జరుగుతోంది. సగటున ఒక సచివాలయం పరిధిలో నాలుగువేల కంటే ఎక్కువ జనాభా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. మూడు కేటగిరీలుగా విభజించి సిబ్బందిని హేతుబద్ధీకరించాలని నిర్ణయించారు. హేతుబద్ధీకరణ తర్వాత పంచాయతీ కార్యదర్శి/వార్డు అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శులను గ్రామ/వార్డు హెడ్‌గా పిలుస్తారు. సచివాలయాలపై పర్యవేక్షణకు మండల, జిల్లాస్థాయిలో వేర్వేరుగా కార్యాలయాలు ఏర్పాటు చేసి సిబ్బందిని నియమిస్తారు. జనాభా ప్రాతిపదికగా గ్రామ, వార్డు సచివాలయాలను హేతుబద్ధీకరించనున్నారు. గత ప్రభుత్వంలో ఏర్పాటైన ఈ వ్యవస్థను గాడిన పెట్టడంతోపాటు పని భారం, జనాభా సంఖ్యను పరిగణనలోకి తీసుకుని సిబ్బందిని సర్దుబాటు చేస్తారు. దీనికి సంబంధించి ఏపీ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వుల్లో భాగంగా ఆయా జిల్లాలో జనాభా సంఖ్య మేరకు సచివాలయాలకు సిబ్బందిని కేటాయిస్తారు. మిగులు సిబ్బందిని సంబంధిత శాఖలకు పంపిస్తారు.

# రాష్ట్ర అసెంబ్లీ , హైకోర్టులలో సూపర్ బ్లాకులు

## 1816 కోట్ల అంచనా వ్యయంతో సీఆర్డీఏ టెండర్లు

**రాజంపేట అర్బన్, మార్చి 1 ప్రభాతవార్త** రాష్ట్ర రాజధాని అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్ల వ్యవహారం తుది అంకానికి చేరింది. ఈనెల 10 నుంచి రాజధాని అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని రాష్ట్ర పట్నాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రకటించిన నేపథ్యంలో తాజాగా శనివారం ఏపీ సిఆర్డిఏ 1816 కోట్ల వ్యయంతో రాష్ట్ర అసెంబ్లీ హైకోర్టు నిర్మాణ పనులలోభాగంగా సూపర్ బ్లాకులు నిర్మించేందుకు టెండర్లను ఆహ్వానించింది. రాష్ట్రమంత్రి ఇప్పటికే 48 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు టెండర్లు పిల్చామని చెప్పిన తర్వాత ప్రస్తుతం మరో 1800 కోట్లకు టెండర్ల పిలచడంతో 50వేల కోట్లకు దగ్గరగా టెండర్లు చేరాయి. రాష్ట్ర అసెంబ్లీ నిర్మాణంలో భాగంగా 768 కోట్ల అంచనా వ్యయంతో ఇన్వెస్టిగేషన్ ,డిజైన్ ,నిర్మాణం ,సివిల్ పనులు ,సూపర్ స్ట్రక్చర్లను బి+జి+3 ఫ్లోర్ల నిర్మాణం చేపట్టడంతో పాటు అసెంబ్లీ భవనాలలో సూపర్ బ్లాక్ ఈ అమరావతి కాంప్లెక్స్ నిర్మాణాన్ని కూడా చేపట్టనున్నారు. అలాగే 1048 కోట్ల అంచనా వ్యయంతో రాష్ట్ర హైకోర్టు డిజైన్ కన్స్ట్రక్షన్ సివిల్ పనులతో పాటు ఏడు ఫ్లోర్ల నిర్మాణాన్ని చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. హైకోర్టు నిర్మాణంలో కూడా సూపర్ బ్లాక్ ఖీఎఫ్ ఖీ నిర్మించనున్నారు. అసెంబ్లీ, హైకోర్టు నిర్మాణాలను ఫైవ్ స్టార్ రేటింగ్ స్థాయిలో పనులు చేపట్టాలని టెండర్ నోటిఫికేషన్లో పేర్కొన్నారు. ఈ 1816 కోట్ల పనులకు సంబంధించి టెండర్లు దాఖలుకు మార్చి 17 చివరి గడువుగా పేర్కొన్నారు.

## సాత్విక్ సాయిరాజ్ తండ్రి మరణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం

**విజయవాడ, మార్చి 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆసియా క్రీడల ఛాంపియన్ షట్లర్ సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి తండ్రి ఆర్ కాశీ విశ్వనాథం మృతిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. 65 ఏళ్ల కాశీ విశ్వనాథం గారు గుండెపోటుతో ఇటీవల మరణించారు. రిటైర్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా కాశీ విశ్వనాథం ఎంతోమంది యువ క్రీడాకారులను తీర్చిదిద్దారని ముఖ్యమంత్రి అన్నారు. సాత్విక్ సాయిరాజ్ త్వరలో ప్రతిష్టాత్మక ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు అందుకునే వేళ కాశీ విశ్వనాథ్ లేకపోవడం బాధాకరమన్నారు. సాత్విక్ సాయిరాజ్‌కు ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సానుభూతి వ్యక్తం చేశారు.

# గ్రూపు-2 పోస్టులను మూడు వేలకు పెంచండి

## తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** గ్రూప్-2 పోస్టులను 783 నుంచి 3వేలకు పెంచాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం సిఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. గ్రూప్-2 పోస్టులు పెద్ద మొత్తంలో ఖాళీలు ఉంటే సంబం ధిత శాఖ అధికారులు తప్పుడు లెక్కలు చేసి తక్కువ చూపిస్తున్నా రన్నా రు. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండ లాలకు మున్సిపాలిటీలకు కొత్త పోస్టులు మం జూరు చేయలేదని వీటిని వెంటనే మంజూరు చేయాలి. అలాగే గ్రూప్-2లో శాఖల ఆధారంగా 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తిస్థాయిలో లెక్కించి భర్తీ చేయాలన్నారు. రాష్ట్రంలో 131 మండలాలు, 30 రెవెన్యూ డివిజినల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 25 డిఎస్‌పి ఆఫీసులు, 31 పోలీస్ సర్కిల్స్, 7 పోలీస్ కమిషనరేట్లు, 4,383 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయని వీటికి కొత్తపోస్టులు మంజూరు చేయలేదని, వెంటనే వీటికి పోస్టులు మంజూరు చేయాలన్నారు. అలాగే పదేళ్లుగా గ్రూప్-1 స్థాయి పోస్టులు, గ్రూప్-2 పోస్టుల్లో ఎంతమంది రిటైర్ అయ్యారు. ఎంతమందికి ప్రమోషన్లు ఇచ్చారు.

# '14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో' ట్రైలర్ లాంచ్

దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు చేతులు మీదుగా 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో ట్రైలర్ విడుదలైంది. యూత్‌ని కట్టిపడేసే కంటెంట్‌తో వస్తున్న తాజా చిత్రం 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో. సత్య ఆర్ట్స్ ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్‌పై సత్య కోమల్ నిర్మిస్తున్న 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో పి.ఏ దీపక్ 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో చిత్రానికి పనిచేయడం విశేషం. ఈ చిత్రం ట్రైలర్ విడుదలచేసిన రాఘవేంద్ర రావు సినిమా కాస్ట్ అండ్ క్రూ ను అభినందించారు. నేటి తరానికి కనెక్ట్ అయ్యేలా ఉందని మెచ్చుకున్నారు. మార్చి 7న విడుదల అవుతున్న 14 డేస్‌చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని కోరారు. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలలో నటించిన అంకిత్ కొయ్య హీరోగా నటిస్తుండగా ఆయన సరసన శ్రియ కొంతం హీరోయిన్‌గా నటిస్తున్నారు. సినిమా ఆద్యంతం యువతను ఆకట్టుకునేలా, లవ్, కామెడీ సన్నివేశాలతో తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తుంటే అర్థం అవుతుంది. గర్ల్ ఫ్రెండ్‌ను కలవడానికి వెళ్లిన కుర్రాడు అనుకోకుండా అదే ఇంట్లో 14రోజులు ఉండాల్సి వస్తే ఏంటి పరిస్థితి అనే పాయింట్ చుట్టూ అల్లుకున్న కథ ఇది. అమ్మాయి వాళ్ల తల్లిదండ్రులకు, తాతాకు ఈ విషయాన్ని తెలియకుండా హీరోయిన్ ఎలాంటి పాట్లు పడింది అనేది చాలా ఆసక్తిగా ఉంది. వెన్నెల కిషోర్ పాత్ర కూడా చాలా కెమెడీగా తీర్చిదిద్దినట్లు ట్రైలర్‌లో కనిపిస్తుంది. ఇక ఫుల్ సినిమాలో ఆయన కామెడీ ఏ రేంజ్‌లో ఉంటుందో చూడాలి. శ్రియ కొంతం హీరోయిన్‌గా నటిస్తున్నారు. తన స్క్రీన్ ప్రజెన్స్ చాలా బాగుంది. స్క్రీన్‌పై చాలా గ్లామరస్‌గా కనిపిస్తున్నారు. అంకిత్ కొయ్య, శ్రియ కొంతంలతో పాటు ఇంద్రజ, వెన్నెల కిషోర్, ప్రశాంత్ శర్మ తదితరులు నటిస్తున్నారు. దర్శకుడు పూరి జగన్నాథ్ అసోసియేట్‌గా పనిచేసిన శ్రీ హర్ష మన్నె 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో చిత్రంతో డెబ్యూగా ఎంట్రీ ఇస్తున్నారు. శ్రీ హర్ష మన్నె అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి స్క్రిప్ట్ కోర్స్ పూర్తి చేశారు. చిత్రాన్ని శ్రీ హర్ష మన్నె దర్శకత్వం వహించారు. సౌండ్ మిక్సింగ్ విభాగంలో గ్రామీ అవార్డును అందుకున్న మంచి సినిమాను ప్రేక్షకులకు అందించాలనే తపనతో సత్యకోమల్ ఖర్చుకు వెనకాడకుండా ఈ సినిమాను నిర్మించారు.



# హిమాలయాల్లో రెక్కీ చేస్తున్న 'అఖండ 2: తాండవం'

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ అఖండ 2: తాండవం కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నంద మూరి సమర్పిస్తున్నారు. అఖండ 2: తాండవం షూటింగ్ శర వేగంగా జరుగుతోంది. ప్రస్తుతం డైరెక్టర్ బోయపాటి శ్రీను ఈ సినిమా కోసం హిమాలయాల్లో రెక్కీ చేస్తున్నారు. హిమాలయాల్లోని అద్భుతమైన ప్రదేశాలలో కొన్ని ఎక్స్‌ట్రార్డినరీ సన్నివేశాలను చిత్రీకరించ దానికి ఆయన సిద్ధమవుతున్నారు. ఈసన్నివేశాలు మూవీలో మెయిన్ హైలైట్ కానున్నాయి. హై బడ్జెట్‌తో భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సీక్వెల్‌లో సంయుక్త ఫీమేల్ లీడ్‌గా కనిపించనుంది. సంగీత సంచలనం ఎస్ థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ సిరాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్ వంటి అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. అఖండ 2 పాన్ ఇండియా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ చిత్రం దసరా పండుగ సందర్భంగా సెప్టెంబర్ 25, 2025న థియేటర్లలోకి రానుంది. నటీనటులు: గాడ్ ఆఫ్ మాస్ నందమూరి బాలకృష్ణ, సంయుక్త, ఆది పినిశెట్టి సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపి ఆచంట, బ్యానర్: 14 రీల్స్ ప్లస్, సమర్పణ: ఎం తేజస్విని నందమూరి, సంగీతం: థమన్ ఎస్, డీవోపీ: సి రాంప్రసాద్, ఆర్ట్: ఏఎస్ ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, ఫైట్స్: రామ్ లక్ష్మణ్, పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.



# 'కోర్టు-స్టేట్ వర్సెస్ ఎ నోబడీ' గ్లింప్స్ విడుదల

నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్ చేస్తున్న మూవీ కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహారించారు. ఈ చిత్రం మార్చి 14న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఫస్ట్ గ్లింప్స్, ఫస్ట్ సింగిల్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన తర్వాత మేకర్స్ ఒక ఆసక్తికరమైన గ్లింప్స్ ద్వారా సినిమా ట్రైలర్ గురించి అనౌన్స్ చేశారు. వీడియోలో హర్ష్ రోషన్ పాత్ర అతను ఫోన్‌లో మాత్రమే మాట్లాడిన తన గర్ల్ ఫ్రండ్‌ని కలవమని ఉత్సాహంగా అడుగుతున్నట్లు చూపిస్తుంది. మరొక సన్నివేశంలో ఒక క్లయింట్ న్యాయవాదితో మీటింగ్ షెడ్యూల్ చేయడానికి ప్రయత్నిస్తాడు, అతని అసిస్టెంట్, ప్రియదర్శి శుక్రవారం ఏదో ముఖ్యమైన విషయం గురించి సూచిస్తాడు. సినిమా థియేటర్లలోకి రావడానికి వారం ముందు మార్చి 7న ట్రైలర్ విడుదల అవుతుందని రివిల్ చేస్తూ క్లిప్ ముగుస్తుంది. ముందుగా రివిల్ చేసినట్లు సినిమా పోక్సో చట్టం నేపథ్యంలో వుంటుంది, ఇది క్లిష్టమైన, సోషల్ ఇష్యూని ప్రస్తావిస్తుంది. శివాజీ, సాయి కుమార్, రోహిణి, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్, రాజశేఖర్ అనింగి, సురభి ప్రభావతి, విశిక, వడ్లమాని శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం పని చేస్తున్నారు. దినేష్ పురుషోత్తమన్ తన అద్భుతమైన సినిమాటోగ్రఫీ అందించగా, విఠల్ కోసనం ఆర్ట్ డైరెక్టర్, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటింగ్‌ను నిర్వహిస్తున్నారు. స్క్రీన్‌ప్లేను కార్తికేయ శ్రీనివాసులు, వంశీధర్ సిరిగిరి రాశారు. తారాగణం: ప్రియదర్శి, శివాజీ, సాయి కుమార్, రోహిణి, హర్షవర్ధన్, హర్ష్ రోషన్, శ్రీదేవి, శుభలేఖ సుధాకర్, రాజశేఖర్ అనింగి, సురభి ప్రభావతి, విషిక, వడ్లమాని శ్రీనివాస్, సాంకేతిక సిబ్బంది: సమర్పణ: నాని నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, సహ నిర్మాత: దీప్తి గంటా, బ్యానర్: వాల్ పోస్టర్ సినిమా, కథ, దర్శకత్వం: రామ్ జగదీష్, డీవోపీ: దినేష్ పురుషోత్తమన్, సంగీతం: విజయ్ బుల్గానిన్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, ఆర్ట్: విట్టల్ కోసనం.



నివేత థామస్ నయా లుక్



# పాన్ ఇండియా ఫిల్మ్ 'నాగబంధం'

విరాట్ కర్ణ హీరోగా, అభిషేక్ నామా దర్శకత్వంలో, కిషోర్ అన్నపురెడ్డి నిర్మాతగా విరీ స్టూడియోస్, ఇన్ అసోసియేషన్ విత్ అభిషేక్ పిక్చర్స్ పాన్ ఇండియా ఫిల్మ్ 'నాగబంధం' క్రూషియల్ రోల్ లో వెర్సటైల్ యాక్టర్ అనసూయ భరద్వాజ్ యంగ్ హీరో విరాట్ కర్ణ హైలీ యాంటిసిపేటెడ్ పాన్ఇండియా మూవీ 'నాగబంధం'. ప్యాషనేట్ ఫిల్మ్ మేకర్ అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతోంది. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో వెర్సటైల్ యాక్టర్ అనసూయ భరద్వాజ్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం షూటింగ్ లో పాల్గొంటున్న ఆమె సెట్స్ నుంచి ఫోటో షేర్ చేశారు. రాయల్ లుక్ లో కనిపిస్తున్న చేతులుని ప్రజెంట్ చేసే ఈ ఫోటో చాలా క్యురియాసిటీ పెంచింది. 'ది సీక్రెట్ ట్రెజర్' అనే ట్యాగ్‌లైన్‌తో 'నాగబంధం' ఒక ఎపిక్ అడ్వెంచర్‌గా రూపుదిద్దుకుంటోంది. అభిషేక్ నామా కథ, స్క్రీన్‌ప్లే రెండింటికీ తనదైన విజన్‌ను తీసుకువస్తున్నారు. విరీ స్టూడియోస్ ఆధ్వర్యంలో కిషోర్ అన్నపురెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా గర్వంగా సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో విరాట్ కర్ణ హీరో, నభా నటేష్, ఐశ్వర్య మీనన్ హీరోయిన్స్, జగపతిబాబు, రిషభ్ సహానీ, జయప్రకాష్, జాన్ విజయ్, మురళీ శర్మ, అనసూయ, శరణ్య, ఈశ్వరిరావు, జాన్ కొక్కెన్, అంకిత్ కొయ్య, సోనియా సింగ్, మాథ్యూ వర్గీస్, జాసన్ షా, బి.ఎస్.అవినాష్, బేబి కియరా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పాన్ ఇండియన్ ఫిల్మ్ నాగబంధం ఒక పురాణ ఇతిహాసాల నుంచి తీసుకున్న కథాంశాన్ని మిళితం చేస్తూ పద్మనాభస్వామి, పూరీ జగన్నాథ దేవాలయాల వద్ద ఇటీవల కనుగొనబడిన గుప్త నిధుల నుంచి ప్రేరణ పొంది, ఆధ్యాత్మిక సాహసోపేతమైన ఇతివృత్తాలతో వుంటుంది. ఈ పవిత్ర స్థలాలను రక్షించే నాగబంధం పురాతన ఆచారాలపై దృష్టిసారించి, భారత దేశంలోని విష్ణు దేవాలయల చుట్టూ ఉన్న రహస్యాన్ని నాగబంధంలో అద్భుతంగా ప్రజెంట్ చేస్తున్నారు. ఈ చిత్రం అసాధారణమైన నిర్మాణ విలువలు, అత్యాధునిక విఎఫ్ఎక్స్ హై -ఆక్టేన్ అడ్వెంచర్‌కి ప్రామిస్ చేస్తోంది. ఈ చిత్రానికి సౌందర్ రాజన్ ఎస్ డీవోపీగా పనిచేస్తున్నారు. అభే సంగీతదర్శకుడు. కళ్యాణ్ చక్రవర్తి డైలాగ్స్ రాయగా, ఆర్‌సీ ప్రణవ్ ఎడిటర్, అశోక్ కుమార్ ప్రొడక్షన్ డిజైనర్, స్క్రిప్ట్ డెవలప్‌మెంట్ శ్రా1, రాజీవ్ ఎన్ కృష్ణ. నాగబంధం 2025లో తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో ఏకకాలంలో పాన్ ఇండియా లెవల్‌లో విడుదల కానుంది.



# 'మ్యాడ్ స్క్వేర్' మీట్ ది ప్రెస్

బ్లాక్ బస్టర్ చిత్రం మ్యాడ్‌కి సీక్వెల్‌గా రూపొందుతోన్న మ్యాడ్ స్క్వేర్ కోసం సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, విష్ణు ఓఐ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ పతాకాలపై హారిక సూర్య దేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సూర్య దేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. 2025, మార్చి 29న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్‌కు విశేష స్పందన లభించింది. ఈ నేపథ్యంలో ఐటీసీ కోహినూర్‌లో ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర బృందం, సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. నార్నే నితిన్ మాట్లాడుతూ, "మ్యాడ్1కి అద్భుత మైన స్పందన లభించింది. ఈసారి మ్యాడ్2 దానికి మించిఉంటుంది. థియేటర్లలో ఎవరూ సీట్లలో కూర్చొని ఉండరు. అంతలా నవ్వుతారు సినిమాచూస్తూ ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను" అన్నారు. సంగీత్ శోభన్ మాట్లాడుతూ, "మీరు టీజర్ లో చూసింది చాలా తక్కువ. సినిమాలో అంతకు మించిన వినోదం ఉంటుంది. మ్యాడ్ స్క్వేర్‌పై అంచనాలు, ఊహించిన దానికంటే ఎక్కువ ఉన్నాయి. మ్యాడ్ సినిమా సమయంలో నిర్మాత వంశీ ఒక మాట చెప్పారు. సినిమా నచ్చకపోతే టికెట్ డబ్బులు వెనక్కి ఇస్తామని. ఇప్పుడు ఆయన మాటగా నేను చెప్తున్నా, ఎవరికైనా సినిమా నచ్చకపోతే టికెట్ డబ్బులకి డబుల్ ఇచ్చేస్తాం (నవ్వుతూ). మళ్ళీ సక్సెస్ మీట్‌లో కలుద్దాం" అన్నారు. రామ్ నితిన్ మాట్లాడుతూ, "మ్యాడ్ సినిమా సమయంలో మాకు అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. మొదటి సినిమాకి అంత ఆదరణ రావడం అనేది మామూలు విషయం కాదు. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు హృదయ పూర్వక ధన్యవాదాలు. అలాగే మీడియాకి, ప్రేక్షకులకు కృతజ్ఞతలు" అన్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "మంచి సినిమా తీశాము. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాము. రెండు గంటల పాటు మనస్ఫూర్తిగా నవ్వుకోవడానికి ఈ సినిమాకి రండి. స్నేహితులతో కలిసి మా సినిమా చూసి ఎంజాయ్ చేయండి" అన్నారు. దర్శకుడు కళ్యాణ్ శంకర్ మాట్లాడుతూ, "మ్యాడ్ సినిమాను మీరందరూ చూసి ఎంజాయ్ చేశారు.



# 'అగత్యా'కి భారీ రెస్పాన్స్

ట్యాలెంటెడ్ హీరో జీవా, యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా లీడ్ రోల్స్‌లో నటించిన ఫాంటసీ హారర్ థ్రిల్లర్ 'అగత్యా'. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, వామిండియా బ్యానర్స్‌పై ఇషారి కే గణేష్, అనీష్ అర్జున్ దేవ్ నిర్మించిన ఈ చిత్రానికి ప్రముఖ గీత రచయిత పా.విజయ్ దర్శకత్వం వహించారు. రాశీఖన్నా హీరోయిన్‌గా నటిచింది. ఫిబ్రవరి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్‌తో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్ ప్రిమియర్‌లో సినిమాని వీక్షిం ఒచిన హీరో జీవా అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అందరికీ నమస్కారం. రంగం సినిమా నుంచి ఎంతగానో సపోర్ట్ చేస్తున్నారు. మీ అందరి సపోర్ట్‌కి థాంక్ యూ. 'అగత్యా' కోసం గత మూడేళ్ళుగా చాలా హార్డ్ వర్క్ చేశాం. అర్జున్, రాశితో కలిసి నటించడం మంచి ఎక్స్ పీరియన్స్. డైరెక్టర్ అద్భుతమైన స్క్రిప్ట్‌తో గొప్ప సినిమా ఇచ్చారు, సినిమాకి చాలా గొప్ప రెస్పాన్స్ వస్తోంది. అందరూ థియేటర్స్‌లో చూడాల్సిన సినిమా ఇది. హెవీ సిజీ వర్క్, వీఎఫ్ఎక్స్ వున్న సినిమా ఇది. ఇంటర్నేషన్ టెక్నికల్ టీంతో ఈ సినిమా చేశాం. అవతార్ స్థాయిలో షూట్ చేశాం. చాలా కొత్త టెక్నాలజీని వాడాం. ఆడియన్స్‌కి బిగ్ స్క్రీన్‌పై గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. మన ల్యాండ్, కల్చర్, హెరిటేజ్, మెడిషన్‌ని సెలబ్రేట్ చేసుకునే సినిమా ఇది. హారర్‌తో పాటు మంచి ఎమోషనల్ హై కూడా ఆడియన్స్ ఎక్స్‌పీరియన్స్ చేస్తున్నారు. నాకు ఇలాంటి సినిమాచేయాలని ఎప్పటినుంచో వుండేది. ఈసినిమాతో ఆ కోరిక తీరింది. దేశవ్యాప్తంగా ప్రేక్షకులుని అలరించే కంటెంట్ వున్న సినిమా. ఈ సినిమా ఫస్ట్ క్రిడిట్ డైరెక్టర్ విజయ్‌కి దక్కుతుంది. ప్రతి క్రాఫ్ట్‌లో చాలా కేర్ తీసుకున్నారు. అద్భుతమైన సెట్ వర్క్ వుంది. ఆర్ట్ డైరెక్టర్ షన్ముఖం అద్భుత మైన సెట్స్‌ని తీర్చిదిద్దారు. కెమెరా వర్క్, సౌండ్ డిజైన్ కూడా సినిమాకి స్పెషల్ హైలెట్‌గా నిలిచింది. ఈ సినిమా కోసం డైరెక్టర్ చాలా రీసెర్చ్ చేశారు. భారతీయ ఔషదాలు, వైద్యానికి సంధించిన చాలా విలువైన అంశాలు ఇందులో వున్నాయి. అవి ఆడియన్స్‌కి చాలా కొత్త అనుభూతిని పంచుతాయి. అందరికీ రిలేట్ అయ్యే సినిమా ఇది. అర్జున్‌కి నేను బిగ్ ఫ్యాన్‌ని. ఆయనతో కలసి వర్క్ చేయడం బ్లెసింగ్‌గా భావిస్తున్నాను. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. దాదాపు ఇందులో సిజీలో షూట్ చేశాం.




# మార్చి 7న 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ'

కుంచాకో బోబన్ నటించిన మలయాళ చిత్రం ఆఫీసర్ ఆన్ డ్యూటీ ఫిబ్రవరి 20న విడుదలై మంచి అద్భుతమైన రివ్యూస్‌తో బాక్సాఫీస్ వద్ద విజయవంతమైంది. ప్రియా మణి కథానాయికగా నటించగా, జగదీష్, విశాక్ నాయర్ కీలక పాత్రలు పోషించారు. జీతు అష్రఫ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మార్టిన్ ప్రక్కట్, రెంజిత్ నాయర్, సిబి చావర నిర్మించారు. ఈ చిత్రం ఇప్పుడు తెలుగులో విడుదలకు సిద్ధంగా ఉంది. ఇ4 ఎంటర్‌టైన్‌మెంట్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హక్కులను సొంతం చేసుకోగా, మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ మార్చి 7న ఈ సినిమాని గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. మేకర్స్ తెలుగు ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. ఓ కేసు ఇన్వెస్టిగేషన్‌లో భాగంగా హరిశంకర్ అనే పోలీసు అధికారి ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నాడు? ఆయన వ్యక్తిగత జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలేంటి? ఒక చిన్న నేరాన్ని దర్యాప్తు చేస్తూ ఆర్గనైజ్ నేరాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, సైకో కిల్లర్స్‌ని ఎలా వెలికితీస్తాడనే ఎలిమెంట్స్‌ని చాలా ఎక్స్‌యింటింగ్ ప్రజెంట్ చేశారు. బ్రెత్ టేకింగ్ యాక్షన్ సన్నివేశాలు, ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌లు, ఎంగేజింగ్ నెరేటివ్‌తో ట్రైలర్ ప్రేక్షకులని కట్టిపడేసింది. జేక్స్ బిజోయ్ నేపథ్య సంగీతం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాబీ వర్గీస్ రాజ్ కెమెరా వర్క్ థ్రిల్‌ని మరింత ఎలివేట్‌చేసింది. మలయాళంలో ఇప్పటికే బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన ఆఫీసర్ ఆన్ డ్యూటీ తెలుగులో స్ట్రాంగ్ ఇంపాక్ట్‌ని చూపనుందని ట్రైలర్ హామీ ఇస్తోంది. తారాగణం: కుంచాకో బోబన్, ప్రియ మణి, జగదీష్, విశాక్ నాయర్, సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: జితు అష్రఫ్, నిర్మాత: మార్టిన్ ప్రక్కత్, రెంజిత్ నాయర్ అండ్ సిబి చవర రచయిత: షాహి కబీర్, డిఓపీ: రాబీ వర్గీస్ రాజ్ సంగీతం: జేక్స్ బిజోయ్ ఎడిటర్: చమన్ చక్కో పీఆర్వో: వంశీ శేఖర్ ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ రైట్స్ ఇ4 ఎంటర్ టైన్‌మెంట్,రిలీజ్ మైత్రి మూవీ డిస్ట్రి బ్యూటర్స్.



# 'దిల్ రూబా' నుంచి లిరికల్ సాంగ్

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. "దిల్‌రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తు న్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. "దిల్ రూబా" నుంచి మోస్ట్ అవేటెడ్ సాంగ్ కన్నా నీ.. రిలీజ్ చేశారు. కన్నా నీ.. పాటను టాలెంటెడ్ మ్యుజీషియన్ సామ్ సీఎస్ అద్భుతమైన ట్యూన్‌తో కంపోజ్ చేశారు. భాస్కరభట్ల హార్ట్ టచింగ్ లిరిక్స్ అందించగా.. సత్య ప్రకాష్, మాళవిక సుందర్ మళ్లీ మళ్లీ వినేలా పాడారు. కన్నా నీ.. పాట ఎలా ఉందో చూస్తే కన్నా నీ ప్రేమ సంద్రమే, నేను నీ తీరమే, కన్నా నువ్వు నా ప్రాణమే, నేను నీ దేహమే, అలలుగా తాకగానే, కరిగిపోనా నీలో, ప్రళయమై తాండవిస్తే, అలజడే నాలో.. అంటూ గుండె లయనే అక్షరాలుగా మార్చిన లవ్ వైబ్రేషన్‌తో సాగుతుంది పాట. నటీనటులు: కిరణ్ అబ్బవరం, రుక్సర్ థిల్లాన్, తదితరులు, టెక్నికల్ టీమ్: పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్) అండ్ దుద్ది శ్రీను. ప్రొడక్షన్ డిజైనర్: సుధీర్, ఎడిటర్: ప్రవీణ్.కేఎల్, సినిమాటోగ్రఫీ: డానియేల్ విశ్వాస్, మ్యూజిక్: సామ్ సీఎస్, నిర్మాతలు: రవి, జోజో జోస్, రాకేష్‌రెడ్డి, సారెగమ. రచన, దర్శకత్వం: విశ్వ కరుణ్.



# రంగు అందం కాదు ..


కరిష్మ

ఇలా అందానికి నిర్వచనాలెన్నో తారు అందుకు తగ్గట్లే సౌందర్య ఉత్పత్తులు తయారుచేస్తారు. మరి అలా లేనివాళ్ల లేనట్లేనా? నిజానికి మన దేశంలో ఎక్కువ శాతం డస్కీ బ్యూటీలే అలాంట ప్పుడు. ఉత్పత్తులు ఎలా పనికొస్తాయ్! ఇదే ఆలోచించింది. కరిష్మా కేవలమణి, దానికి వానికి మంచి రంగు పాపం ఇమ్మే చమన ఛాయ జంటగా బయటికెళ్తే ఆమెను చూసి ఏలా నేను పన్నారో ఉన్నమాటలు విన పడేవి. వేడుకలప్పుడు మెరుగ్గా కనిపిద్దామని వాళ్లమ్మ మేకప్ అనేమో సరిగా నప్పేది కాదు అది చూసి బ్యూటీ రంగంపై ఆసక్తి పెంచుకుంది కరిష్మ, తరవాత తను మర్చిపోయింది. ఈమెది ముంబయి. అమెరికాలో బిజినెస్ మేనేజ్‌మెంట్ కొన్నాళ్లు మేనేజింగ్ కన్సల్టెంట్‌గా పనిచేసింది. ఆ సమయంలో బ్యూటీనే ఎక్కువగా పనిచేసింది. అప్పుడే బ్యూటీ రంగంలో పనిచేయాలన్న తన కల కరిష్కకి గుర్చిచ్చిచన. ఏవేళల అనుభవం సంపాదించుకున్నాక భారతకి తిరిగొచ్చింది. మేకప్ స్కూల్లో కోర్సులు, టీవీ, సినిమా తారలకు మేకప్ ఆర్టిస్టులు పనిచేశారు. ఆ సమయంలో మనవాళ్లకు తగ్గట్టుగా ఉత్పత్తులు లేవని గ్రహించింది కరిష్మ, అందరికి తగ్గట్టుగా ఉత్పత్తులు 2018లో ప్లే ఆ ఈక్వల్ బ్యూబ్ (ఎస్ఏఈ) ప్రారంభించింది. తెల్లగా కనిపించడమే అంతం ఎందుకవ్వాలి? రంగుకాదు. ఆరోగ్యకరమైన చర్మం అయినా నందిని వారు స్వీకరించగలగాలి అదే ఆత్మవిశ్వాసానికి కాస్త బూస్ట్ ఇవ్వాలనుకున్నా. రాయలకు తగ్గ ఉత్పత్తులు తెచ్చా. మన సౌందర్యం మూగజీవులకు శాపం ఉత్పత్తులకే ప్రాధాన్యమిచ్చా అంటుంది కరిష్మ, దీనికోసం ఏళ్ళు కష్టపడింది. నిపుణులను ఎంచుకుంది తొలినాళ్లలో అన్నీ నష్టాలే అయినా పట్టుదలగా వర్మ 'హార ప్యాక్' నుంచే కాదు ఇతరులు నుంచీ పెట్టుబడులు అందుకుంది. రంగు మనదైన అందం వయసు, ప్రాంతంతో సంబంధం లేకుండా అలాంటిది విశ్వాసాన్ని అందించాలన్నదే నా ప్రయత్నం. అమ్మాయిల్లోనూ తమను తాము స్వీకరించే తత్వం పెరుగుతోంది. అది కరిష్మ. □

అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా..

# ఆమె విజయం తిరుగులేనిది..



నేడు మహిళ అనేక రంగాలలో దూసుకు పోతున్నారు. కొంత వివక్ష ఉన్నా అది తాత్కాలికమే. శాస్త్ర సాంకేతిక రంగాలలో కూడా మహిళదేపై చేయిగా ఉంది సునీతా విలియమ్స్ అంతరిక్షములోకి వెళ్ళి మరో సారి విజయం సాధించింది. క్రీడా రంగంలో కూడా మహిళలు ఏ మాత్రం పురుషులకు తగ్గకుండ విజయం సాధిస్తున్నారు. ముఖ్యంగా క్రికెట్‌లో మహిళలు విశేషంగా రాణిస్తున్నారు. అండర్ 19లో గొంగడి త్రిష సాధించిన విజయం అపూర్వం. అలాగే హాకిలో కూడా మహిళలు ప్రతిభ కనపరుస్తున్నారు. ఒకప్పుడు కొంత విమర్శ ఎదుర్కొన్న వాటికి తిలోదకాలు ఇచ్చి ముందుకు సాగడం ముదావహం. ఇక రాజకీయాల్లో కూడ స్త్రీలు విశేషంగా ముందుకు వెళుతున్నారు. ఇటీవల ఎన్నికల్లో కూడా ఒక మహిళ ముఖ్యమంత్రి కావడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్‌లో కూడ ఒక మహిళ హోమ్ శాఖ చేపట్టడం విశేషం. ఇవన్నీ బాగానే ఉన్నా సగటు మహిళ ఇంకా నిద్రాణామైన స్థితిలో ఉండటం ఒకింత భాధ కలిగిస్తుంది. వారిలో మార్పురావాలి. చక్కగా చదువుకుని మహిళ సాధించలేనిది ఏదీ లేదని నిరూపించాలి. వెర్రితలలు వేస్తున్న మూఢచారాలపై తమ గళంవిప్పాలి. ముఖ్యంగా బాల్యవివాహాలు అరికట్టబడాలి. దాని నివారణకు మహిళలే నాయకత్వం వహించాలి. ప్రతి మహిళ వారి అభ్యున్నతికి తొడ్పడితే సమాజం ప్రకాశవంతం అవుతుంది. ఇటీవల కాలంలో మహిళలు వారి భాగస్వాముల చేతిలో మరణించడం బాధా కరమైన విషయం. ఇటువంటి నరరూప రాక్షసులపట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి. భర్త యొక్క పనితీరు స్వభావం ఒక ప్రక్క కనిపెడుతూ ఉండాలి. తీయని మాటలు చెప్పి హతమార్చే వారు ఉంటారు, వివాహ బంధానికే మచ్చ తెచ్చే వారు ఎక్కువైనారు. ఈ పరిస్థితులు అన్నీ ఓ కంట కనిపెడుతూ ఉండాలి. భర్త ప్రవర్తనలో మార్పు తేవాలి,నేడు మహిళలకు ఎన్నో అవకాశాలు వస్తున్నాయి. అవకాశాలను అంది పుచ్చుకుని విజయ పథంలోఉండటం స్త్రీకే చెల్లింది. ఒకప్పుడు వరకట్నం అనేది ఓ జాడ్యంలా ఉండేది.



వరకట్న మరణాలు కూడా ఎక్కువే ఉండేవి. ఇప్పుడు వరకట్నం అనే మాట వినపడటం లేదు. ఎందుకంటే అమ్మాయిలు కూడా ఉద్యోగం చేస్తూ పురుషులకు ఏ మాత్రం తీసి పోవడం లేదు. మగ పిల్లలు వరకట్నం అడగటానికే సంకొ చిస్తున్నారు. వరకట్నం అడిగితే వివాహం కాదు. అలా ఎంతో మంది వివాహం కాకుండ ఉన్న వాళ్ళు కోకొల్లలు. ఒక విధంగా ఇది స్త్రీ విజయమే. అందుకే చాలా మంది అమ్మాయి ఉద్యోగం చేస్తుంటే చాలు అనే స్థాయికి వచ్చారు. నిజంగా ఇది మహిళ విజయమే. అందుకని ప్రతి మహిళ చదువుకోవాలి. తన కాళ్ల మీద తను నిలబడాలి. ఆర్ధిక స్వాతంత్రం మహిళకు ఉండాలి. ఉద్యోగం ఉంది కదాని విర్ర వీగకూడదు. భర్తకు, బంధువులకు తగిన గౌరవం ఇవ్వాలి. అందరితో సఖ్యతగా ఉండాలి. కన్న వారి పట్ల ప్రేమ ఉన్నా, ముఖ్యంగా అత్త, మామలతో స్నేహ భవంతో మెలగాలి. ఓ పరిణితి చెందిన మహిళగా సమస్యలు రాకుండా నేర్పుతో సంసారాన్ని నెట్టుకురావాలి. ఈర్ష్య, అసూయలు ఏ మహిళకు పనికి రావు. ఖర్చులు అధికమైన సంసారాన్ని ఒద్దికగా, ఒడుపుగా లాక్కు రావాలి. అప్పుడే స్త్రీ యొక్క పొదుపు బయట పడుతుంది. ఏదీ ఏమైనా నేడు స్త్రీ తిరుగు లేని శక్తిగాభాసిస్తోంది. కొన్ని అపజయాలు ఉన్నా చాలా వరకు మహిళలలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఆమెలో చైతన్యం రావడమే ఒక విజయం. నేడు ప్రతి మహిళఅన్యాయాలు, అక్రమాలు సమర్ధవంతంగా ఎదుర్కొనివిజయం సాధిస్తుందని ఆశిద్దాం. (మహిళ దినోత్సవ సందర్భంగా ప్రతి మహిళకు శుభకాంక్షలు )

**- కనుమ ఎల్లారెడ్డి.**

# ఎండబెట్టడం ఎంత తేలికో!



**చారులో నంజుకోవడానికి వడియాలుంటే ఎంత బాగుంటుంది కదూ!** కానీ వాటిని ఎండబెట్టడం. పెద్ద ప్రహసనమే దుమ్మూధూళి పడుతుంది, కాకులు, పిల్లలు వంటి జీవాలు వస్తాయనే బెంగ ఉంటుంది. ఇక అలాంటి భయాలేమీ అవసరం లేదు. 'నైలాన్ నెట్టింగ్ ఫోల్డర్' కొనుక్కుని, ఎండ తగిలే చోట కొక్కెనికి తగిలించేయొచ్చు. వీటిలో నుంచి 5 వరకూ అరలుంటాయి. వడియాలు, చల్ల మిరప కాయలు ఎండు మిరపకాయలు మాగాయ పచ్చడికి ముక్కలు, పొడి చేసుకునేందుకు కూరగాయలు, వేటినైనా బేషుగ్గా ఎండబెట్టడం చాలా ముఖ్యమైనవి (ఎండరెట్టింత చోటు లేకపోవడానికి ఇది మరింత ఉపయోగపడు తుంది. □

# నీళ్లలోనూ పెరుగుతాయి...

కాలుష్యాన్ని తగ్గించాలన్నా, ఇంటి అందాన్ని పెంచాలన్నా... మొక్కల్ని మించినవి ఏముంటాయి? అయితే, వీటిలో కొన్నింటిని మట్టిలోనే కాదు... నీళ్లలోనూ పెంచొచ్చుని. మీకు తెలుసా? వివరాలు తెలుసుకుందాం.



★ స్పైడర్ ప్లాంట్ కోలియస్, లక్కీ బాంబూ, ఫిలోడెండ్రాన్, గోల్డెన్ పాథోష్, రబ్బర్ ప్లాంట్, కెలాడియం, ఇంగ్లీషు బలీతోపాటు బెగోనియా, హైసింగ్, మొరానియం వంటి పూల మొక్కల్ని నీళ్లలోనూ పెంచొచ్చు.

**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..** నీటిలో మొక్కల్ని పెంచేటప్పుడు ముందుగా... ఏ మొక్క లక్షణం ఏంటో తెలుసుకోవాలి. కొన్ని ప్రత్యక్ష కాంతిని ఇష్టపడితే... మరికొన్ని చీకట్లో ఉన్నా చక్కగా. పెరుగు తాయి. నికి అనుగుణం గా ఏ వాటర్ ప్లాంట్లను పెట్టొచ్చో నిర్ణయించుకోండి. ★ ఇత్తడి స్టీలు వంటి లోహపు పాత్రలు కాకుండా.. పారదర్శకంగా ఉండే గాజువాటిని ఎంచుకోవాలి. మట్టిలో పెరిగే మొక్కలతో పోల్చితే ఇవి కొంచెం నెమ్మదిగా ఎదుగుతాయి. కానీ, ఎప్పుడూ పచ్చగా ఉంటాయి. పాత్రల్లోని నీళ్ల దుర్వాసన రాకుండా ఉండటానికి కాస్త బొగ్గు పొడిని చల్లండి. ప్రతి పదిహేను రోజులకోసారి వీటిని మార్చండి. వాటర్‌సాల్యుబుల్ ఫెర్టిలైజర్ ని నెలరోజులకోసారి ఇస్తే చాలు.. నీళ్లల్లో మొక్కలు పెంచే ఆరోగ్యంగా ఎదుగుతాయి.

★ ఆకులు రంగుమారినా, వడలినా పరోక్ష కాంతిలో ఓ వారంరోజుల పాటు నాలుగైదు గంటలైనా ఉంచండి. నెమ్మదిగా తిరిగి నిలదొక్కు కుంటాయి. □

# ప్రార్థనే మన ఆయుధం



'శిష్యుల మనస్సులను దృఢపరచి- విశ్వాసమందు నిలుకడగా ఉండవలెననియు, అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి' (అపొ 14:22) . ఇటీవల కాలంలో కాంగోలో 70మంది క్రైస్తవులను ఊచకోత కోసారు. కొన్ని గ్రూపుల ప్రజలు ఉదయం వారి గ్రామాలపై పడి, వారిని కిడ్నాప్ చేసి, రహస్య స్థలంలో వారిని హతమార్చారు. ప్రపంచంలో క్రైస్తవులపై హింసలు పెరిగిపోతున్నాయి. మనదేశంలో కూడా ఎప్పుడూ లేనంతంగా క్రైస్తవులు హింసకు గురవుతున్నారు. ఉత్తరాంధ్రలో ఈ హింస ఇంకా ఎక్కువగా ఉంది. మతపరమైన నూతన చట్టాలను తీసుకొచ్చారు. ఈ చట్టాలపేరుతో క్రైస్తవులపై తప్పుడు కేసులు ఎక్కువ అయ్యాయి. భవిష్యత్తులో మరిన్ని హింసలు, దాడులు పెరగవచ్చు. ఇంకా చెప్పాలంటే 'ఆదివారం' సెలవు దినాన్ని కూడా మార్చవచ్చు. ఏ మార్పులైనా ప్రభువును సేవించడంలో మనం వెన్ను కంజ వేయకూడదు. మన హృదయంలో ఉన్న దేవుడిని తీసివేయలేరు. హింస గుండానే సువార్త వ్యాపిస్తుంది. ఇది పూర్వకాలం నుంచి మనకు తెలిసిన విషయమే. కొన్ని గ్రామాలపై దాడులు చేసి, క్రైస్తవులను హతమారుస్తామని కొన్ని సంస్థలు హెచ్చరికలు చేస్తు న్నాయి. అయినా వీట న్నింటో మనకు ఓర్పు, సహనం అవసరం. దాడులకు ప్రతిదాడులు మనం పూను కోలేం. కేవలం అందరి రక్షణ గురించి మనం ప్రార్థించడం దేవుడు మనకు అనుగ్రహించిన గొప్ప వరం. మనం అనేక శ్రమలు అనుభవించి, దేవుడి రాజ్యంలో ప్రవేశించాలి అనేది దేవుడి సంకల్పం. దీన్ని మనం తప్పించు కోలేం. కాబట్టి మనల్ని పాలించే పాలకులు ఎన్ని కొత్త చట్టాలు తీసుకొచ్చినా, ఆ చట్టాల పేరుతో భయపెడుతూ, హింసిస్తున్నా అన్నింటికీ ఒక్కటే జవాబు. 'మౌనంగా ప్రార్థించడం'. అవసరమైతే ఉపవాసం ఉండడం. యేసుక్రీస్తు ఎన్నో శ్రమలు అనుభవించాడు, చివరికి ఆయనను హతమార్చారు. మన కోసం ఆయన మరణించాడు. కాబట్టి ప్రభువు హింసలో మనం కూడా పాలు పొందాల్సిందే. ప్రార్థనే మన ఐక్యత. ప్రార్థనే మన విజయం. ప్రార్థనే మన ఆయుధం. ప్రార్థన మన బలం, శక్తి. కాబట్టి దేశాలను, చట్టాలను మార్చేది దేవుడు తప్ప మరొకరు కాదు. పట్టుదలతో కూడిన ప్రార్థనాజీవితాన్ని కొనసాగిస్తూ, ముందుకు సాగిపోదాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# మాంసాహారాలను మరిపించే వంటలు

చికెన్, మటన్, చేపలు, రొయ్యలు.. వీటిని చూస్తే చాలు.. నాన్వెజిటేరియులకు నోట్లో నీళ్లూరతాయి. శాకాహారం అంటే మాత్రం నాలుక చప్పరించేస్తారు. నిజానికి కాయగూరలతోనూ అద్భుతాలు చేయించారు పాకశాస్త్ర నిపుణులు, మాంసాహారాలను మరిపించే వంటలు మీకోసం..

## మష్రూమ్ మటర్ మసాలా



**కావలసినవి :** పుట్టగొడుగులు అర కిలో, గోధుమపిండి చారెడు, పచ్చిబఠాణీలు 2 కప్పులు, ఉల్లిపాయలు, టొమాటోలు, పచ్చిమిర్చి 4 చొప్పున, కొత్తిమీర తరుగు అరకప్పు, ధనియాల పొడి అల్లం వెల్లుల్లి పేస్టులు 2 చెంచాల చొప్పున, నూనె 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు రుచికి తగిన కారం, పసుపు 1 స్పూను, పచ్చిమిర్చి ఉల్లి,

**తయారీ** టొమాటో, పచ్చిమిర్చిలను ముక్కలుగా కోసుకోవాలి. మష్రూమ్ సాగానికి కోసి, గోధుపిపిండివేసి ముక్కలకు పట్టుకునేలా కలపాలి. వాటిని నీళ్లలో ముంచి మరో పాత్రలోకి తీయాలి. అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో నూనె కాగనిచ్చి జీలకర్ర, కూరగాయ ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టులను వేయించాలి. కాస్త వేగిన తర్వాత.. పుట్టగొడుగులు, ధనియాల పొడి, బస్థిరీ కారం, పసుపు, ఉప్పు, గరంమసాలా, వేసి కలిపి మూత పెట్టాలి. మెత్తగా ఉడికించుకున్నాడు. మెంతి ఆకుల పొడి, కొత్తిమీర తరుగు వేసి ఇంకో నిమిషం ఉంచి దించేస్తే సరి. ఘుమఘుమలాడే మష్రూవ్ మటర్ మసాలా రెడీ

## సాగ్ ఆలూ ..



**కావలసినవి:** బంగాళదుంపలు 4, పాలకూర 2 కట్టలు, ఉల్లి తరుగు అర కప్పు, పచ్చిమిర్చి 2. అల్లం అంగుళం ముక్క, నూనె 2 చెంచాలు, పసుపు, ధనియాల పొడి, నిమ్మ రసం అర చెంచా చొప్పున, జీలకర్ర చెంచా, వెల్లుల్లి రెబ్బలు 3, ఉప్పు రుచికి సరిపడా, ఇంగువ పావు

**తయారీ** పాలకూర, అల్లం, పచ్చిమిర్చిలను తరగాలి, బంగాళ దుంపలను పీల్ చేసి, ముక్కలు కోసి, కొంచెం మెత్తబడేదాకా ఉడికించి పక్కనుంచాలి. కడాయిలో నూనె వేడయ్యాక జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు, అల్లం తరుగు, పచ్చిమిర్చి ముక్కలు, ఉల్లి తరుగు, ఉప్పు వేసి దొరగా వేయించాలి. పసుపు తర్వాత, ధనియాల పొడి, ఇంగువ వేసి కలియతిప్పాలి. పాలకూర తరుగు జోడించి, సన్న సిగ మీద ఐదు నిమిషాలు ఉండాలి. అందులో కొంత ఉడికించిన బంగాళదుంప ముక్కలు వేసి ఇంకో రెండు నిమిషాలు మగ్గనివ్వాలి. దించేసి నిమ్మరసం చల్లితే సరి.. రుచికరమైన సాగ్ ఆలూ తయారైపోతుంది.


## లోబియా మసాలా..



**కావలసినవి** లోబియా (అలసందలు) కప్పు, టొమాటో గుజ్జు, ఉల్లి తరుగు, పాలు ముప్పావు కప్పు చొప్పున, పచ్చిమిర్చి తరుగు ఒకటిన్నర చెంచా, నూనె 2 టేబుల్ స్పూన్లు, కారం, గరం మసాలా, ధనియాల పొడి, అల్లం వెల్లుల్లి ముద్ద 2 చెంచాల చొప్పున, జీలకర్ర, జీలకర్ర, సంచర పొడి, పోలవు, దాల్చినచెక్క అంగుళం ముక్క :ఉప్పు రుచికి సరిపడ, కొత్తిమీర తరుగు అర కప్పు

**తయారీ:** అలసందలు కడిగి ముందు రాత్రి నానబెట్టాలి. ఉదయం ఆ నీళ్ల వడకట్టేసి, తగినన్ని నీళ్ల పోసి ప్రెషర్ కుక్కర్లో మూడు విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి. అదనంగా నీళ్లుంటే తీసేసి, గింజలను పక్కనుంచాలి. కడాయిలో నూనె వేడయ్యాక.. దాల్చినచెక్క, సోంపు, జీలకర్రలు వేయాలి. అవివేక అల్లంవెల్లుల్లి ముద్ద, ఉల్లి, పచ్చిమిర్చి తరుగులను వేయించాలి. అవి దొరగా వేగాక... టొమాటో గుజ్జు, జీలకర్ర పొడి, మిరియాల పొడి, పసుపు, ఉప్పు, పంచదారలు జతచేయాలి. దొరగా అయ్యాక ఉడికించిన అలసందలు చేర్చి ఇంకో నాలుగు నిమిషాల పాటు మగ్గనివ్వాలి. తర్వాత పాలు పోసి సెగ తగ్గించాలి. చివర్లో కొత్తిమీర తరుగు వేసి దించేస్తే రుచికరమైన లోబియా మసాలా సిద్ధం.

## వీగన్ బటర్



**కావలసినవి:** టోఫ్ 400గ్రా., ఉల్లి తరుగు అర కప్పు, టొమాటో ప్యూరీ, కొబ్బరి తురుము కప్పు చొప్పున, కొత్తిమీర తరుగు అర కప్పు, జీడిపప్పు ముప్పావు కప్పు, యాపిల్ సైడర్ వెనిగర్, నిమ్మరసం టేబుల్ స్పూన్ చొప్పున, గరం మసాలా, వెన్న 2 టేబుల్ స్పూన్ల చొప్పున, నాలుగు చెంచాలు, అల్లం వెల్లుల్లి, నాలుగు చెంచాలు దాల్చినచెక్క అంగుళం ముక్క బిర్యానీ ఆకులు 2, జీలకర్ర, కశ్మీరీ కారం, పసుపు, బ్రౌన్ షుగర్ చెంచా చొప్పున, మిరియాల పొడి అర చెంచా,

**తయారు:** ఉప్పు రుచికి సరిపడా కలిపి పల్లెంలో ఉంచి, దాని మీద బరువైన పాత్ర పెట్టి అరగంట పదిలేస్తే... గట్టిపడుతుంది. దాన్ని ముక్కలుగా కోసి., మిక్సింగ్ బౌల్లో వేయాలి, జీడిపప్పు, నిమ్మరసం, యాపిల్ సైడర్ వెనిగర్, గరం మసాలా, కొన్ని నీళ్ల జార్లో వేసి బ్లెండ్ చేసి, టోఫులో వేసి, ఎగరేసినట్లు చేయాలి. ఈ ముక్కలను బేకింగ్ ట్రేలో సమంగా సర్ది, 15 నిమిషాలు బేక్ చేయాలి. ఈలోగా వెన్నలో లవంగాలు, యాలకులు, దాల్చినచెక్క, బిర్యానీ ఆకులు, జీలకర్ర, ఉల్లి, అల్లం వెల్లుల్లి తరుగులను వేయించాలి. అందులో మిరియాల పొడి, గరం మసాలా, పసుపు, టొమాటో ప్యూర్ వేసి ఉడికించాలి. నాలుగు నిమిషాల తర్వాత కొబ్బరి తురుము, బ్రౌన్ షుగర్, కశ్మేరీ కారం, ఉప్పు వేసి కలియబెట్టాలి. అందులో బేక్ చేసిన టోఫు ముక్కలు, కొత్తిమీర తరుగు వేసి రెండు నిమిషాలు తరువాత దించాలి.

## నవరతన్ కుర్మా



**నకావలసినవి :** క్యారెట్ క్యానీఫ్లవర్, బంగాళదుంపలు, పనీర్ 300 గ్రాముల చొప్పున, పచ్చిబఠాణీలు,. 100 గ్రా. చొప్పున, ఉల్లి తరుగు కప్పున్నర, ఫైనాపిల్ డంక్స్ పావు కప్పు, జీడిపప్పు పావు కప్పు, టిమిన్‌చానేను వెల్లుల్లి రెబ్బలు 4 అంగుళం ముక్క జీలకర్ర, యాలకి మసాలా చెంచా చొప్పున, కారం చెంచా, పసుపు అర చెంచా, ఉప్పు మంత్ ఆకుల పొడి టేబుల్ స్పూన్, కొబ్బరి తురుము ఆర కప్పు 2 టేబుల్ స్పూన్లు

**తయారీ,** కూరగాయలు, దుంపలను తరిగి ఉంచాలి. ఉల్లి తరుగు, అల్లం, వెల్లుల్లి, పన్నెండు జీతీపప్పులు మే బ్లెండ్ చేయాలి అడుగుభాగం మందంగా ఉన్న పాత్రలో నూనె యామిడి జీడిపప్పులు, కిస్ మిస్, ఫైనాపిల్ డంను వేయించాలి. వాటిని తీస్ కల్యాణ్ జీలకర్ల వేయాలి. అవి వేగాక ఉల్లి మిశ్రమం కలపాలి. అది కాస్త రంగు మారాక.. పొదగాయ ముక్కలు, కారం, పసుపు, ధనియాల పొడి, కప్పున్నర నీళ్ల వేసి కలియబెట్టి ఉడికించాలి. అందులో వేయించిన జీడిపప్పులు, కిస్ మిస్, ఫైనాపిల్ చంక్స్ కొబ్బరి తురుము, మెంతి దుల పొడి, గరం మసాలా వేసి, ఇంకో మూడు నిమిషాలు, దించేస్తే సరిపోతుంది. □

# మహిళ ప్రాతినిధ్యం..

స్కూళ్లో సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టుల్ని ఆసక్తికరంగా చెప్పేలా, విద్యార్థుల్లో ఉత్సుకత పెంచేల టీచర్లని తీర్చిదిద్దాలి. అప్పుడు అమ్మాయి లూ ఇటువైపు రావాలని చూస్తారు. కెరియర్ మధ్యలో ఆగి పోకుండా చూడాలి. ఇందుకు కుటుంబం, సంస్థ, సహోద్యోగులు అండగా నిలవాలి. రోల్ మెడల్స్‌ను పెట్టుకోవాలి. కంఫర్ట్ జోన్ వదిలి పనిచేయాలి. □

## టెన్నిస్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లిన
# భారత్ స్టార్ బాంబ్రీ జోడీ



**న్యూఢిల్లీ:** భారత టెన్నిస్ డబుల్స్ స్టార్ యూకీ బాంబ్రీ జోడీ ఈ ఏడాది తొలి టైటిల్ సాధించేందుకు విజయం దూరంలో నిలిచాడు. దుబాయ్ చాంపియన్‌షిప్ ఏటీపీ-500 టోర్నీలో అలెక్సీ పాపిరిన్ (ఆస్ట్రేలియా)తో కలిసి యూకీ బాంబ్రీ పురుషుల డబుల్స్‌లో ఫైనల్లోకి దూసుకెళ్లాడు. దుబాయ్‌లో జరిగిన సెమీఫైనల్లో యూకీ-పాపిరిన్ ద్వయం 6-2, 4-6, 10-7తో సూపర్ టైబ్రేక్‌లో జేమీ ముర్రే (బ్రిటన్)-జాన్ పీర్స్ (ఆస్ట్రేలియా) జంటపై గెలిచింది. 82 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండో-ఆసీస్ జోడీ రెండు ఏస్‌లు సంధించి, ఒక డబుల్ ఫాల్ట్ చేసింది. తమ సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండు సార్లు బ్రేక్ చేసింది. ఈ గెలుపుతో 32 ఏళ్ల యూకీ తన కెరీర్‌లో తొలిసారి ఏటీపీ-500 స్థాయి టోర్నీలో ఫైనల్‌కు చేరాడు. కాగా అసోసియేషన్ ఆఫ్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) టూర్‌లో యూకీ మూడు డబుల్స్ టైటిల్స్ సాధించి, మరో మూడు టోర్నీలలో రన్నరప్‌గా నిలిచాడు.

# మే 29 నుంచి టేబుల్ టెన్నిస్ లీగ్
## బరిలో వివిధ దేశాల స్టార్ ప్లేయర్లు

**న్యూఢిల్లీ:** అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యూటీటీ) ఆరో సీజన్ త్వరలో ప్రారంభం కాబోతోంది. అహ్మదాబాద్ వేదికగా మే 29 నుంచి జూన్ 15వ తేదీ వరకు లీగ్ జరుగుతుందని జాతీయ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రకటించింది. అహ్మదాబాద్‌లోని ఈకేఏ ఎరీనా వేదికగా జరుగనున్న లీగ్‌లో మొత్తం 8 జట్లు పోటీపడనున్నాయి. ఇందులో ఆతిథ్య భారత్‌తో పాటు, పలు దేశాలకు స్టార్ ప్లేయర్లు, యువ ఆటగాళ్లు బరిలోకి దిగనున్నారు. రానున్న సీజన్‌లో ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా విడిపోయి తలపడనున్నాయి. డిఫెండింగ్ చాంపియన్ గోవా చాలెంజర్స్ ముచ్చటగా మూడో టైటిల్‌పై కన్నేసింది. కాగా ఈ లీగ్ ద్వారా విదేశీ ప్లేయర్లతో పోటీపడే అవకాశం లభించిందని జాతీయ టీటీ అసోసియేషన్ కార్యదర్శి కమలేశ్ మెహతా పేర్కొన్నారు.



## ఆట

## ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్‌లో
# శ్రీలంక రెండో విక్టరీ
### ఆస్ట్రేలియా 3 వికెట్ల తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ టీ20 టోర్నీలో శ్రీలంక మాస్టర్స్ వరుసగా రెండో విజయాన్ని అందుకుంది. వడోదర వేదికగా ఆస్ట్రేలియా మాస్టర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 3 వికెట్ల తేడాతో శ్రీలంక గెలుపొందింది. దీంతో పాయింట్ల పట్టికలో శ్రీలంక రెండో స్థానానికి



దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 217 పరుగులు చేసింది. ఆసీస్ బ్యాటర్లలో షాన్ మార్ష్ (49 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్సర్లతో 77), బెన్ డంక్ (29 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లతో 56) అద్భుతమైన హాఫ్ సెంచరీలతో మెరిశారు. అతడితో పాటు డానియల్ క్రిస్టియన్ (34), కటింగ్ (19) పరుగులతో రాణించారు. లంక బౌలర్లలో గుణరత్నే, ఉదానా, వతురంగ డిసిల్వా తలా ఒక వికెట్ సాధించారు. అనంతరం 218 పరుగుల లక్ష్యాన్ని శ్రీలంక 19.2 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి చేధించింది. ఉపుల్ తరంగ విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. కేవలం 54 బంతుల్లోనే 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 102 పరుగులు చేసిఔటయ్యాడు. అతడితోపాటు, లహిరు తిరమానే(34 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్సర్‌తో 53) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆసిస్ బౌలర్లలో బెన్ లాఫ్లిన్ మూడు వికెట్లు పడగొట్టగా, డానియల్ క్రిస్టియన్ రెండు, జేవియర్ డోహెర్టీ ఒక్క వికెట్ సాధించారు.



# భారత్ అంటే టెర్రర్!
## అడ్డుకోవడం న్యూజిలాండ్‌కు కష్టమే
## నేడు టీమిండియా చివరి గ్రూప్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భాగంగా భారత జట్టు తన చివరి గ్రూప్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ దుబాయ్‌లో జరుగుతుంది. ఈనెల 2న జరిగే ఈ మ్యాచ్ కోసం ఇరు జట్లు సిద్ధంగా ఉన్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌అద్భుతంగా తన ప్రయాణం కొనసాగిస్తోంది. తొలి రెండు మ్యాచ్‌లను గెలుచుకోవడంతో భారత్, న్యూజిలాండ్‌లు ఇప్పటికే సెమీఫైనల్స్‌లో తమ స్థానాన్ని ఖరారు చేసుకున్నాయి. దీంతో రాబోయే మ్యాచ్‌లో భారత జట్టు ఓడిపోయినా టోర్నీలో కొనసాగే విషయంలో పెద్దగా ఏమీ జరగదు కానీ, కీలకమైన సెమీ ఫైనల్ మ్యాచ్‌కు ముందు ఓటమి అంటే జట్టు ఒత్తిడిలోకి జారుకునే అవకాశముంది. దీంతో న్యూజిలాండ్, భారత్‌లు ఎలాగైనా తమ తర్వాతి మ్యాచ్‌ను గెలుచుకోని మరింత జోష్‌తో సెమీఫైనల్ పోరుకు వెళ్లాలని భావిస్తున్నాయి. కాగా రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత జట్టు తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను చిత్తుచేసింది. ఆ తర్వాతి మ్యాచ్‌లో పాకిస్తాన్‌ను ఓడించింది. ఇప్పుడు మూడో మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో కూడా భారత్ విజయం పక్కా అని తెలుస్తోంది. ఎందుకంటే ఇప్పటికే ఇరు జట్ల రికార్డులుగమనిస్తే భారత్‌జోరును న్యూజిలాండ్ ఆపడం కష్టమనే చెప్పాలి.

రెండు జట్ల మధ్య జరిగే వన్డేల్లో హెడ్ టు హెడ్ గణాంకాలను పరిశీలిస్తే భారత్‌దే పైచేయిగా ఉంది. ఇప్పటి వరకూ భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య 118 వన్డే మ్యాచ్‌లు జరిగాయి. భారత జట్టు 60 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. కివీస్ జట్టు 50 మ్యాచ్‌ల్లో గెలవగలిగింది. రెండు జట్ల మధ్య జరిగిన ఒక వన్డే టై మాత్రమే టై కాగా, మరో 7 మ్యాచ్‌లు ఫలితం తేలలేదు. వన్డేల్లో న్యూజిలాండ్‌పై భారత జట్టు పైచేయి సాధించిందని ఈ రికార్డులే చెబుతున్నాయి. 2000 ఛాంపియన్స్ ట్రోఫీలో న్యూజిలాండ్ భారత్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో కివీస్ జట్టు భారత్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించింది. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఇప్పటివరకు భారత్ న్యూజిలాండ్ మధ్య ఒక్క మ్యాచ్ కూడా జరగలేదు. కానీ, మొత్తంగా వన్డే రికార్డులు గమనిస్తే భారత్‌దే పైచేయిగా ఉంది. భారత జట్టులో చాలా మంది బ్యాట్స్‌మెన్ కూడా మంచి ఫామ్‌లో ఉన్నారు.

అదే సమయంలో కీవీస్ జట్టును తక్కువగా అంచనా వేయడానికి లేదు. ఒంటిచేత్తో మ్యాచ్‌ను మలుపు తిప్పే బ్యాటర్లు, బౌలర్లు ఆ జట్టులో ఉన్నారు. ఇండియా, న్యూజిలాండ్ టెస్టు క్రికెట్ రికార్డులు చూస్తే మొత్తం ఆడిన టెస్టు మ్యాచ్‌లు 65 కాగా ఇండియా గెలిచిన 22, న్యూజీలాండ్ 16 ఇంటిలో గెలుపొందింది. 27మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. అలాగే ఇండియా, న్యూజిలాండ్ టీ20లో మొత్తం ఆడిన మ్యాచ్‌లు 25 కాగా, ఇండియా 14 మ్యాచ్‌లు, న్యూజీలాండ్ 10 గెలవగా, 1 మ్యాచ్ ఫలితం రాలేదు.

# మళ్లీ టాప్ లేపిన ఢిల్లీ క్యాపిటల్స్
## మహిళల ప్రీమియర్ లీగ్‌లో 9 వికెట్లతో ముంబయి ఇండియన్స్ చిత్తు

**న్యూఢిల్లీ:** టేబుల్ టాపర్ల మధ్య జరిగిన పోరులో చివరికి ఢిల్లీ క్యాపిటల్స్ జట్టే పైచేయి సాధించింది. బెంగళూరులో జరిగిన లీగ్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ పై ఘనవిజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై ఘోరంగా విఫలమైంది. హేమా హేమీలున్నప్పటికీ, దాదాపు బంతికో పరుగు చొప్పున స్కోరు సాధించారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 123 పరుగులు చేసింది. జట్టులో ఓపెనర్ హీలీ మథ్యూస్, కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ చెరో 22 పరుగులతో టాప్ స్కోరర్స్ గా నిలిచారు. జెస్ జొనాసెన్, మిన్ను మణి మూడేసి వికెట్లతో రాణించారు. అనంతరం ఛేదనను కేవలం 14.3 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 124 పరుగులు చేసి ఢిల్లీ క్యాపిటల్స్ పూర్తి చేసింది. ఓపెనర్ కమ్ కెప్టెన్ మెగ్ ల్యానింగ్ మెరుపు ఫిఫ్టీ (49 బంతుల్లో 60 నాటౌట్, 9 ఫోర్లు) అజేయంగా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చింది. అమెలియా కెర్ కు ఒక వికెట్ దక్కింది. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన ముంబై ఏ దశలోనూ బారీ స్కోరు దిశగా సాగలేదు. ఆరంభంలోనే ఓపెనర్ కమ్ వికెట్ కీపర్ యస్తిక భాటియా (11) వికెట్ కోల్పోయింది.



మధ్యలో హీలీ, హర్మన్ ప్రీత్ కౌర్ కాస్త పోరాటం చేసినా, ఢిల్లీ బౌలర్ల ముందు తలవంచక తప్పలేదు. మిగతా బ్యాటర్లు కూడా విఫలం కావడంతో ఓ మాదిరి స్కోరుతోనే ముంబై సరిపెట్టుకుంది. కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన ఢిల్లీ బౌలర్లు ముంబై భారీ స్కోరు చేయకుండా అడ్డుకున్నారు. మిగతా బౌలర్లలో శిఖా పాండే, అన్నాబెల్ సదర్లాండ్‌లకు తలో వికెట్ దక్కింది. ఇక బంతికో పరుగు సాధిస్తే, సునాయసంగా గెలిచే స్థితిలో బ్యాటింగ్ ప్రారంభించిన ఢిల్లీకి ఓపెనర్లు ల్యానింగ్, షెఫాలీ వర్మ (28 బంతుల్లో 43, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) తుఫాన్ ఆరంభాన్ని అందించారు. షెఫాలీ బ్యాట్ ఝుళిపించి ముంబై ఎడాపెడా బౌండరీలు బాదింది. ల్యానింగ్ కూడా వీలు చిక్కినప్పుడల్లా వేగంగా పరుగులు చేయడంతో పవర్ ప్లేలోనే 57 పరుగులు వచ్చాయి. అప్పటికే ఫలితం దాదాపు తేలిపోవడంతో మరింత స్వేచ్ఛగా ఆడిన బ్యాటర్లు జోరు ప్రదర్శించారు. తొలి వికెట్ కు 85 పరుగులు జోడించాక షెఫాలీ ఔటయ్యింది. ఈ దశలో జెమీమా రోడ్రిగ్స్ (15 నాటౌట్) తో కలిసి ల్యానింగ్ జట్టును విజయ తీరాలకు చేర్చింది. వీరిద్దరూ అబేధ్యమైన రెండో వికెట్ కు 28 బంతుల్లోనే 39 పరుగులు జోడించారు. ఈ విజయంతో టోర్నీలో నాలుగో విజయాన్ని ఢిల్లీ సాధించగా, ముంబై రెండో ప్లేస్ కు పడిపోయింది. నాలుగు విజయాలతో గ్రూపులో మళ్లీ అగ్రస్థానానికి ఢిల్లీ దూసుకుపోయింది.

# ఆర్‌బిఐని సంప్రదించండి: 'అనిల్'కి కోర్టు ఆదేశం

**ముంబై, మార్చి 1:** బ్యాంకులు ఖాతాలను 'ఎగవేత', 'మోసం'గా ప్రకటిస్తూ ఆదేశాలు జారీ చేసే 'కట్, కాపీ, పేస్ట్ పద్ధతి'పై బాంబే హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. తన రుణ ఖాతాను మోసంగా ప్రకటిస్తూ యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఆర్‌బిఐని సంప్రదించాలని పారిశ్రామికవేత్త అనిల్ అంబానీని కోరింది. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా 2024 అక్టోబరు 10న జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ, అనిల్ అంబానీ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తులు రేవతి మోహితే డెరె, నీలా గోఖలేలతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. ఆదేశాలు జారీ చేయడానికి ముందు తనకు ఎటువంటి విచారణకు అనుమతి ఇవ్వలేదని, బ్యాంకు జారీ చేసిన రెండు షోకాజ్ నోటీసులను సవాలు చేస్తూ ఆయన పిటిషన్ వేశారు. ఈ ఆదేశాలను జారీ చేసేందుకు ఏ పత్రాలపై ఆధారపడ్డారో, వాటి నకళ్లు అడిగినా ఇవ్వలేదని తన పిటిషన్‌లో అనిల్ పేర్కొన్నారు. విచారణ సందర్భంగా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించకుండా, బ్యాంకులు ఖాతాలను మోసం, ఉద్దేశపూర్వక ఎగవేతగా ప్రకటించే కేసులు పదే పదే వస్తున్నాయని కోర్టు తెలిపింది. ఇలాంటి కట్, కాపీ, పేస్ట్ ఆర్డర్లు ఉండకూడదు. ఇది ప్రజాధనం. మనం అలాంటి ఆర్డర్లను అంత యాదృచ్ఛికంగా ఆమోదించకూడదు. దీని కోసం కొత్తవ్యవస్థను తీసుకు రావాలని ధర్మాసనం పేర్కొంది. ఆర్‌బిఐ మాస్టర్ సర్క్యులర్‌లలో ప్రచురించిన మార్గదర్శకాలు అమలులో ఉన్నాయనే వాస్తవాన్ని బ్యాంకులు తప్పకుండా గుర్తుంచుకోవాలని హైకోర్టు పేర్కొంది. బ్యాంకు అధికారులపై రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా చర్య తీసుకోకపోతే ఇటువంటి ఆదేశాలు జారీ చేస్తూనే ఉంటాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని, ఆర్‌బిఐ కొత్త యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం మంచిది అని కోర్టు తెలిపింది.



# బిగ్ బాస్కెట్ ఐపిఒ

**ముంబై, మార్చి 1:** ప్రముఖ క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ బిగ్‌బాస్కెట్ పబ్లిక్ ఇష్యూకి రావాలని యోచిస్తోంది. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఈ ప్లాట్‌ఫామ్ నిత్యావసర సరకుల నుంచి ఆపిల్ ఐఫోన్ల వరకు అనేక వస్తువులను నిమిషాల్లోనే డెలివరీ అందిస్తోంది. క్విక్ కామర్స్ విభాగంలో పెరుగుతున్న డిమాండ్‌ను అందిపుచ్చుకొనేందుకు ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే ఐపిఒకు రావాలని చూస్తోంది. 2026 మార్చి నాటికి బిగ్‌బాస్కెట్ తన వ్యాపారాన్ని రెట్టింపు చేసే దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టింది. ప్రస్తుతం 35 నగరాల్లో ఉన్న తన సేవల్ని వచ్చే యేడాది నాటికి 70కి పెంచేందుకు ప్రణాళికలు రచిస్తోంది. రానున్న 18 నుంచి 24 నెలల్లో పబ్లిక్ ఇష్యూకి వెళ్లాలని యోచిస్తోందని కంపెనీ సిఇఒ హరిమీనన్ తెలిపారు. తాజాగా ముంబైలో జరిగిన రిటైల్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన ఈ వార్తా సంస్థతో ఈ విషయాన్ని పంచుకున్నారు. త్వరలోనే క్విక్ ఫుడ్ డెలివరీ విభాగంలో అడుగుపెట్టనున్నట్లు తెలిపారు. అయితే ఎప్పటిలోగా ఈ సేవల్ని ప్రారంభించనున్నారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. దేశీయ క్విక్ కామర్స్ పరిశ్రమ రెండంకెల వృద్ధిని నమోదు చేస్తోంది. స్విగ్గీ-ఇన్‌స్టామార్ట్, జొమాటో-బ్లింకిట్ వంటి సంస్థలు సహానగరాల్లో కేవలం 10 నిమిషాల్లో డెలివరీలు అందిస్తూ ఈ విభాగంలో ఉన్న డిమాండ్‌ను సద్వినియోగం చేసుకుంటున్నాయి. అంతేకాకుండా మార్కెట్లో తమ వాటా పెంచు కొనేందుకు ఈ విభాగంలో పెట్టుబడుల్ని పెంచుతున్నాయి. మరోవైపు బిగ్‌బాస్కెట్ ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, ఫార్మా ప్రొడక్ట్స్, ఫ్యాషన్ విభాగంలో తన వ్యాపారాన్ని విస్తరిస్తోంది. క్విక్‌ఫుడ్ డెలివరీ విభాగం కూడా ఊపందుకుంటోంది. జొమాటో బిస్ట్రో పేరిట ఈ తరహా సేవలు అందిస్తుంటే, స్విగ్గీ, 'బోల్ట్' పేరిట, జెప్టో 'జెప్టో కేఫ్' పేరిట కేవలం 10 నిమిషాల్లోనే వినియోగదారులకు ఆహార పదార్థాలను డెలివరీ చేసే సేవలందిస్తోంది.




**ముంబై, మార్చి 1:** టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ అనేది రైల్వేలకు చెందిన ఒక సంస్థ. ఈ కంపెనీ గూడ్స్ రవాణా వ్యాగన్లు, ప్యాసింజర్ కోచ్‌లు, మెట్రో రైళ్లు, ఎలక్ట్రిక్ రైళ్లు, స్టీల్ కాస్టింగ్, ప్రత్యేక పరికరాలు, వంతెన ఇంకా ఓడల నిర్మాణం తయారీ

# టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ రూ.4,215 కోట్ల నష్టం


ఇంకా అమ్మకాలలో కొనసాగు తుంది. రైల్వే రంగ పెట్టుబడిదారులలో అత్యంత డిమాండ్ ఉన్న స్టాక్‌లలో టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ ఒకటి. ఎందుకంటే ఈకంపెనీ ఇటీవలి సంవత్సరాలలో పెట్టుబడిదారులకు మల్టీబ్యాగర్ రాబడిని అందించింది. ఉదాహరణకు చూస్తే ఈ కంపెనీ స్టాక్ గత 5 సంవత్సరాలలో పెట్టుబడి దారులకు 1,642శాతం మల్టీబ్యాగర్ రాబడిని ఇచ్చింది. గత 3 సంవత్సరాలలో కంపెనీషేర్ ధర 719 శాతం పెరిగింది. గత 2 సంవత్సరాలలో టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ షేర్ ధర 238.74శాతం పెరిగింది. 27 జూన్ 2024న స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ట్రేడింగ్ సమయంలో కంపెనీ షేరు ధర 52 వారాల గరిష్ట స్థాయి రూ.1,896.50కి చేరుకుంది. కానీ ఈ షేర్ ప్రస్తుత పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఒక్క నెలలోనే టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ షేర్లలో పెట్టుబడిదారులు మొత్తం రూ.4,215 కోట్ల నష్టాన్ని చవి చూశారు. ఫలితంగా ఇప్పుడు ఏమి చేయాలో తెలియక ఆలోచనలో ఉన్నారు. ఈ ఫిబ్రవరిలోనే టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ షేరు ధర దాదాపు 31 శాతం తగ్గింది. గత జనవరి నెలాఖరు నాటికి టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ షేరు ధర సుమారు రూ.1,000 ఉంది. గత డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ ఆర్థిక ఫలితాలు అసంతృప్తి కరంగా ఉండటం, స్టాక్ మార్కెట్లలో క్షీణత, ప్రభుత్వ టెండర్లలో క్షీణత వంటివి కంపెనీ స్టాక్ తగ్గడానికి కారణాలలో ఉన్నాయి. గత డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 16శాతం తగ్గి రూ.62.8 కోట్లకు చేరుకుంది. ఇదే త్రైమాసికంలో కంపెనీనిర్వహణఆదాయం 5.5శాతం తగ్గి రూ.954.70 కోట్లకు చేరుకుంది. ఈ స్టాక్ ప్రస్తుతం 52 వారాల గరిష్ట స్థాయి కంటే 63 శాతం దిగువన ఉంది. ఇలాంటి పరిస్థితిలో ఈ స్టాక్‌లను కొనుగోలు చేయడం మంచిదేనా అని పెట్టుబడిదారులు అయోమయంలో ఉన్నారు. అనేక బ్రోకరేజ్ సంస్థలు టిటాగఢ్ స్టాక్‌పై టార్గెట్ ధరను తగ్గించాయి.




# మెటా నుంచి ఎఐ యాప్!

**వాషింగ్టన్, మార్చి 1:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో ఓపెన్‌ఎఐ సంస్థ దూసుకెళ్తోంది. చాట్‌జిపిటి చాట్‌బాట్ సేవలతో సంచలనాలు సృష్టిస్తోంది. ఈ విభాగంలో పోటీ ఇస్తున్న మెటా కూడా తన సేవల్ని మరింత మెరుగుపరచాలని చూస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా మెటా ఎఐ యాప్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోందన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అలా కాకుండా, ఇమేజ్ జెనరేషన్ సదుపాయాల్ని అందిస్తోంది. ఎఐ సేవల్ని మరింత మందికి చేరువ చేయడం కోసం తన ప్లాట్‌ఫామ్‌లైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, మెసేంజర్ సెర్చ్ బార్‌లలో ఈ కృత్రిమ మేధ సేవల్ని జోడించింది. మరోవైపు ఈ విభాగంలో సేలు అందిస్తున్న ఓపెన్‌ఎఐ, గూగుల్ సంస్థలకు గట్టి పోటీ ఇవ్వాలనికంపెనీ సిఇఒ మార్క్ జుకర్ బర్గ్ చూస్తున్నారు. అందులో భాగంగా ఎఐ మౌలిక సదుపాయాల కోసం ఈయేడాది 65 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని చూస్తున్నారు. మరోవైపు మెటా రియాలిటీ ల్యాబ్స్ కింద ఎఐ ఆధారిత హ్యూమనాయిడ్ రోబోలపైనా పనిచేస్తోంది.

మెటా ఎఐ చాట్‌బాట్ ప్రీమియం వెర్షన్‌ను తీసుకురావాలని యోచిస్తున్నట్లు ఒక నివేదిక వెల్లడించింది. రెండో త్రైమాసికంలో ప్రత్యేక యాప్ విడుదల చేయాలనుకుంటోందని పేర్కొంది. దీనిపై ఆల్ట్‌మన్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఫేస్‌బుక్ ఎఐ యాప్‌ను తీసుకు రావాలని చూస్తుంటే మేం కూడా సోషల్ మీడియా యాప్‌ను తీసుకొస్తాం. అప్పుడు ఫన్నీగా ఉంటుంది' అని ఆల్టమ్‌మన్ పేర్కొన్నారు. అయితే ప్రత్యేక యాప్ విషయంపై మెటా నుంచి మాత్రం ఎలాంటి అధికారిక స్పందన లేదు. 2023లోనే మెటా ఎఐ సేవల్ని లాంచ్ చేసింది. ఇది ప్రశ్నలకు సమాధానం ఇవ్వడమే గైతే తాము ఓ సోషల్ మీడియా యాప్‌ను తీసుకొస్తామంటూ ఓపెన్‌ఎఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ పేర్కొన్నారు. ఓపెన్‌ఎఐ, మైక్రోసాఫ్ట్‌లానే, మెటా కూడా




## వాణిజ్యం

# ఇంకా ప్రజల వద్దే రూ.6400 కోట్ల 2వేల నోట్లు


**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశంలో రూ.2వేల నోట్లు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఉపసంహరించుకుని దాదాపు 20 నెలలపైనే అయ్యింది. అయినా ఇంకా రూ.6,400 కోట్ల విలువైన నోట్లు ప్రజల చేతుల్లోనే ఉన్నాయని తాజాగా ఆర్‌బిఐ వెల్లడించింది. చలామణీలో ఉన్న వాటిల్లో 98.18 శాతం నోట్లు తిరిగి బ్యాంకుల వద్దకు చేరినట్లు కేంద్ర బ్యాంకు తెలిపింది. రూ.2వేల విలువైన నోటును ఉపసంహరించుకుంటున్నట్లు 2023 మే 19న ఆర్‌బిఐ ప్రకటించింది. ఆ నిర్ణయం వెలువడే నాటికి రూ.3.56 లక్షల కోట్ల విలువైన నోట్లు చలామణీలో ఉన్నాయి. తొలుత బ్యాంకుల్లో నోట్ల మార్పిడి/డిపాజిట్‌కు ప్రజలకు 2023 సెప్టెంబరు 30 వరకు అవకాశం ఇచ్చారు. అనంతరం అదే యేడాది అక్టోబరు 7 వరకు ఆ గడువును పొడిగించారు. ఆ తర్వాత నుంచి ఆర్‌బిఐ ప్రాంతీయకార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను స్వీకరిస్తున్నారు. అలా ఫిబ్రవరి 28, 2025 వరకు 98.18శాతం నోట్లు బ్యాంకులను చేరినట్లు ఆర్‌బిఐ వెల్లడించింది. ఇంకా రూ.6,471 కోట్ల నోట్లు ప్రజల వద్దే ఉన్నట్లు తెలిపింది. ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాల వద్ద నోట్లను మార్పిడి/డిపాజిట్ చేసుకోవచ్చని కేంద్ర బ్యాంకు తెలిపింది. రీజనల్ ఆఫీసులకు చేరుకోలేనివారు పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఆయా కార్యాలయాలకు పంపొచ్చని పేర్కొంది. హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, బేల్‌పుర్, భోపాల్, భువనేశ్వర్, ఛండీగఢ్, చెన్నై, గువాహటి, జైపూర్, జమ్మూకశ్మీర్, కాన్పుర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, ఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలో ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి.



**ముంబై, మార్చి 1:** భారతీయ స్టాక్ మార్కెట్ల ప్రయాణం 2025కి ముందు మెగా ర్యాలీతో పట్టుకున్నదల్లా బంగారం లాగా ఇన్వెస్టర్లను ఆకర్షించింది. కొన్ని నెలల కిందట ఇన్వెస్టర్లు స్మాల్ అండ్ మిడ్ క్యాప్ కేటగిరీ షేర్లను భారీగా కొనుగోలు చేశారు. ఆ సమయంలో ఈ కేటగిరీ మ్యూచువల్ ఫండ్స్‌కి కూడా భారీగా డబ్బుల రాక వచ్చిన విషయం విదితమే. అయితే ప్రస్తుతం స్టాక్ మార్కెట్ల ఒడుదుడుకుల సమయంలో మెజారిటీ స్మాల్ స్మాప్

# స్మాల్, మిడ్‌క్యాప్‌లకు భారీ నష్టాలు

కేటగిరీ షేర్లు కరెక్షన్ చూడడంతో పతనాన్ని నమోదు చేస్తున్నాయి. దీంతో ఇన్వెస్టర్ల డబ్బు కర్పూరంలా కరిగిపోతోంది. దీంతో స్మాల్ క్యాప్ కంపెనీలు పెట్టుబడిదారులకు దాదాపు రూ.16లక్షల కోట్ల భారీ నష్టాన్ని అందించాయి. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులు ఈ విషయంలో కొంత అదృష్టంతో భారీ నష్టాలను చూడనప్పటికీ, నేరుగా షేర్లపై బెట్ వేసిన అనేక మంది పెట్టుబడిదారులకు మాత్రం ప్రస్తుతం కన్నీళ్లే మిగిలాయని నిపుణులు చెబుతున్నారు. పైగా భారతీయ స్టాక్ మార్కెట్లో జాబితా అయిన 936 బిఎస్ఇ స్మాల్ క్యాప్ స్టాక్స్‌లో దాదాపు 55శాతం షేర్లునష్టాల్లో కొట్టుమిట్టాడడం పెట్టుబడిదారులకు నిరాశను మిగిల్చింది. బేర్స్ పంజాతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఈ కేటగిరీ షేర్లలో భారీగా అమ్మకాల ఒత్తిడి రోజు రోజుకూ పెరగడంపై ఇన్వెస్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.